ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 351 పేజీలు: 10+4 వెల: 8.00



ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ తీరుపై మంత్రి లోకేష్ అసహనం

ఉగాది నుంచి గద్దర్ సినీ అవార్డుల ప్రదానం: భట్టి 3


# డేటా సెంటర్ల రాజధాని

## హైదరాబాద్‌లో ఎ.ఐ ఆధారిత డేటా సెంటర్

### రూ.3,500 కోట్లతో ఏర్పాటుకు ఎస్టీ టెలిమీడియా ఒప్పందం

### సిఎం రేవంత్ బృందం రెండో రోజు సింగపూర్ పర్యటన

### కంపెనీ సిఇఒ బ్రూనో లోపెజ్‌తో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి18:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం రెండో రోజు (శనివారం) సింగపూర్ పర్యటన విజయవంతమైంది. రాష్ట్రంలో రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. ముచ్చర్ల సమీపంలోని మీర్ఖాన్‌పేటలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ క్యాంప్‌స్‌ను స్థాపించేందుకు ఈ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంఒయు) చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీపరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు సింగపూర్‌లోని ఎస్టీటీ గ్లోబల్ డేటా సెంటర్ ఆఫీస్‌ను సందర్శించారు. కంపెనీ ప్రతిని ధులతో చర్చలు జరిపారు. అదే సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఎస్‌టీటీ గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. 100 మెగావాట్ల సామర్థంతో హైదరాబాద్లో ఏర్పాటు చేసే అత్యాధునిక అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రెడీ డేటా సెంటర్‌ను ఈ కంపెనీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పనుంది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా డేటా సెంటర్ సామర్థ్యాన్ని పెంచుకునే సదుపాయం ఇందులో ఉంటుంది. దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్లలో ఇది ఒకటిగా నిలుస్తుంది.



శనివారం సింగపూర్‌లో పలువురు వాణిజ్య ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్

దాదాపు రూ.3,500 కోట్ల పెట్టుబడులతో ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు ఆ కంపెనీ ముందుకురావటం తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలను,ప్రపంచస్థాయి అను కూ లతలను చాటి చెప్పింది. ఈ సందర్భంగా


>>7



సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రితో సిఎం రేవంత్ భేటీ 2




విద్యుత్ సంస్థ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి

# 2035 నాటికి 31,809 మె.వా విద్యుదుత్పత్తి

### యేడాదిలో 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చాం: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాది లోపు 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేసినట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్‌లోని సచివాలయం వద్ద శనివారం ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో కొత్తగా ఎంపికైన 92 మందికి, తెలంగాణ విద్యుత్ సరఫరా సంస్థలో 20 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ ముందు ఉన్న సవాళ్ళను అధిగమించి నిరంతరం నాణ్యత విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. గత మార్చి 8న 15,623 మెగావాట్ల పిక్ డిమాండ్ ను తట్టుకొని విద్యుత్ సరఫరా చేసిన శక్తి తెలంగాణ విద్యుత్ శాఖకు ఉందని చాటి చెప్పినట్లు తెలిపారు. హైదరాబాద్ నగర అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు, కొత్తగా రానున్న పరిశ్రమల ఏర్పాటుకు పెరుగనున్న విద్యుత్ డిమాండ్‌ను పరిగణలోకి తీసుకొని 2029-30 నాటికి 22448 మెగావాట్లు, 2034-35 నాటికి 31809 మెగావాట్ల డిమాండ్ విద్యుత్ సరఫరా చేయడానికి కసరత్తు చేపట్టామని తెలిపారు. న్యూ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చి 2035 నాటికి రాష్ట్రంలో 40 వేల మెగావాట్ల క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకు పోతున్నదన్నారు. రాష్ట్రంలో 28 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు ఉచితంగా విద్యుత్తును అందజేస్తున్నామని వివరించారు. ఇందుకు రూ.8,729 కోట్లను డిస్కములకు చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. గృహ జ్యోతి పథకానికి ప్రతినెల రూ.148.5 కోట్లు చొప్పున ఇప్పటి వరకు విద్యుత్ శాఖకు రూ.1,485 కోట్లను చెల్లించామన్నారు. అలాగే రాష్ట్రంలో 25 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి వాటిని సోలార్ గ్రామాలుగా మార్చబోతున్నామని చెప్పారు.


>>7


# ఈటలకే బిజెపి పగ్గాలు?

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే..

### సంఘ్‌కు చెందినవారే కానక్కరలేదు..

### హైడ్రా పాతదే.. పేరు మార్చితే కొత్త చట్టమా?

### స్థానిక ఎన్నికల్లో మెజారిటీ మాదే

### మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 18 ప్రభాతవార్త:** రాష్ట్ర అధ్యక్ష పదవికి సంఘ్‌కు చెందిన వారే ఉండాలనే నిబంధనలుగానీ, ఇతరులు ఉండొద్దనే నిబంధనలు ఏమీ లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా చిట్‌చాట్‌లో కేంద్రమంత్రి పలు అంశాలపై మాట్లాడారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ కొనసాగుతుందని, ఈ ప్రక్రియ మరో వారంలో పూర్తయిన తరువాతే రాష్ట్ర అధ్యక్షుడి నియామకం జరగనుందన్నారు. దీనిపై జాతీయ పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిగా, ఎమ్మెల్యేలగానీ కావోచ్చునన్నారు. ఏ పదవి లేని వారు కూడా కావొచ్చునన్నారు. కిషన్ రెడ్డి బిజెపి జాతీయ అధ్యక్షుడు కాబోతున్నారా? అంటూ ప్రశ్నించగా, నేను ప్రస్తుతం మంత్రిగా పనిచేస్తున్నాను. జాతీయ అధ్యక్షుడి పదవి విషయంలో పార్టీదే నిర్ణయం అన్నారు. మరోవైపు బిఆర్ఎస్ పక్కా ఫ్యామిలీ పార్టీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన 50 రోజుల్లోనే సంస్థాగత ప్రక్రియ మొదలైంది. అందుకే కొన్ని యాక్టివిటీస్‌పై దృష్టి సారించలేకపోయామన్నారు. బిజెపి కమిటీలపై మాట్లాడుతూ సుమారు 700 మండల కమిటీలకుగాను 650 కమిటీలు పూర్తయ్యాయన్నారు. కమిటీ అధ్యక్షులుగా మహిళలు ఎక్కువగా ఉండాలని ప్లాన్ చేస్తున్నాం అన్నారు. 50 శాతం కంటే ఎక్కువ మంది బిసిలకు మండల కమిటీ అధ్యక్షులుగా నియమిస్తున్నాం. 33 శాతం రిజర్వేషన్లను పార్టీలో అంతర్గతంగా అమలు చేస్తున్నా అన్నారు. మా పార్టీలో కచ్చితంగా ప్రతి మూడు సంవత్సరాలకు సారి సంస్థాగత ఎన్నికలు జరుగుతాయి. గతంలో జిల్లా అధ్యక్షుల నియామకం డైరెక్ట్‌గా జరిగేది. ఇప్పుడు అలా లేదు. మండల కమిటీలకు వయస్సు నిబంధన ఉంది. యువరక్తం మాకు ప్లస్ అవుతుందన్నారు. మా బేస్ స్ట్రాంగ్‌గా ఉండేందుకు ఇది ఒక కారణం. ఇది ఇతర పార్టీల్లో ఉండదు. అదే మాకు, ఇతర పార్టీలకు తేడా అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నిస్థానాల్లో పోటీ చేస్తామని, మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటాం అన్నారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో వినిపించే వాయిస్ బిజెపి మాత్రమే. ఎందుకంటే బిఆర్ఎస్ బిల్లులు పెండింగ్ పెట్టింది. జిపి ఫండ్‌ను డైవర్ట్ చేసిందన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వమే గ్రామాలను అభివృద్ధి చేస్తోందన్నారు. శ్మశాన వాటికల నుంచి నరేగా నిధుల వరకు అన్ని కేంద్రప్రభుత్వమే పంచాయితీలకు అందిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద జీతాలు ఇచ్చేందుకు కూడా డబ్బుల్లేవు, వాళ్ల గ్రామ పంచాయతీలను ఏంఅభివృద్ధి చేస్తారు? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ అప్పులకోసం ఎదురుచూస్తుంది. కెసిఆర్ పొంకనాలకు పోయి డబుల్ బెడ్రూం ఇండ్లు కడుతానని మోసంచేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. తెలంగాణలో


>>7


### ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత

# దామోదర్ మృతి!



### పుజరికాంకేర్ కాల్పుల్లో 18 మంది మావోయిస్టులు మృతి


### తెలంగాణ రాష్ట్ర కమిటీ మిలటరీ చీఫ్‌గా ఉన్న దామోదర్

### లేఖ విడుదల చేసిన సౌత్ బస్తర్ డివిజన్ కార్యదర్శి

**చర్ల, జనవరి 18, ప్రభాతవార్త:** మావోయిస్టు అగ్రనేత (తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మిలటరీ చీఫ్) దామోదర్ ఆలియాస్ బడే చొక్కరావు శుక్రవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బీజాపూర్ జిల్లా ఊసురు పోలీస్ స్టేషన్ పరిధిలోని పూజరి కాంకేర్ అటవీప్రాంతంలో మావోయిస్టులకు భద్రతా బలగాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందినట్లు మావోయిస్టు దక్షణ బస్తర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగనది పేరుతో పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. పూజర్ కాంకేర్ అటవిప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న నిఘావర్గాల సమాచారం మేరకు చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి బీజాపూర్ సుకుమ దంతెవాడజిల్లాలకు చెందిన డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా సిఆర్పీఎఫ్ ఉమ్మడి బలగాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. మావోల వేటే


>>7







# రాష్ట్రంలో కొత్త డిపోలు బస్ స్టేషన్ల నిర్మాణం

### -మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా పలు బస్ డిపోలతోపాటు.. బస్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ మేరకు శనివారం జరిగిన ఆర్‌టీసీ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించి బోర్డులో తీసుకున్న నిర్ణయాల అమలుకు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులనుఆదేశించారు. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో శనివారం ఆర్‌టీసీ బోర్డు సమావేశమైంది. రాష్ట్రంలో పలు కొత్త బస్‌డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, బస్ స్టేషన్ల విస్తరణకు బోర్డు అనుమతి ఇచ్చింది. సమావేశం అనంతరం రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న 97 డిపోలు, బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం వల్ల ఆర్‌టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని.. అందుకనుగుణంగా కొత్త బస్‌స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా కొత్త బస్సులను కొనుగోలు చేస్తూనే.. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని మంత్రి తెలిపారు. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరతిగతిన పూర్తి చేయాలని ఆర్‌టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. బోర్డులో అనుమతి పొందిన బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణాల వివరాలను ప్రకటించారు. పెద్దపల్లిలో కొత్త బస్‌డిపో నిర్మాణం కోసం రూ. 11.70 కోట్లు కేటాయిస్తూ


>>7


# ఎస్ నెక్స్ట్‌జెన్, గ్రీన్ కో ఎండిని ప్రశ్నించిన ఎసిబి



గ్రీన్‌కో ఎండి చలమల శెట్టి

### 'ఫార్ములా' కేసులో కొనసాగుతున్న విచారణలు

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసులో ఎసిబి విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి కెటిఆర్‌తో పాటు సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్‌ఎండిఎ విశ్రాంత అధికారి బిఎల్ఎన్ రెడ్డిలను ఎసిబి విచారించడం తెలిసిందే. ఇదే కేసులో శనివా రం నాడు ఫార్ములా ఈ కార్ రేసులో స్పాన్సర్‌గా వ్యవహరించి హఠాత్తుగా మొదటి రేసు ముగిసిన తరువాత ఒప్పందం నుంచి వైదొలగిన ఎస్ నెక్స్ట్‌జెన్ కంపెనీ ని ర్వాహకులను, గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఎన్నికల బాండ్లు 41 కోట్ల రూపాయలు ఇచ్చిన గ్రీన్ కో యాజమాన్య ప్రతినిధులను ఎసిబి అధికారులు మూడు గంటల పాటు విచారించారు. వాస్తవానికి ఎస్ నెక్స్ట్‌జెన్ కంపెనీ గ్రీన్ కో సంస్థకు అనుబంధ కంపెనీ కావడం గమనార్హం. ఫార్ములా ఈ కార్ రేసులో మొదటి నాలుగు రే సులకు స్పాన్సర్‌గా వ్యవహరించేందుకు ఎస్ నెక్స్ట్‌జెన్ అంగీకరించింది. ఇందులో భాగంగా 2023లో జరిగిన మొదటి రేసుకు ఈ కంపెనీ స్పాన్సర్‌గా వ్యవహరించిం ది. అయితే ఆ తరువాత 2024లో జరగాల్సిన రేసు నుంచి అనూహ్యంగా తప్పుకుంది. దీంతో రెండవ రేసుకు స్పాన్సర్ ఎవరూ దొరక్క పోవడంతో హెచ్‌ఎండిఎకు ఈ బాధ్యతలకు నాటి మంత్రి కెటిఆర్ అప్పగించారు. ఈ క్రమంలో హెచ్‌ఎండిఎ 55 కోట్ల రూపాయలను స్పాన్సర్ కోసం చెల్లించగా ఇందులో 45 కోట్ల రూపాయలు లండన్‌లోని విదేశీ కంపెనీకి వెళ్లింది. ఈ చెల్లింపులపైనే వివాదం ఏర్పడింది. నిబంధనలకు విరుద్దంగా ఈ చెల్లింపులు జరిగాయని ఆర్‌బిఐ నిర్ధారించి ఇందుకుగానూ తెలంగాణ సర్కారుకు ఎనిమిది కోట్ల రూపాయల జరిమానా విధించింది. అయితే రెండవ రేసు జరిగే సమయానికి రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ పార్టీ అధికా రంలో వచ్చింది. ఇదే సమయంలో రెండవ రేసుకు మరో 50 కోట్ల రూపాయలు చెల్లింపులు చేయాలని ఫార్ములా ఈ ఆపరేషన్ (ఎఫ్ఈఓ) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా అందుకు సర్కారు తిరస్కరించి మొత్తం ఫార్ములా ఈ కార్ రేసుపైనే విచారణకు ఆదేశించింది. దీనిపై విచారణ చేయాలని ఎసిబిని సర్కారు ఆదేశించింది. సర్కారు ఆ దేశాలతో రంగంలో దిగిన ఎసిబి ఫార్ములా ఈ కార్ రేసుపై కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టి మొదట సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను ఆ త రువాత హెచ్‌ఎండిఎ విశ్రాంత అధికారి బిఎల్ఎన్ రెడ్డిని చివరగా మాజీ మంత్రి కెటిఆర్‌ను విచారించింది. ముగ్గురిని 15 గంటల పాటు విచారించిన ఎసిబి అధికారులు ఫార్ములా ఈ కార్ రేసులో అక్రమాలపై సమాచారం రాబట్టారు. ఈ సమాచారం ఆధారంగా తాజాగా ఫార్ములా ఈ కార్ రేసులో స్పాన్సర్‌గా వున్న ఎస్ నెక్స్ట్‌జెన్, గ్రీ న్ కో ఎండి చలమల శెట్టితో పాటు ముగ్గురు డైరక్టర్లను ఎసిబి అధికారులు మూడు గంటల పాటు విచారించారు. ఈ విచారణలో ప్రధానంగా ఫార్ములా ఈ కార్‌రేసులో


>>7



శనివారం మహాకుంభమేళాలో ప్రయాగ్‌రాజ్ వద్ద పుణ్యస్నానమాచరిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

## నాడు.. వెంట వందలకార్లు, నేడు నాకే కారులేదు..

### ఎన్‌టిఆర్ విజ్ఞాన్‌ట్రస్ట్ అధినేత్రి లక్ష్మీపార్వతి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 18 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి భార్యగా వందల కార్లు వెంట నుంటే తిరిగినటువంటి జీవితం నుండి నేడు కారు కూడా లేని పరిస్థితికి వెళ్లిందని ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఎంతో గొప్ప కళాకారుడు అని, 312 చిత్రాల్లో విభిన్న పాత్రలను నటించి తెలుగు ప్రేక్షకుల మెప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నటరత్న డాక్టర్ నంద



ఎన్‌టిఆర్-వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డును ప్రముఖ గాయకుడు వైఎస్.రామకృష్ణకు అందిస్తున్న ఎన్‌టిఆర్ విజ్ఞాన్‌ట్రస్ట్ అధినేత్రి నందమూరి లక్ష్మీపార్వతి, చిత్రంలో డాక్టర్ వంశీ రామరాజు తదితరులు

విజ్ఞాన్‌ట్రస్ట్ అధినేత్రి నందమూరి లక్ష్మీపార్వతి ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం రాత్రి చిక్కడ పల్లి త్యాగరాయ గానసభలో వంశీ ఇంటర్నేష నల్(ఇండియా) అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నిర్వహణలో 'ఎన్టీఆర్ పాటకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ఎన్టీఆర్-వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డును ప్రముఖ గాయకుడు వైఎస్.రామకృష్ణకు అందించి గౌరవించే కార్యక్రమం జరిగింది. పురస్కారాన్ని అందించిన అనంతరం లక్ష్మీపార్వతి మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు భార్యగా ఉండడం నా అదృష్టమని అన్నారు. జీవితంలో ఒడిదుడుకులు సహజం అని మూరి తారకరామారావు స్మరణలో అంతర్జాతీయ గాయకుడు వైఎస్.రామకృష్ణ నిర్వాహణలో గాయని గాయకులు శివరామకృష్ణ, శ్రీకాంత్, కె.వి.రావు, గంటి రామకృష్ణ, శంకర్, రవీంద్ర నాథ్,నాగభూషణం, కాశ్యప్, రవిశంకర్ ఠాగూర్, రేణుకారమేశ్, సాయిమేఘన, ఇందునయన, వీణ, గంటి శైలజ, రాధారాణి, అనిత, భారతి, ఎన్.లలిత అద్భుతంగా గానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, శైలజా సుంకరపల్లి తదితరులు పాల్గొనగా కార్యక్రమానికి వ్యాఖ్యాత్రిగా సుధామయి నిర్వహించారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ట్రాన్స్‌జెండర్లపై కొరడా

### స్పెషల్ డ్రైవ్‌లో 16 మందిని అదుపులోకి తీసుకున్న మీర్‌పేట్ పోలీసులు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 18 ప్రభాత వార్త:** అసభ్యకర దుస్తులను ధరించి రాత్రి వేళల్లో రహదారుల పక్కన నిలబడి వికృత చేష్టలతో రోడ్ల వెంబడి వెళ్లే వారిని ఆకర్షించే ప్రయత్నం చేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ట్రాన్స్ జెండర్లపై పోలీసులు కొరడా ఝులిపించారు. ఈ మేరకు స్పెషల్ డ్రైవ్ చేసిన పోలీసులు ఏకంగా 16 మందిని అదుపులోకి తీసుకొని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి బైండోవర్ చేశారు. నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పెట్రోలింగ్ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ చేయించి ఆయా ప్రాంతాల్లో అసౌకర్యం కలుగజేస్తున్న 16 మంది ట్రాన్స్‌జెండర్లను అదుపులోకి తీసుకొన్నారు. చాలా కాలంగా వీరి వల్ల ఈ ప్రాంతాల నుండి వెళ్తున్న వారితో పాటు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఉన్నాయనీ అయితే ఎట్టకేలకు పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారిని కట్టడి చేయడం హర్షణీయమన్నారు. ఈ మేరకు వారు ఇన్స్‌పెక్టర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రేషన్ కార్డులకు కులగణన సర్వేలింకెందుకు?

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి18:** కులగణన సర్వేకు రేషన్ కార్డులకు ఎందుకు ముడిపెట్టారని బిఆర్‌ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వరా అని అడిగారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కుల గణన సర్వేను బేస్ చేసుకొని, ఆ లిస్టును మాత్రమే ప్రింట్ తీసి గ్రామాలకు పంపించారని అన్నారు. ఆన్ లైన్‌లో మీ సేవలో కొన్ని లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని గుర్తుచేశారు. ప్రజా పాలన సమయంలోనూ దంఖాస్తులు చేశారని తెలిపారు. ఆ దరఖాస్తులు అన్నింటినీ చెత్తబుట్టలో వేశారని అన్నారు. ప్రజా పాలనలో 11లక్షల దరఖాస్తులు వస్తే ఎందుకు పరిశీలించడంలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో జనవరి 26 నుంచి కొత్తగా పలు సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని చెబుతున్న ప్రభుత్వ తీరు చూస్తే పేదలకు సంక్షేమ పథకాలు ఎలా అందించాలనే దాని కంటే కోతలు ఎలా పెట్టాలనే చూస్తున్నట్లుందని అన్నారు. ప్రజలు తీవ్ర ఆగ్రహ ఆవేశాలతో ఉన్నారని అన్నారు. పాపం రేవంత్ రెడ్డిది అయితే.. శాపం అధికారులకా అని ప్రశ్నించారు. రేషన్ కార్డుల విషయంలో రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖరాస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. రేషన్‌కార్డుల ఎంపిక గ్రామాల్లోనే జరగాలని డిమాండ్ చేశారు. తన సిద్దిపేట నియోజకవర్గం నంగునూరులో, గట్ల మల్యాల గ్రామంలో 110మంది ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టారని.. లిస్టులో 40మంది పేర్లు మాత్రమే ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. అధికారులను అడిగితే హైదరాబాద్ నుంచి పేర్లువచ్చాయి మాకేం తెల్వదంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలుఆందోళనలో ఉన్నారన్నారు. రేషన్‌కార్డుల విషయంలో తమపై ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

## ఇజ్రాయెల్, గాజా కాల్పుల విరమణ ఒప్పందం

### నేటి ఉదయం నుంచి అమలు

**దోహా, జనవరి 18:** యేడాదికాలంగా కొనసాగుతున్న మారణహోమానికి తెరపడింది. ఆదివారం ఉదయంనుంచి గాజా ఇజ్రాయెల్‌లమధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలుకు వస్తోంది. దీనిపై ఇరుదేశాల్లోను హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. సుమారు 24 లక్షలమందివరకూ విదేశాలకు పారిపోయినవారు ఇపుడు పాలస్తీనాకు తరలివస్తున్నారు. అదేవిధంగా మొత్తం ఇరుపక్షాల్లోను కాల్పుల విరమణ ఒప్పందం పాటించడంతోపాటు రెండుదేశాల్లో బందీలుగా ఉన్న ఖైదీలను పరస్పరం మార్పిడి చేసుకోవాలి. తొలివిడతగా ఆరువారాల్లో బందీల మార్పిడి ప్రక్రియ పూర్తిచేయాలి. ఈ ఒప్పందంతో గాజాలో మళ్లీ శాంతి వీచికలు వీస్తాయని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ హర్షం ప్రకటించారు. మధ్యవర్తులుగా అమెరికా, ఈజిప్టు, ఖతార్‌దేశాలు దోహా వేదికగా కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు జరిపాయి. మొత్తం ఇజ్రాయెల్‌లో ఉన్న 737 మందిని విడుదలచేయాలి. సాయంత్రం నాలుగు గంటలవరకూ బందీల విడుదలపై స్పష్టత వచ్చేవరకూ ముందుకువెళ్లబోమని కూడా ఇజ్రాయెల్ న్యాయశాఖ చెపుతోంది. అయితే వీరిలో పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ ఆర్మీ విభాగానికి నాయకత్వం వహించిన జకారియా జుబేదిని మాత్రం ఇజ్రాయెల్ విడుదల చేయడంలేదు. ఇప్పటికీ హమాస్ చెరలో 94 మంది ఉన్నారు. వారిలో తొలివిడతగా 33 మందిని హమాస్ విడుదలచేస్తుందని అంచనా. వీరిలో ముగ్గురు మహిళా సైనికులు కూడా ఉన్నారు.

## పట్లోళ్ల కాంగ్రెస్‌లోకి?: బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేయనున్న కృష్ణారెడ్డి

**చేవెళ్ల, జనవరి 18, ప్రభాతవార్త:** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ళ క్రిష్ణారెడ్డి బిఆర్‌ఎస్‌కు త్వరలో రాజీనామా చేసిన కాంగ్రెస్ పార్టీలో చెరుతున్నట్లు తెలిసింది.చేవెళ్ల మండలం తలారం గ్రామానికి చెందిన పట్లోళ్ళ క్రిష్ణారెడ్డి సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో కొనసాగుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదిం చుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గత ఐదు పర్యాయాలుగా సహకార సంఘం చైర్మన్‌గా గెలుస్తు చరిత్రను సృష్టించిన సంగతి తెలిసిందే.బిఆర్‌ఎస్‌లో పార్టీ కోసం పనిచేసిన వారికి సక్రమంగా గుర్తింపు లేకపోవడం కారణంగానే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిసింది. స్వర్గీయ ఇంద్రారెడ్డి రాజకీయాల్లో కొనసాగినప్పటి నుండి పట్లోళ్ళ క్రిష్ణారెడ్డి చేదోడుగా వాదోడుగా పనిచేస్తు తనకుంటు గుర్తింపును సంపాదించున్నారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి మరణం తరువాత మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి వెంటనే ఉంటూ పార్టీ వ్యవహారాల్లో పాల్గొంటూ పార్టీని మరింతగా బలోపేతనం చేసిన పట్లోళ్ళ క్రిష్ణారెడ్డి బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేయనున్నారు.త్వరలో బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి సిఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

# 21న అంతరిక్షంలో అద్భుతం

### ఒకే రాత్రి ఏడు గ్రహాల సమాంతర పయనం




**న్యూఢిల్లీ, జనవరి 18:** అంతరిక్షంలో ఒకేసారి ఆరుగ్రహాలు ఒకే వరుసలోకి వచ్చే అత్యంత అద్భుత దృశ్యం కనిపించబోతోంది. ఈనెల 21వ తేదీ ఒకే కక్ష్యలోకి సమీపంలోకి వయనిస్తాయని ఖగోళశాస్త్రజ్ఞులు చెపుతున్నారు. గ్రహాల కవాతు అనేది ఖగోళ శాస్త్రంలో ఒక వ్యవహారిక పదం. ఒకే రాత్రిలో అనేక గ్రహాలు ఆకాశంలో అత్యంత సమీపంలో వయనించేసంఘటన అత్యంత అరుదుగా సంభవిస్తుంది. ఈ గ్రహ అమరికలు ఈనెల 21వ తేదీ ఉంటాయని శాస్త్రవేత్తలు అంచనావేశారు. ఆరు గ్రహాలు సూర్యాస్తమయం తర్వాత అంగారక గ్రహం, బృహస్పతి, యురేనస్, వరుణగ్రహం, శుక్రుడు, శనిగ్రహాలు ఆకాశంలో సమాంతరంగా పయనిస్తాయి. వీటిలో నాలుగు గ్రహాలను ఎలాంటి ఉపకరణాలు లేకుండా కళ్లతో చూసే వీలుంది. అవి అంగారకగ్రహం, బృహస్పతి,శుక్ర,శనిగ్రహాలని ఖగోళ శాస్త్రవేత్తలు చెపుతున్నారు. అయితే వరుణగ్రహం, యురేనస్‌లను చూసేందుకు టెలిస్కోపు లేదా అధిక శక్తితో కూడిన బైనాక్యులర్లు అవసరం అవుతుంది. ఈ గ్రహాలను పరిశీలించేందుకు ఎర్రటి కుజుడు తూర్పుక్షితిజంలో మిథునరాశిలో ప్రకాశిస్తాడని చెపుతున్నారు. అలాగే ప్రకాశవంతమైన బృహస్పతి వృషభరాశిలో కొంచెం ఎత్తులో ఉంటుందని, ఆకాశం తగినంత చీకటిగా ఉంటే వీక్షకులు గ్రహంచుట్టూ ఉన్న అందమైన ప్లీయేడ్స్, హైడెస్, సమూహాలలో ఉన్న అల్డెబరాన్‌లను చూడవచ్చని చెపుతున్నారు. ఈగ్రహాలను స్కైలైట్ యాప్‌సాయంతో అన్నింటినీ సులువుగానే వీక్షించే అవకాశం ఉంటుందన్నారు. ఇక యురేనస్‌ను చూడటానికి అధికశక్తితోకూడిన బైనాక్యులర్లు పొందాలి. వృషభరాశి సరిహద్దుకు సమీపంలో ఉన్న మేషరాశిలో ఉంటుందని అంచనా వేసారు. ఇక మిగిలిన మూడు గ్రహాలు నెప్ట్యూన్ మీనరాశిలో ఉంటుందని ఈ గ్రహాన్ని గుర్తించేందుకు శక్తివంతమైన బైనాక్యులర్లు అవసరం అని చెపుతున్నారు. పసుపురంగులో ఉన్న శని సాయంత్రం నక్షత్రం శుక్రుడు సులభంగా కనిపిస్తాయని, అవి కుంభరాశిలో అతిసమీపంలో ప్రకాశిస్తాయని శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. స్కైగైడ్ అనే ఉచిత నక్షత్ర పరిశీలన యాప్‌ను డౌన్‌లోడ్‌చేసుకుంటే ఈ యాప్ సాయంతో అంతరిక్షంలోని ఈ ఆరుగ్రహాల సమలేఖనాన్ని స్పష్టంగా వీక్షించవచ్చని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో కూడా ఒకసారి ఇలా గ్రహాల సమాంతర పయనం జరిగింది. ఆనాడు అమెరికా, మెక్సికో, కెనడా దేశాల్లో ప్రజలు వీటిని సులభంగా వీక్షించారు.

# పది రాష్ట్రాల ప్రజలకు ఆస్తి కార్డులు




### 65 లక్షలమందికి వర్చువల్‌గా పంపిణి చేసిన ప్రధాని మోడీ

### 50 వేల గ్రామాల్లోని ప్రజలకు 'స్వమిత్వ' పథకం ద్వారా లబ్ధి

**న్యూఢిల్లీ, జనవరి 18:** స్వమిత్వ పథకం కింద ప్రధాని నరేంద్రమోడీ శనివారం ప్రజలకు ఆస్తి కార్డులను పంపిణీ చేసారు. శనివారం వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సుమారు 65లక్షలమందికిపైగా కార్డులు అందించారు. స్వమిత్వ అంటే సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్(స్వమిత్వ)అని ప్రధాని పథకం వివరాలు వెల్లడించారు. దేశంలోని పది రాష్ట్రాలు, రెండు కేంద్రపాలితప్రాంతాల్లోని 230 జిల్లాల్లోని లబ్దిదారులు కార్డులు అందుకున్నారు. గ్రామీణ ప్రజలకు సాధికారత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ పథకం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. మొత్తం 50 వేల గ్రామాల్లోని లబ్దిదారులకు ఈపథకం కింద ప్రయోజనం చేకూరింది. విడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని వారినుద్దేశించి ప్రసంగిస్తూ శనివారం దేశంలో చరిత్రాత్మక రోజు అని ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ సీఎంలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం మంచి పరిణామం అని లక్షలాదిమంది ఈపథకం ప్రయోజనాలు పొందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలని లబ్దిదారులను అభినందిస్తున్నామని మోడీ పేర్కొన్నారు. ఐదేళ్లక్రితం కేంద్రం ఈపథకాన్ని ప్రారంభించింది. స్వల్పకాలంలోనే 1.5 కోట్లమందికి స్వమిత్వ ఆస్తి కార్డులు పంపిణీ చేసామని, శనివారం మరో 65లక్షలకుటుంబాలు ఈ కార్డులు పొందాయన్నారు. దీనితో గ్రామాల్లోని 2.25 కోట్ల మంది తమ ఇంటికి సంబందించిన శాశ్వత ఆస్తి కార్డులను పొందారని మోడీ అన్నారు. తర్వాత రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌కు చెందిన లబ్దిదారులతో మోడీ ముచ్చటించారు. ఈకార్డులతోనే ఆస్తిహక్కు యజమానులు రుణపరపతి పొందవచ్చని, ప్రభుత్వపథకాల ప్రయోజనాలు పొందుతారని అన్నారు. ప్రజలకు ఆస్తిహక్కులు అనేవి ప్రపంచ వ్యాప్తంగానే కీలక సవాల్‌గా మారిందని, కొన్నేళ్లక్రితం ఐక్యరాజ్యసమితి ఇందుకు సంబంధించి అధ్యయనం చేసిందని మోడీ అన్నారు. అనేకదేశాల్లో తమ ఆస్తులకు న్యాయపరమైన చట్టబద్ధమైన పత్రాలు లేకుండా ఉన్నారని పేదరిక నిర్మూలనకు ఆస్తిహక్కులు కూడా కీలకమని ఐక్యరాజ్యసమితి నిర్ధారించింది. ఇలాంటి ఆస్తులు గ్రామాల్లో ఉన్నవాటిని డెడ్‌క్యాపిటల్‌గా భావిస్తారని,ప్రజలకు వీటివల్లఎలాంటి ప్రయోజనాలు కలగడంలేదన్నారు. భారత్‌లోకూడా గ్రామీణ ప్రజలు ఇలాంటిసమస్యలు ఎదుర్కొంటు న్నారని, లక్షలు కోట్లవిలువైన భూములకు పత్రాలు లేకపోవడంవల్ల వారినుంచి కబ్జాకు గురవుతున్నాయని దీనితో వారు దుర్భరదారిద్ర్యం అనుభవిస్తున్నట్లు తెలిపారు.

అలాగే వాటిపై కనీసం రుణాలు కూడా పొందలేకపోతు న్నార న్నారు. గత ప్రభుత్వాలు వీటిపై దృష్టి సారిం చకపో వడంవల్లనే ఇపుడుదళితులు, వెనుకబడిన వర్గా లు, గిరిజనులుతీవ్రస్థాయిలో దెబ్బతిన్నా రన్నారు. ఆస్తిహక్కు కార్డులు పొందాక లక్షలాది మందికి రుణపరపతి వచ్చిందని కొత్తవ్యాపారాలు ప్రారంభించారని, ఎక్కువ మంది రైతులే ఈ కార్డులు పొందినవారిలో ఉన్నారని ఇపుడు వారి ఆర్థిక భద్రతకు భరోసా కలిగిందని మోడీ వ్యాఖ్యానించారు. గ్రామసీమల అభివృద్ధికి స్వమిత్వ, భూ ఆధార్‌లు ఇపుడు కీలకం అవుతు న్నాయన్నారు. పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్‌రంజన్‌సింగ్ లలన్ సహాయమంత్రి ఎస్‌పిసింగ్ బాఘేల్, పంచాయతీ రాజ్ కార్యదర్శి వివేక్‌భరద్వాజ్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు కేంద్రమంత్రులు పదిరాష్ట్రాల సిఎంలు వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతేకాకుండా పది రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో 13మంది కేంద్ర మంత్రులు స్వయంగా హాజరయి కార్డులు పంపిణీ చేసారు.

## బార్ లైసెన్సు ఇప్పిస్తానని రూ.కోటికి కుచ్చుటోపీ

### రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జనవరి 18 ప్రభాతవార్త:** తనకు ప్రభుత్వంలోని పెద్దపెద్ద నాయకులు, అధికారులు తెలుసని నమ్మించిన ఓ వ్యక్తి బార్ అండ్ రెస్టారెంటు లైసెన్సులు ఇప్పిస్తానని చెప్పి కోటి రూపాయలకు కుచ్చుటోపీ పెట్టాడు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇన్స్‌పెక్టర్ వెంకన్న కథనం ప్రకారం కోకాపేటకు చెందిన నాగార్జున, కొంపల్లికి చెందిన ధర్మారెడ్డిలు కలిసి రాయదుర్గం పరిధిలో బార్ అండ్ రెస్టారెంట్ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో తెలిసిన స్నేహితుల ద్వారా మాదాపూర్‌లో నివాసం ఉండే వెంకట పవన్(26) పరిచయమయ్యాడు. వికారాబాద్ జిల్లాకు చెందిన వెంకట పవన్ బిఫార్మసీ పూర్తి చేసి నగరానికి వచ్చి మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో నివాసం ఉంటున్నాడు. తనకు ప్రభుత్వంలో ఉన్న పెద్దపెద్ద నాయకులు, అధికారులు తెలుసంటూ నాగార్జున, ధర్మారెడ్డిలను నమ్మించాడు.దీంతో ఇతని మాటలు నమ్మిన నాగార్జున, ధర్మారెడ్డిలు గత ఆగస్టు నుంచి పలు దఫాలుగా నాగార్జున 60 లక్షలు, ధర్మారెడ్డిలు 20 లక్షలు ఇచ్చారు. వెంకట పవన్ డబ్బులు తీసుకున్న తరువాత కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి తాము ఎక్సైజ్ డిపార్టుమెంటు నుంచి మాట్లాడుతున్నామని, మీ బార్ అండ్ రెస్టారెంటు దరఖాస్తు ప్రాసెస్‌ల ఉందని నమ్మించేవారు. దీంతో తమకు ఎక్సైజ్ లైసెన్సు వస్తుందని నమ్మకంతో ఉన్న నాగార్జున, ధర్మారెడ్డిలు వెంకట పవన్ మాటలు నమ్మారు. నెలలు గడుస్తున్నా లైసెన్సు రాకపోవడంతో అను మానం వచ్చిన బాధితులు నాంపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఎంక్వైరీ చేశారు. బాధితులకు ఫోన్ చేసిన వారెవరూ ఎక్సైజ్ కార్యాలయంలో పనిచేయడం లేదని తెలుసుకొని తాము మోసపోయామని గుర్తించారు. దీంతో బాధితులు రాయ దుర్గం పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## బ్యాంకులు తమ భద్రతా ఏర్పాట్లను మెరుగుపరుచుకోవాలి: సిపి సుధీర్ బాబు

**నేరేడ్‌మెట్, జనవరి 18 ప్రభాతవార్త:** రాయపర్తి, బీదర్ మరియు మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ముందస్తు నేరనివారణ చర్యలలో భాగంగా బ్యాంకులకు తగిన విధంగా భద్రత కల్పించడానికి మరియు బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టడానికి బ్యాంకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతాపరమైన ఏర్పాట్ల గురించి ఈరోజు నేరెడ్మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సిపి శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు రాచకొండ పరిధిలోని అన్ని రకాల బ్యాంకుల ప్రధాన అధికారులు మరియు ఇతర సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు మాట్లాడుతూ... బ్యాంకింగ్ రంగం అనేది సొసైటీ మనుగడకు మరియు పలు రకాల వ్యాపార వాణిజ్య కార్యకలాపాల గమనానికి మూలస్తంభం వంటిదని పేర్కొన్నారు. ప్రజలు తమ కష్టార్జితాన్ని ఎంతో నమ్మకంతో బ్యాంకులో దాచుకుంటారని మరియు వ్యాపార వాణిజ్య కార్యకలాపాల ద్వారా తమ ఎదుగుదల కోసం బ్యాంకులపైనే ఆధారపడతారని తెలిపారు. అటువంటి బ్యాంకులకు తమ వంతు బాధ్యతగా తగిన రక్షణ కల్పించడానికి పోలీసుశాఖ చేస్తున్న దైనందిన పెట్రోలింగ్ గస్తీ విధులలో భాగంగా బ్యాంకుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు.

## త్వరలో హౌసింగ్ పాలసీ తీసుకొస్తాం

### మంత్రి పొంగులేటితో హిమాచల్ ప్రదేశ్ హౌసింగ్‌శాఖ మంత్రి రాజేష్ ధర్మాని భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి18:** రాష్ట్రంలో కొత్తగా తెలంగాణ అఫర్డబుల్ హౌసింగ్ పాలసీని తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్యలో మధ్య తరగతి ప్రజానీకం కోసం కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నామని, కనీసం వంద ఎకరాలలో ఈ టౌన్‌షిప్‌లను నిర్మించి మధ్య తరగతి ప్రజానీకానికి అందుబాటులోకి తేవాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. శనివారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి ఎస్.హెచ్. రాజేష్ ధర్మాని సమావేశమయ్యారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న గృహనిర్మాణ పథకాల గురించి మంత్రిని అడిగి తెలుసుకున్నారు. గృహనిర్మాణానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వివరించారు. హౌసింగ్ బోర్డు కు సంబంధించిన భూముల పరిరక్షణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు వివిధ కోర్టుల లో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాష్ట్ర పునర్వ్యవస్తీకరణ చట్టం 2014 ననుసరించి ఆస్తులు,అప్పులుపరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని అన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇప్పటికే మొదటి దశలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చింది. వీలైనంత త్వరలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నామన్నారు. లబ్దిదారులే స్వయంగా ఇళ్ల నిర్మించుకునే సౌలభ్యం కల్పించామని పేర్కొన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యం కలిగి ఉంటాయని పేర్కొన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే రూ. 5లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని వివరించారు.హైదరబాద్ నగరం వేగంగా విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతుందని, హైదరబాద్, సికిందరాబాద్, సైబరాబాద్ మూడు సిటీలు ఉండగా ఫోర్త్ సిటిగా 15 వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని మంత్రి తెలియజేసారు.




శనివారం హిమాచల్ మంత్రి రాజేష్ ధర్మానికి జ్ఞాపికను అందిస్తున్న మంత్రి పొంగులేటి

# అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

### 21 నుంచి గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్లతో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్ విడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి18:** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియాని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని ప్రకటించారు. ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారిచేసింది. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్‌ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామిజిక) సర్వే ఆధారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొంది. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామ సభల నిర్వహణ, తదితర అంశాలపై శనివారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుంది. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించాలని స్పష్టం చేశారు.



శనివారం విడియోకాన్ఫరెన్స్‌లో మంత్రులు పొంగులేటి, తుమ్మల, సిఎస్ శాంతికుమారి

ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఈనెల 26 ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు/ ఫీడ్ బ్యాక్‌లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎండిఓ కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రీతిలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు తహాసీల్దార్ల వద్ద ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు కాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్నిబదిలీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్రంలో 156 గ్రామాలను మున్సిపాలిటీలలో కలపడం జరిగిందని, ఈ గ్రామాల్లో 2023-24 లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలో తీసుకుంటారని స్పష్టం చేశారు. గ్రామ సభల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు.



## మహాకుంభమేళాకు ప్రత్యేక రైళ్లను నడుపుతున్న దక్షిణ మధ్యరైల్వే

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 18, ప్రభాతవార్త:** అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవం మహాకుంభమేళాకు వెళ్లేవారి కోసం భారతీయ రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. వివిధ ప్రాంతాల నుంచి ప్రయాగ్‌రాజ్ మార్గంలో నడిచే రెగ్యులర్‌గా నడిచే ట్రైన్లకు ఈ స్పెషల్ ట్రైన్లు అదనంగా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి మహాకుంభమేళాకు వెళ్లాలనుకునే భక్తులకు అందుబాటులో ఉన్న రైళ్ల వివరాలు.

**నగరం నుంచి పదుల సంఖ్యలో రైళ్లు**

మౌలాలి-అజంగర్ రైలు ఈ నెల 18, 21 తేదీల్లో ఉంది. 19, 22 తేదీల్లో మౌలాలి-గయ, ఫిబ్రవరి 17న మౌలాలి-బనారస్, 25న కాచిగూడ-పాట్నా, జనవరి 23, 25, ఫిబ్రవరి 6, 8, 15, 20, 22 తేదీల్లో సికిందరాబాద్-దానాపూర్, జనవరి 24, ఫిబ్రవరి 5, 19లలో సికిందరాబాద్-రెక్సల్, ఫిబ్రవరి 7న సికిందరాబాద్-పాట్నా, 22న కాచిగూడ-పాట్నా రైళ్లు నగరం మీదుగా అందుబాటులో ఉన్నాయి.

**ఐఆర్‌సిటిసి ప్రత్యేక ప్యాకేజీ**

ఐఆర్‌సీటీసీ టూరిజం శాఖ మహాకుంభ పుణ్యక్షేత్ర యాత్ర పేరుతో టూర్ ప్యాకేజీ తీసుకురాగా.. అనేకమంది ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారు. 7 రాత్రుళ్లు, 8 పగళ్ల ప్యాకేజీలో మహా కుంభమేళాతో పాటు వారణాసి, అయోధ్యను సందర్శించే అవకాశం కల్పిస్తున్నారు. మూడోరోజు వారణాసిలో గంగాహారతి వీక్షించి.. నాలుగోరోజు ప్రయాగ్ రాజ్ వెళతారు. అక్కడి నుంచి వారణాసి వచ్చి కాశీ ఆలయాల దర్శనం.. ఆరో రోజు అయోధ్యకు బయలుదేరి శ్రీరామ జన్మభూమి, హనుమాన్ దేవాలయాలు సందర్శించి తిరుగు పయనమవుతున్నారు.

**విమానంలో అలహాబాద్..ప్రయాగ్‌రాజ్**

రైళ్లలో రద్దీ నెలకొనడంతో చాలా మంది విమాన మార్గంలో అలహాబాద్ అటు నుంచి ప్రయాగ్‌కు వెళ్లుతున్నారు.. అలహాబాద్‌కు రూ.23 వేల నుంచి రూ.36 వేలు టికెట్‌కు ఖర్చవుతోంది. సాధారణ రోజుల్లో ఇది రూ.6,500 నుంచి రూ.7000. జనవరి 18 నుంచి 22 వరకు రూ.23,225, 23న రూ.26,846, 26న రూ.36,268.. ఫిబ్రవరి 2 వరకు ఇదే పరిస్థితి. తర్వాత రోజుల్లో ధరల్లో హెచ్చుతగ్గులున్నాయి.

## పిజి రేడియాలజీ పరీక్షకు పాత ప్రశ్నపత్రం

### 2023 నవంబరు ప్రశ్నపత్రమే తిరిగి ఇచ్చారు

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** పీజీ రేడియాలజీ డయాగ్నోసిస్ పరీక్షకి పాత ప్రశ్నాపత్రాన్ని ఇచ్చారు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం అధికారులు. ఈ నెల 16న జరిగిన పరీక్షకి సంబంధించిన విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 2023 నవంబర్‌లో ఇచ్చిన ప్రశ్నపత్రాన్నే ఈ నెల 16న నిర్వహించిన పరీక్షలో ఇచ్చారు. యూనివర్సిటీ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారంటే.. కనీసం అప్పటి కోడ్ నంబర్‌నీ కూడా మార్చకుండా యధావిధిగా అదే ప్రశ్నాపత్రాన్ని ఇచ్చారు. 2023 ప్రశ్నపత్రమే మళ్లీ రావడంతో విద్యార్థులు విస్మయానికి గురికావల్సి వచ్చింది. గతంలో ఎంబీబీఎస్ వార్షిక పరీక్షల్లో కూడా మొదటి సంవత్సరం విద్యార్థులకు బయో కెమిస్ట్రీ పేపర్-1, పేపర్-2లలో సిలబస్‌లో లేని ప్రశ్నలు ఇచ్చి ఆబాసుపాలైన యూనివర్సిటీ అధికారులు.. ఇప్పటికీ గుణపాఠం నేర్చుకోకుండా .. ఇప్పుడు రేడియాలజీ డయాగ్నోసిస్-3 పరీక్షకు పాత పేపరే ఇచ్చి తమ నిర్లక్ష్యాన్ని మరోసారి చాటుకున్నారు.

## హైదరాబాద్‌లో దాశరథి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### మంత్రి జూపల్లికి ఎమ్మెల్సీ కవిత లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి 18:** తెలంగాణ సాయుధ పోరాటానికి జవసత్వాలు నింపిన ప్రజాకవి, పీడనపై అగ్నిధారను కురిపించిన కలం యోధుడు దాశరథి కృష్ణమాచార్యులు శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర సాంస్కృతిక, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు కవిత లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ప్రముఖ కూడలిలో దాశరథి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించుకోవాలని కోరారు. దాశరథి జన్మించిన మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో స్మృతి వనం ఏర్పాటు చేయడంతో పాటు గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న దాశరథి గ్రంథాలయానికి ప్రభుత్వం నూతన భవనం నిర్మించాలని సూచించారు. దాశరథి సమగ్ర సాహిత్యాన్ని ప్రభుత్వమే ముద్రించి గ్రంథాలయంలో ఉంచడంతో పాటు అందరికీ అందుబాటులోకి తేవాలని సూచించారు.

## రాష్ట్రంలో కేంద్ర అటవీశాఖ అధికారుల బృందం పర్యటన

### పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష

**హైదరాబాద్, జనవరి 18 ప్రభాతవార్త:** కేంద్ర అటవీశాఖ అధికారుల బృందం తెలంగాణలో పర్యటిస్తున్నారు. కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ఆదేశాలతో హైదరాబాద్‌కు వచ్చిన డెరైక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ జితేంద్ర కుమార్ బృందం అరణ్య భవన్‌లో రాష్ట్ర అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించింది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని విన్నవించారు. తెలంగాణలో 161 ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నట్లు కేంద్రమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో భాగంగా నగరానికి వచ్చిన కేంద్ర బృందం.. తెలంగాణలో అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో ఆగిపోయిన ప్రాజెక్టులపై చర్చించారు. ఈ విషయంలో కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. వెంటనే అటవీ అనుమతుల కారణంగా నిలిచిన ప్రాజెక్టులపై సమీక్ష చేయాలన్న కేంద్రమంత్రి ఆదేశాల మేరకే కేంద్ర డెరైక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ జితేంద్ర కుమార్ హైదరాబాద్‌కు వచ్చి అరణ్య భవన్‌లో సమీక్ష చేపట్టారు.



## ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతితోనే దేశ ప్రగతి

### జార్కండ్ సిఎం హేమంత్‌సోరెన్‌తో ఎంపి మల్లు రవి భేటీ

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** దేశంలోని ఎస్సీ,ఎస్టీ వర్గాల అభ్యున్నతి తోనే దేశం ప్రగతిపథంవైపు దూసుకొని పోతుందని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ అన్నారు. రాంచీలో ఎస్సీ,ఎస్టీ పార్లమెంట్ స్థాయీ సంఘం సమావేశంలో పాల్గొన్న నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవిని శనివారం ఆయన కలుసుకొని ఎస్సీ, ఎస్టీల కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ నిధులు వారి అభివృద్ధికి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఉపయోగించాలని సూచించారు. మౌలిక వసతుల కల్పనతో అభివృద్ధి ఫలాలు శీఘ్రంగా వారికి చేరుతాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు సమాన అవకాశాలు లభిస్తేనే మానవవనరులు సద్వినియోగం అవుతాయని అందరికి సరైన జీవన ప్రమాణాలతో జీవించే అవకాశం లభిస్తుందని ఈ సందర్భంగా మల్లు రవి తెలిపారు, మల్లు రవిని జార్ఖండ్ సిఎం శాలువాతో సత్కరించారు. రాంచీలో స్టాండింగ్ సమావేశాల సందర్భంగా అభివృద్ధి అంశాలను అధ్యయనం చేశారు.

# తెలంగాణలో టిడిపిని పునర్నిర్మిస్తాం

### ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ తీరుపై ఎపి మంత్రి నారా లోకేశ్ అసహనం

### తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్: నందమూరి బాలకృష్ణ



శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న నందమూరి బాలకృష్ణ, ఎపి మంత్రి నారా లోకేష్, ఎపి సిఎం సతీమణి నారా భువనేశ్వరి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 18:** తెలుగుదేశం వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శనివారం ఎపి విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించి తర్వాత మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనే డిమాండ్ ఉందన్నారు. అందుకోసం ఎపి సిఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని చెప్పారు. ఈనెలాఖరు నుంచి రాజధాని అమరావతి పనులు ఊపందుకుంటాయన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని పునర్నిర్మాణం చేస్తామని ఉద్ఘాటించారు. రెండు రాష్ట్రాల సీనియర్ నేతల సూచనలతో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్ కేవలం మూడు అక్షరాలు కాదు.. అదొక ప్రభంజనమని అన్నారు. రాజకీయాల్లో కూడా ఎన్టీఆర్ ఎన్నో సేవలు చేశారని గుర్తుచేశారు. రూ.2లకే కిలో బియ్యం అందించారని తెలిపారు. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. ఏదైనా తప్పు జరిగితే.. దానిని సరిదిద్దడానికి పార్టీలో పెద్దలు ఉన్నారని అన్నారు. తన చిన్నతనంలో తాతయ్య ఆబిడ్స్‌లో ఉండేవారని గుర్తు చేసుకున్నారు. మనుమళ్లు, మనమరాళ్లను కారులో తీసుకుని స్వయంగా ఆయనే డ్రైవ్ చేస్తూ గండిపేట్ తీసుకెళ్లేవారని అన్నారు. అది తనకు ఎప్పుడూ గుర్తుండిపోయే జ్ఞాపకమని చెప్పారు. తెలంగాణలోనూ టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉందన్నారు. అందుకు ఉదాహరణ స్వచ్ఛందంగా లక్షా 60వేల సభ్యత్వాలు ప్రజలు తీసుకోవడమని గుర్తుచేశారు.

ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ తీరుపై లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమ్మతు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.

కాగా, అంతకుముందు ఎన్టీఆర్‌ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబ సభ్యులు, బంధు వులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులు అర్పించారు. జూ.ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్, లక్ష్మీ పార్వతి, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీ ఆర్‌కు నివాళులు అర్పించారు.

ఎన్టీఆర్ కుమారులు బాలకృష్ణ, రామకృష్ణ, మనవరాలు నందమూరి సుహాసిని తదితర కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ తనకుతానే సాటి అని చెప్పారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారిలో రాజకీయ చైతన్యం వచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ ముందు.. ఆ తర్వాత అనే విధంగా తెలుగు రాజకీయాలు ఉన్నాయని నందమూరి బాలకృష్ణ అన్నారు. ప్రజల వద్దకు పాలన తీసుకు రావటానికి ఎన్టీఆర్ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. ఇప్పటికీ ఎన్టీఆర్ పథకాలనే ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ.. తెలుగుజాతికి మార్గదర్శకమని అని చెప్పారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం.. నవరసాలకు అలంకారమని తెలిపారు. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని ఉద్ఘాటించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని బాలకృష్ణ ఉద్ఘాటించారు. వివిధ వర్గాల వారికి ఎన్టీఆర్ దైవసమానమని అన్నారు. కార్యకర్తలను నాయకులుగా తయారుచేసింది ఎన్టీఆర్ మాత్రమే అని చెప్పారు. మద్రాసు నగరానికి మంచి నీళ్లు ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని నందమూరి బాలకృష్ణ కొనియడారు.

## ఉగాది నుంచి గద్దర్ సినీ అవార్డుల ప్రదానం

### ప్రపంచ సినీ గమ్యస్థానంగా హైదరాబాద్

### డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క



**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** వచ్చే ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో శనివారం జరిగిన గద్దర్ సినీ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీచర్ ఫిల్మ్‌లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సినిమా నిర్మాణంలో తెలంగాణను ప్రపంచ గమ్యస్థానంగా మారుస్తామని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆవార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు వివరించారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్‌రాజు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటి వరకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారు: నారా భువనేశ్వరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి 18:** ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని నారా భువనేశ్వరి చెప్పారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహా నటుడు ఎన్టీఆర్ అని అన్నారు. రాజకీయరంగంలో ఆయన చెరగని ముద్ర వేశారని చెప్పారు. ఎన్టీఆర్ సేవలను ముందుకు తీసుకెళ్లేందుకే ఎన్టీఆర్ ట్రస్టును ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఆమె నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రతి వర్ధంతికి లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని భువనేశ్వరి తెలిపారు. మీరు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు, మరొకరి జీవితంలో సంతోషాన్ని ఇస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ట్రస్టుకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారని తెలిపారు.



## సింగపూర్‌లో తెలంగాణ కల్చరల్ మీట్

### హాజరైన రేవంత్ బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 18:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సింగపూర్‌లో తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్, హైద రాబాద్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రోహిణ్‌రెడ్డి ఉన్నారు. సింగపూర్ గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) అధ్యక్షుడు గడప రమేశ్‌బాబు, సొసైటీ కార్యవర్గంతోపాటు పెద్దసంఖ్యలో తెలంగాణ ప్రవాసులు పాల్గొన్నారు.

## కుదేలైన ఆర్థిక పరిస్థితిని గాడిన పెడుతున్నాం

### రైతు సంక్షేమానికి రూ.30 వేల కోట్లు ఖర్చు: మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసంతో కుదేలైన ఆర్థిక పరిస్థితులను గాడిన పెడుతున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఇదే సమయంలో రైతులకు ఇచ్చిన మాటని నిలబెట్టుకుంటు, ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న తమ ప్రభుత్వానికి బిఆర్ఎస్ నిర్మాణాత్మక సలహాలు ఇస్తే, స్వీకరించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో ఖర్చు పెట్టని విధంగా ఏడాదిలోనే రైతు సంక్షేమం కోసం ప్రత్యక్షంగా రూ.29,897 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. ఇవికాక మరో రూ.32 వేల కోట్లు పంటల సేకరణ, ఉచిత విద్యుత్‌కు ఖర్చు చేసినట్లు చెప్పారు. అలాగే అర్హులైన 25,35,964 మంది రైతులకి రూ.20,616.89 కోట్లు నెలలోపే మాఫీ చేశామన్నారు. ఫిర్యాదుల విభాగం ద్వారా 3,13,896 మంది రైతులకు రూ.2,747.67 కోట్లు రుణాలను మాఫీ చేయడం జరిగిందని వివరించారు. ఇక గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన యాసంగి రైతు బంధు నిమిత్తం రూ. 7,625 కోట్లు చెల్లించామన్నారు. ఈ ఏడాది రైతు భరోసా ద్వారా ఎకరానికి రూ. 6 వేలను ఈ నెల 26 నుండి చెల్లించబోతున్నట్లు తెలిపారు. అలాగే రైతు కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు చొప్పున చెల్లించబోతున్నామన్నారు.

## రెండు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ఢీ

### జాతీయ రహదారి-65పై ప్రమాదం

### ఇద్దరు మృతి.. ఒకరి పరిస్థితి విషమం

### నలుగురికి తీవ్రగాయాలు

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట):** హైదరాబాద్ విజయవాడ జాతీ య రహదారి ఎన్‌హెచ్-65పై శుక్రవారం అర్ధరాత్రి సూర్యాపేట ఎస్వీ ఇంజినీరింగ్ కాలేజి మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందగా ఐదు గురికి తీవ్రగాయాలు కావడంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు నుండి హైదరాబాద్ వెళ్తున్న యోలో ట్రావెల్స్ బస్సు స్పీడ్ బ్రేకర్స్ ఉండటంతో బ్రేక్ వేసి నెమ్మదించి వెళ్తుండగా వెనుక నుండి వేగంగా వచ్చిన జింగ్ ట్రావెల్స్ ప్లస్ బస్సు బలంగా ఢీ కొట్టి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది దీంతో జింగ్ ట్రావెల్స్ బస్సు ముందు అద్దం పగిలి అక్కడే ఉన్న బస్సు క్లీనర్ సాయి ప్రమాద ధాటికి బయటికి ఎగిరి బస్సు ముందుకు చక్రాలకింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

ముందువెళ్తున్న యోలో ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న పాషా అనే ప్రయాణీకుడు ప్రమాద కుదుపుకి గుండెపోటుతో మృతి చెందారు.మొత్తంగా ఐదుగురు ప్రయాణికులు గాయపడగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూ రుకు తరలించారు.

విషయం తెలుసుకున్న సూర్యాపేట పట్టణ సీఐ వీర రాఘవులు, ఎస్సై ప్రవీణ్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతులను, క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా అడ్డంగా ఉన్న బస్సును తొలగించి యధావిధిగా వాహనాలు ప్రయాణించేలా చర్యలు చేపట్టారు. యోలో బస్సు నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆస్తి గొడవలు కావు.. విద్యార్థుల కోసం నా పోరాటం

### సినీనటుడు మంచు మనోజ్

### కూర్చొని మాట్లాడుకుంటే సమస్య పరిష్కారం



మీడియాతో మాట్లాడుతున్న సినీనటుడు మంచు మనోజ్

**ఇబ్రహీంపట్నం, జనవరి 18, ప్రభాతవార్త :** మంచు కుటుంబంలో వివాదాలు కొన్ని రోజులుగా కొన సాగుతూనే ఉన్నాయి. కాగా మంచు మోహన్ బాబు జల్‌పల్లిలోని తన భూమిలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించారని వాటిని సీనియర్ సిటిజన్ యాక్ట్ కింద తనకు అప్పజెప్పాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌ను మంచు మనోజ్ కలిశారు. మంచు మోహన్‌బాబు ఫిర్యాదుకు సంబంధించి అదనపు జిల్లా కలెక్టర్ ముందు మనోజ్ తన వాదనలు వినిపించారు. అనంతరం మంచు మనోజ్ మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వ్యతిరేకించినందుకే మా అన్నయ్య మా నాన్నను అడ్డం పెట్టుకొని ఆడుతున్న నాటకం.. మాకు ఆస్తి తాగాదాలు ఏమీలేవు అంటూ వాఖ్యానించారు. విద్యార్థులు, నా కుటుంబం, నా బంధువుల కోసమే నా పోరా టం.. కుటుంబ సభ్యులందరూ కూర్చొని మాట్లా డుకుందాం అని ఎన్నిసార్లు చెప్పిన ఎవరూ రావడం లేదన్నారు. జల్‌పల్లిలో తన పాప ఉందని చెప్పిన తనను లోపలికి పంపక పోవడంతోనే గొడ వలు జరిగాయన్నారు. ఎన్ని కేసులు పెట్టినా న్యాయం జరిగే వరకూ తన పోరాటాన్ని కొన సాగిస్తానని మంచు మనోజ్ తెలిపారు.

## బద్దలవుతున్న మావోయిస్టుల ఖిల్లా అబూజ్‌మడ్

### ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్ల ఫలితం

### కేంద్ర బలగాలకుతోడు ఛత్తీస్‌గఢ్ పోలీసు బలగాల మోహరింపు

### నక్సల్స్‌కు వరుస ఎదురుదెబ్బలు

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** దేశంలో మావోయిస్టులకు పట్టున్న ఏకైక ప్రాంతం ఛత్తీస్‌ఘడ్‌లోని అబూజ్‌మడ్ భద్రతా బలగాల వరుస ఆపరేషన్ల వల్ల నక్సలైట్ల చేజారుతోందని అక్కడ జరుగుతున్న ఘటనలు చెబుతున్నాయి. దశాబ్దాలుగా నక్సల్స్ కోటగా పేరొందిన ఈ ప్రాంతాన్ని ఇప్పటికే నలుదిక్కుల చుట్టుముట్టిన పోలీసు బలగాలు వరుసగా దాడులు చేస్తుండడంతో వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో మావోయిస్టులు హతమవుతుండడం సంచలనం రేపుతోంది.తాజాగా ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్‌లో గల పూజారి కాంకేర్ అటవీ ప్రాంతంలో గురువారం జరిగిన భారీ ఎన్‌కౌంటల్లో 17 మంది నక్సలైట్లు మరణించగా ఇందులో తెలంగాణ మావోయిస్టు పార్టీ కార్యదర్శి బడె చొక్కారావు అలియాస్ దామోదర్ వున్నట్లు శనివారం సాయంత్రం వెలుగు చూసింది. ఈ విషయాన్ని మావోయిస్టు పా ర్టీ అధికారికంగా ప్రకటించింది.దేశంలో మావోయిస్టులకు పట్టుగా వున్న అబూజ్‌మడ్ వారి చేజారుతోంది. నిన్నటి వరకు తమకు సురక్షిత ప్రాంతంగా వున్న అబూజ్‌మడ్‌ను పోలీసు బలగాలు కైవసం చేసుకునేందుకు దాడులు చేస్తున్నతీరు నక్సల్స్‌ను కోలుకోలేకుండా చేస్తున్నాయి. ఇక అబూజ్‌మడ్ వరకు వస్తే మావోయిస్టులకు పెట్టని కోటగా ఈ ప్రాంతం కొంత భాగం మహారాష్ట్రలో వుంది. ఈ ప్రాంతం నిన్నమొన్నటి వరకు నక్సలైట్లకు శత్రుదుర్భేద్యమైనది. ఛత్తీస్‌ఘడ్‌లోని నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్ జిల్లాలలో 3900 కిలోమీటర్ల మేరకు వ్యాపించి వున్న దట్టమైన అటవీ ప్రాంతంలో అబూజ్‌మడ్ వుంది. మావోయిస్టుల పరిభాషలో చెప్పే దండకారణ్యం అనేది కూడా ఈ ప్రాంతంలోనే వుంది. కొండలు, గుట్టలు, కీకారణ్యాలు ఎక్కువగా వుండే అబూజ్‌మడ్‌లో ఆదివాసీలు, గిరిజన తాండాలు ఎక్కువగా వున్నాయి. మావోయిస్టులకు కావాల్సిన ఆయుధాలు, మందు గుండు సామాగ్రి అంతా ఇక్కడే తయారవుతుంటుంది. తెలంగాణలోని నల్లమల ప్రాంతంలో తమ పట్టు కోల్పోయాక మారిన పరిస్థితుల నేప థ్యంలో మావోయిస్టు అగ్ర నాయకులంతా అబూజ్‌మడ్‌లోనే మకాం వేశారని పోలీసులకు సమాచారం వుంది. పూర్తిగా దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో అబూజ్‌మడ్‌లో గతంలో పోలీసు బలగాలు వెళ్లలేక పోయాయి. ఈ ప్రాంతంలో ఎలాంటి రవాణా సౌకర్యం లేక పోవడం, వైద్యం, విద్య ఇక్కడి ప్రజలకు దూరంగా వుండడం కారణంగా మావోయిస్టులు నిర్వహిస్తున్న జనతన సర్కారు చాలా కాలం పాటు సాగింది. అయితే అబూజ్‌మడ్ కేంద్రంగా మావోయిస్టులు చేబడుతున్న కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్రం తీసుకున్న అనేక నిర్ణయాలు సత్ఫలితాలు ఇవ్వసాగాయి. గతంలో యుపిఎ సర్కారు ఆధ్వర్యంలో చేబట్టిన ఆపరేషన్ గ్రీన్ హంట్ కొంతమేర ఫలితాలు ఇవ్వగా ప్రస్తుత మోడి సర్కారు దీనికి మరింత పదును బెట్టి వేల సంఖ్యలో పారా బలగాలను రంగంలో దించింది. దీంతో అబూజ్‌మడ్‌ను పోలీసు బలగాలు నలుదిక్కుల ముట్టడించడంతో అక్కడ పరిస్థితులు నక్సలైట్లకు ఎటూ కదలనివ్వకుండా చేయసాగాయి. మావోయిస్టులపై పోరుకు కోబ్రా బలగాల పేరిట సిఆర్‌పిఎఫ్ నుంచి ప్రత్యేక సాయుధ బలగాలను చాలా కాలం క్రితం తయారు చేశారు. కేవలం మావోయిస్టులపై పోరు కోసమే కోబ్రా బలగాలను రూపొందించగా ఆ తరువాత ఐటిబిపి, బిఎస్ఎఫ్ బలగాలలోని కమెండోలను వేల సంఖ్యలో మొహరించారు. వీరికి తోడుగా ఛత్తీస్‌గఢ్‌లోని సాయుధ బలగాలను రంగంలో దించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్ల ఏరవేతకు పోలీసులు చేస్తున్న ఆపరేషన్ వారి కోటగా వున్న అబూజ్‌మడ్‌కు బీటలు వారాయి. అబూజ్‌మడ్ సమీపంలో వరుస ఎన్‌కౌంటర్లు చోటుచేసుకుంటున్నాయి. గడచిన రెండేళ్లుగా ఆ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో మావోయి స్టు పార్టీకి చెందిన పలువురు మరణించగా తాజాగా గురువారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్ మావోయిస్టు పార్టీకి తీరని నష్టం కలుగ చేసింది. ఆ పార్టీ తెలంగాణ కార్య దర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ మరణించారు.

# నీరే నిప్పుగా మారితే?

కృష్ణా,గోదావరి నీటిని రాయలసీమ తరలించడానికి బనకచర్ల కీలకంగా మారబోతున్నది.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ తరహా లో పోలవరంను వాడుకొంటారు. తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నిర్మిం చిన మల్లన్నసాగర్, కొండ పోచమ్మ తరహాలో చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన కొత్త ప్రాజెక్టుకు బొల్లపల్లి రిజర్వాయర్ కీలకంగా మారబోతుంది. ఆంధ్ర ప్రదేశ్ నలు చెరగులా సాగు, తాగునీరు అం దించడానికి గోదావరిబనకచెర్ల లింక్ ప్రాజెక్టు కు రూపకల్పన చేశారు. లింక్ ప్రాజెక్టును గేమ్‌చేంజర్‌గా, గేట్ వే ఆఫ్ రాయలసీమగా అభివర్ణించారు. వీలైనంత త్వరగా పనులు కూడా చేపడతామని ముఖ్యంగా ప్రతిజ్ఞకూడా చేశారు. మొదటి దశలో పోలవరం ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువపై ఏర్పాటు చేసిన తాడిపూడి లిఫ్ట్ ప్రధాన కాలువ ద్వారా జలాలను 175 కిలోమీటర్ల దూరంలోని ప్రకాశం బ్యారేజ్‌కు తరలిస్తారు. రెండో దశలో అక్కడి నుంచి జలాలను ఆరు దశల్లో లిఫ్ట్ చేస్తారు. 84వ కిలోమీటరు వద్ద 150 టీఎంసీల సామర్థ్యంతో బొల్లపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తారు. మూడో దశలో బొల్లపల్లి నుంచి 110 కిలోమీటర్ల కాలువ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ దిగువన ఉన్న బనకచర్ల రెగ్యులేటర్‌కు గోదావరి జలాలు పెన్నా బేసిన్‌కు తరలి స్తారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలతోపాటు రాయలసీమ జిల్లాలన్నింటికీ సాగునీరందిం చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారు 80,112 వేల కోట్ల రూపాయలు గోదావరి నీళ్ళను కృష్ణాబేసిన్ తోపాటు రాయలసీమకు తరలించడానికి వ్యయం చేయబోతున్నది. నీరే నిప్పుగామారి తెలుగు ప్రజల సఖ్యతను దెబ్బతీయకుండా మమతల పూలు పూసేలా పాలకులు సముచిత నిర్ణయం తీసుకోవాలి, కొట్లాటలు లేకుండా చూసుకోవాలి.

భాగ్యనగర్ భాస్కర్‌కుమార్

గుండెలో సుడిగుండాలున్నా నిండుగ నవ్వును ఏరు"-సినారె కితాబు ఇచ్చిన గోదావరి కూడా ఇప్పుడు కృష్ణానదికి తోడైంది. కృష్ణాజలాల కోసం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడమే కాదు ఆనకట్టలపై ఇరురాష్ట్రాల పోలీసులను దింపి బాహాబాహి పోరాటంకు ఉసిగొల్పుకుంటున్న సంఘటనలు, ఆర్‌డిఎస్ వద్ద గలాటలు తెలుగు ప్రజల మనసుపొరల్లో ముల్లులా గుచ్చుకొని తొలుస్తున్నది. కర్ణాటక, తమిళనాడు మధ్య చిచ్చురేపిన కావేరి జలవివాదం వలే తెలుగు రాష్ట్రాలలో కృష్ణా గోదావరి జలాల వివాదం నానాటికీ పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నదీ జలాల పంపిణీకి జాతీయ, అంతర్జాతీయ న్యాయసూత్రాలు ప్రామాణికంగా తీసుకొని బెసిన్‌దాటి తరలించకుండా బేసిన్ లోని ప్రతి ఎకరాకు తడుపుకొనేందుకు ఉభయ రాష్ట్రాలు చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదు.హెల్సింకి రూల్ నుంచి మొదలుకొని ప్రస్తుతం అమలులోఉన్న యునైటెడ్ నేషనన్స్ వాటర్ కోర్సెస్ కన్వెన్షన్ (యుఎన్‌డబ్ల్యుసి- 1997) వరకు నీటి వినియోగాల్లో నది బెసిన్ ప్రాంతాలకు సమన్యాయం, సహేతుకతపై ఆధారపడి నీటి కేటాయింపులు చేయాల్సి ఉన్నప్పటికి కేంద్రప్రభుత్వం కూడా "చేటలో తౌడు పోసి కుక్కలు ఎగదోసినట్లు" ఉదాసీనంగా వ్యవహరిస్తున్నది. ఫలితంగా తెలుగు రాష్ట్రాలలో జలవివాదం. కృష్ణానీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తే గోదావరి నదిలో మా వాటాతేల్చాలని ఆంధ్రప్రదేశ్ పట్టుబడుతోన్నది. తెలంగాణ కోరిన విధంగా కృష్ణాజలాల పంపిణీ వ్యవహారంలో బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్యనీటి విభజన వ్యవహారంలో కేంద్రప్రభుత్వం సమర్పించిన అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌పై మొదట విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89ప్రకారం కాకుండా తొలుత ఐఎస్ఆర్‌డబ్ల్యు డిఎ- 1956 చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణాజలాల పంపిణీ అంశంపై మొదట వాదనలు వింటామని తెలిపింది. ముందుగా 811 టీఎంసీల్లో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలవాటాను ముందే తేల్చాల్సిన అవసరం ఉందని ట్రైబ్యునల్ పేర్కొంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు ఇరు రాష్ట్రాల వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాతే 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు తేలుస్తామని బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పోతిరెడ్డిపాడు సామర్థ్యంను 80వేల క్యూసెక్కులకు పెంచిన నాటి నుంచి తెలంగాణలో వ్యతిరేకత వ్యక్తమైంది. దీనికి తోడు రాష్ట్ర విభజన తరువాత



ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా జలాలలో512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిలు నీటిని పంపిణీ చేయడంతో తెలంగాణకు మరింత అన్యాయం జరుగుతోందనే భావన మొదలైంది. శ్రీశైలం ప్రాజెక్టులో 881అడుగులకుమించి నీటిమట్టాలు ఉన్నప్పుడే హెడ్ రెగ్యులేటర్ పూర్తిగా నీటినితోడే అవకాశం సంవత్సరానికి 10,15రోజులు ఉందని పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ కెనాల్ వ్యవస్థ విస్తరణనుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థించుకొంది. అంతేకాదు శ్రీశైలం నుంచి డెడ్ స్టోరేజిలో నీటిని తోడుకొనేందుకు మౌలిక వసతులను ఆంధ్రప్రదేశ్ వైఎస్ జగన్‌హయాంలో నిర్మించుకొంది. రోజుకు 8 టిఎంసిలను శ్రీశైలం నుంచి తీసుకొంటూ కృష్ణాబేసిన్ ఆవలకు నీటిని పంపుతుందని తెలంగాణ నుంచి విమర్శలు వెలువడుతున్నాయి. దీనికి ప్రతిగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు అనుమతులు లేకుండా అనేక నీటిపారుదల ప్రాజెక్టులను చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిడబ్ల్యుసికి ఫిర్యాదు చేస్తూ వచ్చింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత 150.53 టీఎంసీల కృష్ణా నది నీటిని వినియోగించుకోవడం కోసం తెలంగాణ ఐదు కొత్త ప్రాజెక్టులను చేపట్టింది. దీనివల్ల 16.87లక్షల ఎకరాల ఆయకట్టు కొత్తగా సృష్టించబడుతుంది. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని కరువు పీడిత ప్రాంతాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేయనుందనికేఆర్ఎంబీ, సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ),అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తీసుకోకుండానే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం సెక్షన్89కి భిన్నంగా ప్రాజెక్టులు చేపట్టారని ఆనాటి ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ గతంలో పలుమార్లు నిరసనలు తెలిపిందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి (ఎల్ఐఎస్) లిఫ్ట్‌ఇరిగేషన్ స్కీమ్, డిండి లిఫ్ట్, భక్త రామదాస్ లిఫ్ట్, మిషన్ భగీరథ కింద వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు, తుమ్మిళ్ల లిఫ్ట్‌వంటి ఐదు ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాజెక్టుల ఉనికికి ప్రమాదంకలిగించే అవకాశం ఉందని ఫిర్యాదుల చేశారు. ప్రస్తుతంఉన్న కల్వకుర్తి ఎల్ఐఎస్,నెట్టంపాడు ఎల్ఐఎస్, శ్రీశైలం ఎడమ గట్టుకాలువల పరిధిని 77 టీఎంసీల నుంచి 105.4 టీఎంసీలకు పెంచారని,ఆయకట్టు 7.2లక్షల ఎకరాల నుంచి 9.93లక్షల ఎకరాలకు పెరిగిందని ఆంధ్రప్రదేశ్ లేఖలో ఆందోళనపడుతు ఆవేదన వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి ఒప్పందాలు చేసుకోకుండానే డిపిఆర్ వివరాలు అందించకుండానే గోదావరి నదిపై కొత్త ప్రాజెక్టులు అనేకం చేపట్టారని గోదావరినది యాజమాన్య బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ఫిర్యాదు చేసింది. గోదావరి పరివాహక ప్రాంతంలోని జలాలలో ఆంధ్రప్రదేశ్ నీటివాటా తేల్చాలని ట్రిబ్యునల్‌ను ఆంధ్రప్రదేశ్ కోరింది. గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులను కూడా గోదావరి నది యాజమాన్య బోర్డులు ఆధీనంలోకి తీసుకోవాలనికోరుతోన్నది. ఇప్పటికే కృష్ణానది యాజమాన్యబోర్డు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ తమ పరిధిలోకి తీసుకొన్నాయి. దానిని తెలంగాణ పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. జిఆర్ఎంబికి గోదావరి ప్రాజెక్టులను కూడా స్వాధీనం చేసుకోవడానికి ఎలాంటి అవకాశం ఇవ్వకూడదనే పట్టుదలతో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌పై అనేక వేదికలపై ఫిర్యాదు చేస్తున్నది. పోలవరం ప్రాజెక్టును ఆదినుంచి తెలంగాణ చత్తీస్‌ఘడ్ ఒరిస్సా ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు ఇటీవల భూకంపం ములుగుజిల్లా అడువుల్లో కేంద్రంగా రావడంతో కూడాగోదావరి నదిపైకట్టే ప్రాజెక్టులవల్ల భవిష్యత్‌లో సంభవించబోయే ప్రమాదాలపైకూడా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గోదావరి నుంచి సముద్రంలో కలిసే వరద జలాలను పోలవరంనుంచి బనకచర్ల మీదుగా పెన్నా బేసిన్‌కు తరలించేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తాజాగా అంతరాష్ట్ర రివర్ లింక్ ప్రాజెక్టుకు ప్రణాళికలు రూపొందిస్తుండటంతో తెలంగాణఅభ్యంతరం వ్యక్తం చేస్తున్నది. ఈప్రాజెక్టు కోసం నిధులు మంజూరు చేయాలని ఇటీవలే కేంద్రాన్ని చంద్రబాబు సర్కార్‌కోరింది. ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా గోదావరి నీళ్ల తరలించుకొనిపోవడానికి చేస్తున్న కుట్రగా తెలంగాణ సాగు నీటి రంగనిపుణుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇదిపూర్తిగా గోదావరినదినే చెరబట్టేందుకు ఎపి పన్నుతున్న పన్నాగమన్న వాదనలు వినిపిస్తున్నాయి. పోతిరెడ్డిపాటు హెడ్‌రెగ్యులటరీ విస్తరణతో కృష్ణాజలాలను కొల్లగొట్టేందుకు నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుట్రలు చేస్తే,నేడు జీబీలింక్‌తో గోదావరి జలాలను చెరబట్టేందుకు చంద్రబాబు కుతంత్రాలు చేస్తున్నాడని సాగునీటి రంగనిపుణులు హెచ్చరిస్తున్నారు. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరినీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లించినట్లయితే, ఎంతనీటిని మళ్లిస్తారో ఆమేరకు కృష్ణాబేసిన్‌లోని రాష్ట్రాలకు వాటాకేటాయించాల్సి ఉంటుంది. పోలవరం నుంచి 80 టీఎంసీలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు మళ్లించారు. ఈ నేపథ్యంలో 80టీఎంసీల జలాలను కృష్ణాబేసిన్‌లోని నాటి ఉమ్మడి ఏపీకి 45టీఎంసీలు, కర్ణాటకకు 21, మహారాష్ట్రకు 14టీంఎంసీల చొప్పున ట్రిబ్యునల్ వాటాను కేటాయించింది. అందుకు ఉమ్మడి ఏపీప్రభుత్వం సైతం అంగీకరించింది. ప్రస్తుతం ఏపీ జీబీ లింక్‌ద్వారా 200 టీఎంసీలు మళ్లిస్తామనిచెప్పన్న బేసిన్ రాష్ట్రాలవాటాపై ప్రస్తావించకపోవడం తెలంగాణ రాష్ట్రం వివాదంచేస్తోన్నది.కృష్ణాలో తెలంగాణకు వచ్చేఅదనపు వాటాను ఎగ్గొట్టడానికే ఏపీ గోదావరిలో లేని వరద జలాల కాన్సెప్టును తెరపైకి తెస్తున్నదని తెలంగాణ వాదిస్తోంది. ●

# 'కుంభ్' కళ..

ఉత్తరప్రదేశ్

ఎ.వి.వి ప్రసాద్

కనీవినీ ఎరుగని ఒక మహా సమ్మేళనం. ప్రపంచం నలుమూలల నుంచి బారులు బారులుగా వస్తున్న జనం. గంగా తరంగాల సుస్వరనాద హోరు నడుమ ఎలుగెత్తి వినిపించే సాధుసంత్‌ల మహాప్రభంజనం.గతవారం ప్రయాగ్ రాజ్‌లో మొదలైన మహాకుంభమేళా.అన్ని జాతులవారు, అన్ని దేశాలవారు, అన్ని సంస్కృతుల వారు ఒక్కచోట కనిపించే ఈ మహా సమ్మేళనానికి త్రివేణీ సంగమ స్థలి అయిన ప్రయాగ్‌రాజ్ వేదిక అయింది. గత సోమవారం భోగి(13,జనవరి) రోజున అసాధారణ రీతిలో ప్రారంభమైన ఈ మహాకుంభ్‌లో నిత్యం సగటున రెండు కోట్ల మంది 'అమృత స్నానం' ఆచరిస్తున్నారంటే ఆ జనహోరును ఎలా కొలవగలం! గత ఆరు రోజులలో సందర్శకుల సంఖ్య దాదాపు 13 కోట్లు ఉంటుందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా చెప్పడాన్ని బట్టి ప్రయాగ్‌రాజ్‌లోని 'జనజాతర' ఎంత ఉధృతంగా సాగుతున్నదో ఊహించుకోవచ్చు. ధార్మిక ఘోషతో జరిగే ఈ వేడుకలు రానురాను అనేక పరిణామాలు చెంది కాలానుగుణంగా వచ్చిన మార్పులకు తగినట్లుగా అనేక రంగులతో ఇప్పుడు కనిపిస్తున్నాయి. సాధారణంగా నదుల పేర్లు తలచుకొంటేనే ప్రతి భారతీయుని మదిలోను ఒక పరవశం కలుగుతుంది. నీటికి, మనిషికి ఉన్న సంబంధానికిఅది ఒక సంకేతం. నదీ ప్రవాహాన్ని చూడగానే దానిలో ఒకసారైనా మునగాలనిపిస్తుంది. గోదావరి, గంగ, కృష్ణవంటి నదుల్లో నిత్యంస్నానాలు చేసే వారు కూడా ఉన్నారు. కొన్ని పుణ్యతిథులలో చేస్తే దానిప్రభావం ఎంతో ఉంటుందనీ, జీవితాలు వికసిస్తాయనీ చాలా మంది విశ్వాసం. ఆ విశ్వాసాల నుంచే ఇన్నిరకాల వేడుకలు ఆవిర్భవించాయనిపిస్తుంది. వాటిలో అతి గొప్ప నదీ వేడుకగా ఈ మహాకుంభమేళాను చెప్పవచ్చు. ప్రతి జీవనదికి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి పెద్దఎత్తున వేడుకలు జరుపుతారు. వాటినే 'పుష్కరాలు' అంటాం. ఖగోళ శాస్త్రంతోముడిపడి ఉండే ఈ వేడుకలన్నీ మాస ప్రాధాన్యం,వత్సర ప్రాధాన్యం, తిథి ప్రాధాన్యం ప్రకారం నిర్వహిస్తూంటారు. 12 రోజులు ఉండడంతోబృహస్పతి (గురుడు) ఆ రాశులలోకి ప్రవేశించినప్పుడల్లా ఒక్కొక్క నదికి పుష్కరాలు వస్తూంటాయి.

పుష్కర కాలంలో ఆ నదీజలాలకు అనేక రకాల మహత్తులు ఉంటాయనే నమ్మకంతో నదీ స్నానానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తుంటారు. అలాగురుడు మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు గంగానదికివచ్చే పుష్కరాలనే కుంభమేళా అంటారు. కుంభఅంటే కుండ అనీ, కలశం అనీ అర్థాలు. మేళా అంటే జాతర లేదా సమ్మేళనా అని చెప్పవచ్చు. పూర్ణ కుంభ మేళా అంటే 12 సంవత్సరాలకోసారివచ్చే గంగా పుష్కరాలను ప్రధానంగా ప్రయాగ, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్ అనే నాలుగు ప్రాంతాల్లో నిర్వహిస్తూంటారు. అలా 12 పూర్ణ కుంభమేళాలు పూర్తయ్యాక 144 సంవత్సరాలకోసారి ప్రయాగలో మహాకుంభ మేళా జరుగుతుంది. గంగ, యమున,సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగ స్థలి



సాధువులు

అయిన ప్రయాగ్‌రాజ్‌లో జరిగే ఈ వేడుకలకు అందుకే విశేషప్రాధాన్యం. ఒక మహాకుంభమేళాను చూసిన వారు తమ జీవిత కాలంలో మరో పర్యాయం ఈ వేడుకలను చూడలేకపోవచ్చు. అందుకే ప్రయాగ్‌రాజ్‌లో జరిగే వేడుకలకు అన్ని కోట్ల సందర్శకులరాక. పుష్యపౌర్ణమి రోజున మొదలయ్యే మహాకుంభ్ 45 రోజులపాటు జరగడం కూడా విశేషమే. పుష్కరాలు పన్నెండు రోజులు మాత్రమే జరుగుతూంటాయి. కానీ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ మహాకుంభ్‌ను 45 రోజులు నిర్వహించడం దాని విశిష్టతను మరింత పెంచుతోంది. అటు ఆధ్యాత్మికత ఇటు వ్యాపారం రెండూ కలగలసి సాగుతున్నట్లుగా కూడా కనిపిస్తాయి. 45రోజులు అంటే నెలన్నర పాటు కొనసాగవలసి రావడంతో భారీనిర్మాణాలనే యుపిప్రభుత్వం చేపట్టింది. వాటి కోసం45వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిందంటే అదికూడా సాధారణ విషయం కాదనేచెప్పాలి. రోజూ వచ్చే కోట్లమంది పర్యాటకుల కోసం, కొన్ని రోజుల పాటు అక్కడ ఉండేవారి కోసం రెండులక్షల 'టెంట్'లను నిర్మించింది. వాటిలో సాధారణ టెంట్‌లతో పాటు విలాసవంతమైన సకల సౌకర్యాలతో నిర్మించిన టెంట్‌లు కూడాఉన్నాయి. దాదాపు పదివేల ఎకరాలలో నిర్మించిన ఈ వేలాదిశిబిరాల సముదాయాన్ని చూస్తుంటే పౌరాణిక సినిమాలలోయుద్ధ క్షేత్రంలో రాజులు నిర్మించుకొనే తాత్కాలిక శిబిరాల్లా కనిపిస్తాయి. రోజుకు మూడు వేల నుంచి మూడు, నాలుగు లక్షల అద్దెవసూలు చేసే అన్ని 'తరగతుల' శిబిరాలు వీటిలో ఉండడం మరో విశేషం. సాధారణ భక్తులు తీరంపొడవునా ఏదో ఒకచోట మునుగుతూంటారు. కానీ విఐపి భక్తులు,అఖాడాలకు చెందిన విఐపి స్వామిజీలు అలా చేయలేరు గనుక వారి కోసం వీటిలో తేలియాడే ప్రత్యేకమైన జెట్టీలను కూడా నిర్మించారు. చాలా ఆకర్షణీయంగా కనిపించే ఈజెట్టీలపై వెళ్లి ప్రత్యేకంగా నిర్దేశించిన ప్రదేశాలలో ఆ విఐపిలు'పుణ్య స్నానాలు' చేసి వస్తారు. ఇలా 'హోదా'లకు తగినట్లుగా పుణ్యాన్ని సంపాదించుకొనే సౌకర్యాలు కూడా త్రివేణి సంగమం వద్దకనిపించడం మరో విశేషం. గంగానదిపై 30 బల్లకట్టు వంతెనలు నిర్మించడం మరో ఆకర్షణ. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలోవినియోగించుకోవడం ఈ మహాకుంభమేళాలో మరో ప్రత్యేకత.144 సంవత్సరాల క్రితం జరిగినప్పుడు ఇన్ని సౌకర్యాలు ఉండిఉండకపోవచ్చు. ఇన్ని ఆకర్షణలూఉండకపోవచ్చు.కానీ క్యూఆర్ కోడ్‌లు,డ్రోన్‌లు ఉపయోగిస్తూ అత్యంత ఆధునిక కంప్యూటర్ పరిజ్ఞానంతో సౌకర్యాలు కల్పిస్తూ,అన్నిరకాలవ్యాపారాలతో పర్యాటకులను ఆకట్టుకుంటూ ఇంతమహోన్నతంగా నిర్వహించడం మాత్రం నిజంగా అపూర్వం. ఈవేడుకల ద్వారా ప్రభుత్వానికి రెండులక్షలకోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అధికారులే చెబుతున్నారు. దానిని బట్టే అర్థమవుతోంది. అక్కడ వ్యాపారం ఏస్థాయిలో జరుగుతున్నదో తెలియడానికి. అటు ఆధ్యాత్మికం,ఇటువ్యాపారం ఒక దానికొకటి పోటీగా సాగుతున్నాయి. ఏది ఏమైనా ఇది చరిత్రలో నిలిచిపోయే వేడుక. ●

# ప్రధానిరేసులో మాజీ బ్యాంకర్!

కెనడా

గన్ని మోహన్

విస్తీర్ణంలో ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా కొనసాగుతున్న కెనడాలో నెలకొన్న అంతర్గత సంక్షోభం కొలిక్కి వచ్చే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పుడు అత్యవసరంగా పాలనాపరంగా ఎదురైన సంక్షోభం అధిగమించేందుకు అధికారంలో ఉన్నలిబరల్‌పార్టీ కొత్తనేతను ఎన్నుకోవాల్సివస్తోంది. మార్చి 9నాటికి కొత్తనేతను ఎన్నుకోవడం జరుగుతుందని ప్రకటించిన లిబరల్ పార్టీ నేతలు ఆక్రమంలో ఇద్దరు ముగ్గురు నేతలపేర్లు కూడా బయటకువచ్చాయి. తర్వాత కొందరు రేసు నుంచి తప్పుకున్నారు. కొత్తగా ముగ్గురిపేర్లు మాత్రమే వినవస్తున్నా వారిలో చంద్ర ఆర్యా ఒకరైతే మరొకరు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, కెనరా కేంద్రబ్యాంక్ మాజీ గవర్నర్ మార్క్ కార్నీ మరొకరు.కెనడాలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం,ద్రవ్యోల్బణం పెరుగుదల, పక్కగృహాల సమస్యలు వంటివి అధిగమించడంతోపాటు పక్కనేఉన్న అమెరికా నుంచి ఎదురవుతున్న ముప్పును కూడా అధిగమించేందుకు ఒక ఆర్థికవేత్త, పాలనాదక్షుడు అయిన నాయకుడు అవసరంఅని అటు లిబరల్‌పార్టీతోపాటు ఇటు కెనడా ప్రజలు కూడా బలంగా నమ్ముతున్నారు.ఇప్పుడు కొత్తగా రేసులోకి వచ్చిన మార్క్‌కార్నీ తాను కెనడాఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టగలనని నమ్ముతున్నారు. అలాగే పక్కలోబల్లెంగా తయారవుతున్నఅమెరికా ధోరణులకు కూడా ఫుల్‌స్టాప్ పెట్టే వ్యూహాలు తనవద్ద ఉన్నాయని చెపుతున్నారు.కెనడా బయటి వ్యక్తిగానే తనను చెపుతున్నా తాను పెరిగింది కెనడాలోనే కావడంతో కార్నీ లిబరల్ పార్టీ చీఫ్ పదవికి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆల్బెర్టా రాజధాని ఎడ్మాంటన్ నుంచే తన అభిమానులు, మద్దతుదారులతో కూడినర్యాలీలో ఆయన ప్రసంగించారు.లిబరల్‌పార్టీ చీఫ్‌గాను,కెనడాకొత్తప్రధాని పదవికోసం జరుగుతున్న ఎంపికలో తానుకూడా అభ్యర్థి కాదలిచినట్లు ఆయన ప్రకటించారు. 59 ఏళ్ల మాజీ బ్యాంకర్ ఇప్పుడు మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో స్థానంలో వినిపిస్తున్న మొదటిపేరు అని చెప్పుకోవాలి. 2008 నుంచి 2013వరకూ ఆయన బ్యాంక్ ఆఫ్ కెనడాకు గవర్నర్‌గా పనిచేసారు.ఆతర్వాత బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌కు 2020 వరకూ గవర్నర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. వచ్చే అక్టోబరునాటికి పార్టీని,ప్రభుత్వాన్ని కూడా ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం మార్క్ కార్నీకి ఉందని లిబరల్ పార్టీలో కూడా బలంగా వినిపిస్తోంది.ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేల్లో లిబరల్ పార్టీ కంటే కన్సర్వేటివ్ పార్టీకి20 పర్సంటేజి పాయింట్లుఎక్కువ వచ్చాయి. కెనడాలో ప్రస్తుతంలిబరల్‌పార్టీ ప్రభుత్వంపై వ్యతిరేకత అంతకంతకూ పెరుగుతున్నట్లు ఈసర్వే చెపుతోంది. దీనికితోడు అమెరికాకు అధ్యక్షుడుగా ఎన్నికైన రిపబ్లికన్ నేత డొనాల్డ్‌ట్రంప్ తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే కెనడా దిగుమతులపై 25 శాతం సుంకం వసూలు చేస్తాననిప్రకటించారు.లేని పక్షంలో కెనడా అమెరికాలో 51వ రాష్ట్రంగా విలీనంకావాలని ఆయనబహిరంగంగానే ప్రకటించారు. బ్రిటిష్‌వలసవాదులనుంచి శతాబ్దకాలంగా స్వాతంత్ర్యం పొంది అత్యున్నత



మార్క్ కార్నీ

దేశంగా భాసిల్లుతున్నకెనడా ప్రజలు ట్రంప్ వైఖరిని సుతరాము అంగీకరించడంలేదు. సరికదా సుంకాలను అడ్డుకోడానికి అత్యంత అనుభవం కలిగిన ఆర్థికవవేత్తలు ప్రధానిగా రావాలని బలంగా కోరుకుంటున్నారు. చెప్పుకోడానికి బయటి వ్యక్తి అయినా మార్క్‌కార్నీ అయితేనే ప్రస్తుత సమస్యలకు జవాబుదారీగా బాధ్యతగా పాలన కొనసాగిస్తారని అటు పార్టీనేతల్లోను, ఇటు ప్రజల్లోను బలంగా ఉంది. తాను రేసులో ఉన్నానని ప్రచారం ప్రారంభిస్తూనే కార్నీకెనడాలో యువత అందుబాటులో పక్కాఇంటిని కూడా పొందలేకపోతోందని,ఎక్కువమందికి వైద్యులు కూడా అందుబాటులోలేని దుస్థితి ఉందని వీటన్నింటినీ అధిగమించి కెనడా సార్వభౌమత్వాన్ని పరిరక్షిస్తానని చెపుతూ ఎన్నికల తెరపైకిదూసుకువచ్చారు.కాగా పోల్‌సర్వేలో ముందువరుసలో ఉన్నకన్సర్వేటివ్ పార్టీ నాయకుడు పియరీ పోలీవర్‌ను కూడా కార్నీవిమర్శించారు. ఆయనకున్న కన్సర్వేటివ్ భావాలు కెనడా అభివృద్ధి, సంక్షేమానికి పనికిరావంటూ కొట్టిపారేసారు. ఒకవేళ ఎన్నికలుఅంటూ జరిగి కన్సర్వేటివ్స్ అధికారంలోకి వస్తే పియరీ పోలివర్ ప్రధాని కాగలరన్న అంచనాలు కూడా ఉన్నాయి.కెనడాకు ప్రధానిగా పియరీ వస్తేకెనడా విధ్వంసానికి కారకుడవుతారని, ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందని ఆయన కన్సర్వేటివ్‌లపై ప్రజల్లో అపోహలు పెంచే ప్రయత్నం చేసి కార్నీ సఫలీకృతుడయ్యాడు.గత ప్రధాని ట్రూడో ప్రభుత్వం విధించిన కర్బనఉద్గార విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన పియరీ ట్రూడో తన ప్రచారంలో ట్రూడో విధేయుడికే మళ్లీ పట్టంకడతారా అంటూ కార్నీపై ప్రతి విమర్శలతో ముందుకు వస్తున్నాడు. అంతేకాకుండా కర్బన ఉద్గారాలపై సుంకం విధించాలన్న ట్రూడోకు మద్దతుపలికిన కార్నీని ఎన్నుకుంటే ప్రజలకు సుంకాల భారం తప్పదంటూ మరోవాదన తీసుకువచ్చాడు.ఇవన్నీ పక్కన పెడితే ఇప్పుడు మార్క్‌కార్నీ పార్టీచీఫ్ ప్రధానిగా వస్తేముందుగా ఎదుర్కొనాల్సింది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నే. ఆయన విధించే25శాతం సుంకాలను విజయ వంతంగా తిప్పికొట్టే ప్రణాళికలు, 51వ రాష్ట్రంగా అమెరికాలో విలీనం కావాలన్న ట్రంప్ కోరికలను అధిగమించి కెనడా స్వయం ప్రతిపత్తిని పరిరక్షించాల్సిన బాధ్యత కొత్త ప్రధానిదే. వీటితో పాటు వచ్చే అక్టోబరులో జరిగే ఎన్నికల్లో మళ్లీ లిబరల్‌పార్టీని అధికారంలోకి తెచ్చే బాధ్యత ఇప్పుడు ఎన్నుకునే కొత్త నేతపైనే ఉంది. కార్బన్‌ట్యాక్స్ కార్నీ అంటూ కన్సర్వేటివ్‌లు చేస్తున్న ప్రచారాన్ని అధిగమించి ఆర్థిక, పాలనా సంస్కరణలతో కెనడాను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకువస్తానని చెపుతున్న మెక్ కార్నీకే లిబరల్ పార్టీనేతలు ఓటువేస్తారా? లేక కన్సర్వే టివ్‌లకు ఎన్నికల్లో మళ్లీ పట్టం కడతారా అన్నది వచ్చే మార్చి నాటికి స్పష్టం అవుతుంది. సర్వేలను బట్టిచూస్తే మాజీ బ్యాంకర్‌కే పార్టీచీఫ్ రేసులో అగ్రతాంబూలం లభిస్తోంది. దీన్ని బట్టి చూస్తే ఒక మాజీ బ్యాంకర్ కెనడాకు అధిపతిగా వస్తున్నారని కెనడా ప్రజల్లో బలంగా నాటుకు పోయిందని చెప్పవచ్చు. ●

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలేవి?

డాక్టర్ నీలం సంపత్

పంచ భూతాలలో ఒకటైన భూమి మానవ మనుగడకు అవసరమైన సకల వనరులను దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతున్న రవాణా రంగానికి గుండెకాయలాంటి రోడ్డు రవాణా రంగం నేడు రహదారి ప్రమాదాల రూపంలో అన్నిరకాల రోడ్డు యూజర్లను పెను ప్రమాదాల విషవలయంలోకి నెట్టివేస్తూ ఏటా లక్షాఎనభైవేల మంది వారి ప్రాణాలను బలితీసుకోవడంతో పాటు ఐదులక్షల పై చిలుకు ప్రమాద బాధితులను క్షతగాత్రులుగా మారుస్తూ వారిని జీవన్మరణ పోరాటం చేసేలా మార్చడంతో పాటు వారి కుటుంబాలతో పాటు దేశఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న వైనంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ గతేడాది 23491 రోడ్డు ప్రమాదాలు జరిగి 6640 మంది ప్రాణాలు కోల్పోయిన వైనం ఆందోళన కలిగిస్తోంది. రోడ్లపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి?! దేశంలో ఒక వంద నలభై రెండు కోట్ల పై చిలుకు జనాభా, తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల ఎనభై లక్షల పైచిలుకు జనాభా రోజువారీ మౌలిక అవసరాలను తీర్చడంలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ రంగం ఆశించిన స్థాయిలో పని చేయని నేపథ్యంలో లక్షలూ, కోట్ల సంఖ్యలో వ్యక్తిగత వాహనాలు రోడ్లపైకి వస్తున్న నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో అన్నిరకాల రోడ్లపై రద్దీ విపరీతంగా పెరిగిపోతోంది. రోడ్లనిర్మాణంలో నాణ్యతా లోపాలు, రహదారులపై ఏర్పడిన బ్లైండ్ స్పాట్లు, బ్లాక్ స్పాట్లు,డ్రైవర్ల దుందుడుకు తనంతో నిర్లక్ష్యంతో మితిమీరిన వేగంతో నడపబడే వాహనాలు, మద్యం మత్తులో, నిద్రమత్తులో మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ డ్రైవర్లు వాహకలిగి వుండి వాటిని ప్రజలువినియోగించుకోవడానికి అనువైన పదార్థాలుగా ఉత్పత్తి చేయడంతో పాటు భౌగోళికంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల దైనందిన అవసరాలను తీర్చడానికి సదరు సరుకులను చేర్చడానికి అవసరమైన రవాణా సదుపాయాన్ని కలిగిస్తుండడం గమనార్హం. ఈ నేపథ్యంలో వాహనాలను నడుపుతుండడం ఫలితంగా దృష్టి మరలడం, పొగమంచుతో రోడ్లు సరిగ్గా కనపడకపోవడంతోపాటు డ్రైవింగ్ నైపుణ్యాలు లేని వారు డ్రైవింగ్ చేయడం మూలంగా ప్రమాదాలు జరుగుతున్న వైనం బహిరంగ రహస్యమే. వీటికి తోడు ఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్లపై తిరుగుతుండడం, రోడ్డు స్థితిగతులను తెలియజేసే సైన్ బోర్డులనూ, సూచికలనూ డ్రైవర్లతో సహా రోడ్డు యూజర్లందరికీ తెలియజేయకపోవడం, ఒకవేళ తెలియ జేసినా వాటిని అర్థంచేసుకునే శక్తి డ్రైవర్లకు లేకపోవడం ఫలితంగానే ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.దేశంలో అన్నిరకాల రహదారులపై పెరుగుతున్న వాహనాల సంఖ్య ఫలితంగా పెచ్చుమీరుతున్న రోడ్డు ప్రమాదాలను నివారణకు అవసరమైన అవగాహనను కలిగించడం కోసం 1989లో మొట్ట మొదటిసారి మోర్త్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డుభద్రత వారోత్సవం ప్రారంభమై నేడు 36వ జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాలకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వాలు ఆశించిన స్థాయిలోరోడ్డు ప్రమాదాలను అరికట్టలేకపోవడం శోచనీయం. నిన్న గాక మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశంలో సాక్షాత్తూ కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి సదస్సులలో మన దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల ఘటనలతో కలతచెందాల్సి వస్తుందని బాధను వ్యక్తం చేయడం దేశంలో రోడ్డు ప్రమాదాల తీవ్రతకు ఉదాహరణగా భావించక తప్పదు. ఈ నేపథ్యంలోఘోర రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి అవసరమైన చైతన్యాన్ని కలిగించడానికి మోర్త్ మార్గదర్శకాలకు అనుగుణంగాజనవరి 1, 2025 నుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఊరూరా వాడ వాడా ఎంతో సందడిగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. ఐతే మోర్త్ మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ ఆదేశాల ప్రకారం తయారుచేసిన రోజువారి కార్యక్రమాల నిర్వహణకోసం రాష్ట్ర,జిల్లాస్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు రవాణాశాఖ అధికార యంత్రాంగం చూపిస్తున్న చొరవ నిస్సందేహంగా అభినందనీయమే.ఐతే మోర్త్



మార్గదర్శకాల ప్రకారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ఎంతోకీలకమైన బాధ్యతను నెరవేర్చాల్సిన రహదారులు భవనాలశాఖ జిల్లాస్థాయి యంత్రాంగం పాత్ర కేవలం ప్రచార సామగ్రిలో భాగమైన బ్యానర్లూ, పోస్టర్లూ, ఫ్లెక్సీలు, కరపత్రాలకే పరిమితమోతున్న వైనం విచారకరమే. అంతేకాకుండ మాసోత్సవాలలో రోడ్డు భద్రత కమిటీలో మెంబర్లుగా కొనసాగాల్సిన యన్.జి.ఓ.ల ఉనికి ఎక్కడా కనపడడం లేదని చెప్పక తప్పదు. జిల్లా ఇక పోతే సదరు రోడ్డుభద్రత కమిటీలో ఓ సభ్యుడిగా కొనసాగు తున్న రవాణాశాఖ అధికారులుమాత్రం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ను విజయవంతం చేయడానికి అవసరమైన మొత్తం ఖర్చుల భారాన్ని తామే మోయాల్సి వస్తుండడం నిస్సందేహంగా వారికి ఇబ్బందిని కలిగించేదేనని పరిశీలకులనుకుంటున్నారు. ప్రభుత్వ పరంగా పైసా బడ్జెట్ రాదు. దానికితోడు రోడ్డు భద్రత స్టేక్ హోల్డర్లలో మరొకరైన పోలీసుశాఖ సైతం సదరు ఖర్చులను షేర్ చేసుకోవడం లేదు. కళాబృందాలకు భోజనాల సదుపాయాలు సైతం ఖర్చులను పెంచుతున్నాయి.మరోవైపు సదరు భద్రత మాసోత్సవాలలో మంత్రులు, బ్యూరోక్రట్ల లాంటి వి.ఐ.పిల తాకిడితో ఖర్చులు తడిసి మోపెడౌతుండడం గమనార్హం. అదిగాకుండా రవాణాశాఖ అధికారులు మాసోత్సవాల మూలంగా రోజువారీ శాఖాపరమైన విధులకు దూరంగా వుండాల్సి వస్తుండడంతో డ్రైవింగ్ లైసెన్సుల కోసం,వాహనాల రిజిస్ట్రేషన్ కోసం, ఫిట్నెస్ కోసం రవాణాశాఖ కార్యాలయాలకు వెళ్ళే ప్రజలు ఇబ్బందులకు గురికాక తప్పడం లేదనే భావన సర్వత్రవెల్లువెత్తుతోంది. గత పదిహేను రోజులుగా రాష్ట్రంలో ఓ వైపు భారీ ఎత్తున జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు కొనసాగుతున్నా మరోవైపు రాష్ట్ర రహదారులపై రోడ్డు ప్రమాదాలు మాత్రం ఆగడం లేదు. నల్గొండ సూర్యాపేట చివ్వెంలో, మహబూబ్ నగర్‌లో, కామారెడ్డిలో,ఆదిలాబాద్‌లో, బెల్లంపల్లిలో, మెదక్‌లో, మైలార్ దేవపల్లిలో, సంగారెడ్డిలతోపాటు నిన్నరాత్రి హైదరాబాద్ వరంగల్ హైవేలో భువనగిరి వద్ద మరో ఘోర రోడ్డు ప్రమాదంతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రమాదాల పరంపర కొనసాగుతూనే వుంది. వాహన చోదకులు అతివేగం, నిద్రమత్తులో, మద్యం మత్తులో వాహనాలను నడపడం, పొగ మంచుతో రహదారులపై వాహనాలు కనపడక ఒక దానితో మరొకటి ఢీకొట్టడం, డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్ల వినియోగం, డ్రైవనిర్లక్ష్యం, వాహనాల ఫిట్‌నెస్‌లో లోపాల మూలానలతో రహదారుల పై నిలిపి వేసిన ట్యాంకర్ల లాంటి భారీ వాహనాలను ఢీకొట్టడంతో పాటు హిట్ అండ్ రన్‌లాంటి ఘటన వాహన చోదకుల,ప్రయాణీకుల,పాదచారుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఐక్యరాజ్యసమితి నిర్దేశాలకు అనుగుణంగా మన దేశంలో, రాష్ట్రంలోనూ రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే ఎలాంటి బ్లైండ్ స్పాట్లు లేని పూర్తి భద్రతతో కూడిన రహదారుల నిర్మాణం జరపడంతో పాటు ఇదివరకే రహదారులపై వున్న బ్లైండ్‌స్పాట్లను తొలగించాలి. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాల కల్పనతో మెజారిటీ ప్రజలను ఆకర్షించడం ద్వారా ప్రయాణ అవసరాల కోసం వ్యక్తిగత వాహనాలను కొనుగోలుని నియంత్రించడం ద్వారా రహదారులపై రద్దీని తగ్గించాలి. ట్రాఫిక్ నియమాలను త్రికరణ శుద్ధిగా అమలుపరుస్తూ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై కఠినశిక్షలతోపాటు జరిమానాలను విధించాల్సిందే. ఐరాడ్, ఐరాస్టే లాంటి ప్రపంచ బ్యాంక్ ప్రాయోజిత పథకాలను అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాల డేటా బ్యాంకుని తయారుచేయాలి.ప్రమాద బాధితులకు తక్షణమే అత్యవసర వైద్య సేవలను అందించడానికవసరమైన గోల్డెన్ అవర్ పథకాన్ని మరింత ప్రచారం చేయాలి. గుడ్ సమారిటన్‌లకు ఇచ్చే బహుమతిని 5000 లనుండి 25000 లకు పెంచిన పెంపుకాగితాలకే పరిమితం కాకుండ కార్యాచరణలోకి తేవాలి.హైవేలు, ఎక్స్‌ప్రెస్ వేలలోనే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటికి చేరువలో మల్టీ స్పెషాలిటీ సదుపాయాలున్న హాస్పిటల్స్‌ని నెలకొల్పాలి. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ కోసం పెద్ద మొత్తంలో ఆర్థిక వనరులు అవసరమున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనల ద్వారావసూలు చేస్తున్న కోట్ల రూపాయల జరిమానాల నుండి కొంత మొత్తాన్ని కేటాయించి ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగించడానికి ఓ శాశ్వత నిధిని ఏర్పాటు చేయాలి. ●

# తొలిరోజునే ట్రంప్ 10 ఉత్తర్వులు!

## రేపు ప్రమాణ స్వీకారానికి భారీగా ఏర్పాట్లు

## 'టైటిల్-42'తో అక్రమ వలసదారులను వెనక్కి పంపే చర్యలు



**వాషింగ్టన్, జనవరి 18:** ప్రమాణస్వీకారంచేసిన మొదటిరోజునే అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పది కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకంచేయాలనినిర్ణయించారు. గతంలో ఒబామా కేర్స్‌నే టార్గెట్‌గా చేసుకున్న ట్రంప్ ఇపుడు మరికొన్ని కొత్త ఉత్తర్వులు జారీ చేసేందుకు నిర్ణయించుకున్నారు. వీటిలో ముఖ్యంగా వలసవిధానాలు కీలకంగా ఉన్నాయి అక్రమ వలసదారులను గుర్తించి సామూహిక అప్పగింత కార్యాచరణ ఉత్తర్వులపై సంతకం చేయనున్నారు. ఎలాంటి డాక్యుమెంట్లులేని వలసదారులకు ఈ స్కీం అమలవుతుంది. అమెరికా చరిత్రలోనే ముందెన్నడూ లేని విధంగా సామూహికంగా వెనక్కి పంపించే ఏర్పాట్లు చేస్తామని, క్రిమినల్స్ అమెరికాలో ఉండ కూడదన్న లక్ష్యమే కీలకమని ట్రంప్ వ్యాఖ్యలు చేసారు. ఆదేవిధంగా అమెరికాలో జన్మించిన విదేశీయులకు జన్మతహా వచ్చే పౌరసత్వాన్ని కూడా రద్దుచేస్తామని క్రటించారు. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ కింద ఎవరైనా సరే అమెరికాలో జన్మించినవారికి జన్మతహా పౌర సత్వం లభిస్తుంది. ఇపుడు ట్రంప్ చేస్తున్న చర్య లవల్ల న్యాయపరమైన చిక్కులు కూడా ఎదు రయ్యే ప్రమాదం ఉందని నిపుణుల అంచనా.

బైడెన్ పాలనలోని అన్ని వివిధవిధానాలను కూడా సమీక్షించి అవసరమైతే రద్దుచేస్తామని అందు కోసం తాను టైటిల్42ను వినియోగిస్తామని ఈచట్టప్రకారం తరచేగానే అక్రమ వలసదా రులను వెనక్కి పంపించేందుకు వీలుకలుగు తుందన్నారు. అలాగే ట్రంప్ ఓటమి సం దర్భంగా అమెరికా పార్లమెంట్ భవనం క్యాపిటల్ హిల్స్‌పై జరిగిన దాడి కేసులో నిందితులందరికీ క్షమాభిక్ష ప్రసాదిస్తామన్నారు. ఇప్పటికే ఆయన తన ఎన్నికల ప్రచారంలో పదేపదే ప్రస్తా వించారు. ఎన్నికయిన తర్వాత కూడా మరికొన్ని సార్లు చేసారు. జనవరి ఆరో తేదీ దాడుల్లో పాల్గొన్నవారికి క్షమాభిక్ష ప్రసాదించడం చట్టాలను అవమానించడమేనన్న విమర్శలు కూడా వచ్చాయి. తాను బాధ్యతలుచేపట్టిన వెం టనే రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తనకు బాగా తెలుసునని, అలాగే పుతిన్‌కూడా తెలుసని అన్నారు. ఇద్దరితోను మంచి సంబంధాలున్నాయని, అదే విధంగావారు కూడా తనను గౌరవిస్తారన్నారు. వారు బైడెన్‌ను గౌరవించరని ట్రంప్ ఛలోక్తులువేసారు. ఇక మెక్సికో కెనడాలనుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 25శాతం సుంకాలు వేస్తామని ప్రకటించారు. ఇలాంటి సుంకాలు అమెరికా ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తాయని చెపుతున్నారు. బైడెన్‌కు ఉన్న విద్యుత్ వాహనాల తప్పనిసరి విధానాన్ని రద్దుచేస్తామని అన్నారు. అమెరికాలో ఉన్న కార్లలో 2030 నాటికి 50శాతం కర్బన ఉద్గారాలు లేని కార్లుగా ఉండాలన్న లక్ష్యంతో బైడెన్ విద్యుత్ వాహనాల తప్పనిసరిచేసారు. అలాగే అమెరికాలో చమురు డ్రిల్లింగ్‌ను కూడా పెంచుతామని, దేశంలో చమురు ఉత్పత్తి ఇంధన వ్యయాన్ని తగ్గిస్తుందని ట్రంప్ చెపుతున్నారు. మహిళా క్రీడల్లో ట్రాన్స్ జెండర్ క్రీడాకారులకు నిషేధం విధించాలని నిర్ణ యించారు. ట్రాన్స్‌జెండర్లను పురుషులుగానే గుర్తించాలని మహిళా క్రీడల్లో పాల్గొనడాన్ని నిషేధిస్తామని అన్నారు. మహిళా క్రీడలనుంచి పురుషులను తాను బాధ్యతలుచేపట్టిన మొద టిరోజునుంచే నిషేధిస్తామన్నారు. అలాగే మేడిన్ అమెరికా ఆటో పరిశ్రమకు ప్రోత్సాహకాలి స్తామన్నారు. అమెరికా ఆటోరంగానికి జవస త్వాలు పెంపొందిస్తామని ట్రంప్ చెపుతున్నారు. తాను బాధ్యతలుచేపట్టిన మరుసటిరోజే వీటిపై సంతకంచేస్తానన్నారు.



## ఛత్తీస్‌గఢ్ దుర్గ్ రైల్వేస్టేషన్‌లో
# పట్టుబడిన సైఫ్ కేసు నిందితుడు

## దాడికేసులో ముంబయి పోలీసుల దర్యాప్తు ముమ్మరం

**ముంబయి, జనవరి 18:** బాలివుడ్‌నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై దాడికి దిగిన ఆగంతకుడిని పోలీ సులు గుర్తించారు. 31 ఏళ్ల ఆకాశ్‌కైలాశ్ కన్నో జియా అని పేరును సైతం వెల్లడించిన పోలీ సులు ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌రైల్వేస్టేషన్‌లో అదు పులోకి తీసుకున్నారు. రైల్వేరక్షక అధికారులు ముంబయి హౌరా జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్‌లో ఛత్తీస ఘర్‌కు పారిపోయి వచ్చాడని తెలిపారు. రాత్రి రెండు గంటలసమయంలో దుర్గ్ రైల్వేస్టేషన్‌కు రైలు వచ్చిందని, జనరల్ కంపార్టుమెంట్‌లో ఉన్న నిందితుడు స్టేషన్‌లో దిగిన వెంటనే అదుపులోకి తీసుకున్నామని ఆతడిని ప్రస్తుతం ఇంటరాగేషన్‌చేస్తున్నట్లు తెలిపారు. ముంబయి పోలీసులు నిందితుడి ఫోటో, రైలు నంబరు, లొకేషన్ వంటివి ఆర్పీఎఫ్‌కు పంపించడంతో వెంటనే పట్టుకున్నట్లు తేలింది. ప్రస్తుతం ఆర్‌పిఎఫ్ కస్టడీలో నిందితుడు ఉన్నట్లు పోలీ సులు ప్రకటించారు. విడియో కాల్‌ద్వారా ఆగం తకునితో ముంబయి పోలీసులు మాట్లాడారు. మయుంబయినుంచి ఒక పోలీస్ టీమ్ దుర్గ్‌కు వెళ్లింది. నిందితుడా కాదా అని నిర్ధారించి అను మానితుడిని ముంబయికి తీసుకువస్తామన్నారు. టికెట్‌లేకుండా నిందితుడు ప్రయాణించినట్లు తేలింది. ముందు నాగ్‌పూర్‌కు వెళుతున్నట్లు చెప్పాడని, ఆ తర్వాత బిలాస్‌పూర్‌కు పోతానని చెప్పినట్లు ఆర్‌పీఎఫ్ తెలిపింది. ఒకసారి బాంద్రా రైల్వేస్టేషన్‌లోకనిపించాడని, మరోసారి దాదం రైల్వేస్టేషన్‌లో సిసిటివిలకు చిక్కిన నిందితుడు ముంబయినుంచి పరారయ్యేందుకు యత్నిం చినట్లు గుర్తించారు. దీనితో ఆగంతకుడని ప్రశ్నిం చిన తర్వాత పోలీసులు ముంబయి పోలీస్‌కు అప్పగించేందుకు సిద్ధం చేసారు. అంతకు ముం దు వారిస్ ఆలీ సల్మాని అనే వడ్రంగిని అదుపు లోకి తీసుకున్నాడు. ఆగంతకుడిని పోలిన ఈతడిని ప్రశ్నించిన పోలీసులు ఆతడు కాదని నిర్ధారించుకున్నారు.

## సైఫ్‌పై పదేపదే ఆగంతకుడు కత్తితో దాడిచేసాడు

### బాంద్రాపోలీసులకు కరీనాకపూర్ వాంగ్మూలం



**ముంబయి, జనవరి 18:**తన బాంద్రా నివాసం లోకి చొరబడిన ఆగంతకుడు తన భర్త సైఫ్ ఆలీఖాన్‌ను పదేపదే పొడిచాడని సైఫ్ భార్య బాలివుడ్‌నటి కరీనాకపూర్‌ఖాన్ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. బాంద్రాపోలీసులు శని వారం కరీనా వాంగ్మూలాన్ని నమోదుచేసారు. ఆగంతకుడు కోపంతో ఊగిపోతూ కనిపించాడని, ఉద్రేకపూరితంగా ఉంటూ సైఫ్‌పై పదేపదే దాడి చేసాడని ముందు సైఫ్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లే లక్ష్యంతో మరేమీ పట్టించుకోలేదని ఆమె పోలీ సులకు తెలిపింది. మొత్తం అందరూ వస్తున్నట్లు పసిగట్టిన ఆగంతకుడు స్పాట్‌నుంచి పారిపో యాడని, ఎలాంటి విలువైన వస్తువులు కూడా తనవెంట తీసుకెళ్లలేదని ఆమె చెప్పారు. సైఫ్ తన పిల్లలు తైమూర్, జహంగీర్‌లను రక్షిం చేం దుకు ఆగంతకుడిని ప్రతిఘటించారని, జేహ్‌కు సమీపిస్తాడన్న ముందస్తు అంచనాతోనే సైఫ్ ప్రతిఘటించడంతో పదేపదే పొడిచాడని కరీనా వెల్లడించింది. ఈసంఘటన తర్వాత తన సోదరి కరిష్మా ఇంటికివెళ్లానని, సైఫ్‌నువెంటనే ఆసు పత్రికితరలించి శస్త్రచికిత్సలుచేసినట్లు తెలిపారు.



## ఒలింపిక్ బంగారు పతకం
## వేలంలో రూ.4.72 కోట్లు!

**వాషింగ్టన్, జనవరి 18:** అమెరికా గడ్డపై తొలి సారిగా సెయింట్ లూయి నగరంలో 1904లో జరిగిన ఒలింపిక్స్ క్రీడల బంగారుపతకం తాజా వేలంలో రూ.4.72 కోట్లు పలికినట్లు సంబం ధిత కంపెనీ వెల్లడించింది. ఈ పతకానికి ఓ వైపున ఒలింపియాడ్, 1904 అనే అక్షరాలతో పాటు విజేతగా నిలిచిన అథ్లెట్ పూలదండ పట్టుకొన్న బొమ్మ ఉంది. మరోవైపు పురాతన గ్రీకు పురాణాల్లోని విజయదేవత నైక్‌తో పాటు దేవతల రాజు అయిన జ్యూస్ బొమ్మను చిత్రిం చారు. 110 మీటర్ల హార్డిల్స్ పోటీల విజేత అయిన అమెరికన్ క్రీడాకారుడు ఫ్రెడ్ షుల్‌కు ఈ స్వర్ణపతకాన్ని ప్రదానం చేశారు. దీంతో పాటు ఇచ్చిన రిబ్బను, లెదర్ బాక్సు కూడా అలాగే ఉన్నాయి. వీటితోపాటు మరికొన్ని స్మారక వస్తువులను వేలం వేశారు. సెయింట్ లూయి ఒలింపిక్స్‌లోనే విజేతలకు తొలిసారిగా అచ్చమైన బంగారు పతకాలు ఇచ్చారు. నాటి క్రీడల్లో మొతనతం 96 బంగారు పతకాల్లో 78 మెడల్స్ అమెరికన్లే గెలుచుకున్నారు. 1932 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్, 1964 టోక్యో, 1998 నగానో, 2012 లండన్ ఒలింపిక్స్‌లలో గెలిచిన స్వర్ణరజత పతకానికి వేలంలో రూ.4.2 కోట్లు ధర పలికింది.

# కేజ్రీవాల్ కాన్వాయ్‌పై రాళ్లదాడి..



**న్యూఢిల్లీ, జనవరి 18:** ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రయాణిస్తున్న కారుపై రాళ్లుపడటంతో బిజెపి దాడులు చేయిస్తోందంటూ ఆప్ కేడర్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. నగరంలో వచ్చే నెలలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న కేజ్రీవాల్‌ను అడ్డుకోలేక బిజెపి ఈ విధంగా కుట్రలుచేస్తోందని ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. బిజెపికి చెందిన పర్వేశ్ వర్మ న్యూఢిల్లీ నియోజకవర్గంలో కేజ్రీవాల్‌పై పోటీలో ఉన్న సంగతి తెలిసిందే. బిజెపి కార్యకర్త ఒకరు మాజీ సీఎం కారును ఢీకొట్టారన్న ఆరోపణలు కూడా వెలువడ్డాయి. ఓటమి భయం బిజెపిని పట్టుకుని పీడిస్తోందని అందుకే తమ అధినేతపై ఇలా దాడులు చేస్తోందంటూ ఆప్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడయిన పర్వేశ్‌వర్మ మద్దతుదారులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని, ప్రచారంనుంచి తమ నాయకుడిని తప్పించే లక్ష్యంతోనే ఈ కుట్రలు చేస్తున్నారని, ఢిల్లీప్రజలు తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. బిజెపి అభ్యర్థి గూండాలే ఈపనులకు పాల్పడ్డారని ఆరోపించారు. కేజ్రీవాల్ కారుపై దాడి జరిగిన ఘటనను మాజీ డిప్యూటి సిఎం మనిశ్‌సిసోడియా తీవ్రంగా ఖండించారు. కేజ్రీవాల్‌చేసిన కృషికి ధీటుగా పోటీచేసే ధైర్యం లేకనే ఈ చర్యలకు పాల్ప డుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో ఓటర్లు సరైన గుణపాఠం చెపుతారన్నారు. ఒక నల్లటి ఎస్‌యువి కారుకు ఓపక్క సెక్యూరిటీ ఉంటే మరోవైపు కొందరు నిరసనకారులు వెంటపడుతున్నట్లు విడియోలు వైరల్ అయ్యాయి. ఒక పెద్దరాయి కారు రూఫ్‌ను తాకడం కూడా కనిపించింది. అయితే బిజెపి అభ్యర్థి పర్వేష్ వర్మ కేజ్రీవాల్ తెంపరితనంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కారు దూసు కుని పోవడంతో మా బిజెపి కార్యకర్త కాలు దెబ్బతిన్నదని ఆతని ఆరోగ్యం క్షీణిస్తోందని చికిత్స పొందుతునన లేడీ హార్డింగ్ వైద్యకళాశాల ఆసుపత్రికి ఇపుడు వెళుతున్నానని, కేజ్రీవాల్ చర్యలు సిగ్గుచేటని వర్మ ప్రత్యారోపణలుచేసారు. అంతకుముందురోజే అరవింద్ కేజ్రీవాల్‌పై ఖలిస్తానీ సానుకూల వాదులు దాడులకు కుట్రలు చేస్తున్నారని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ హెచ్చరికలపై కేజ్రీవాల్ స్పందిస్తూ ఆదేవుడే తనను కాపాడతాడని అన్నారు. దేవుడు శాసిం చినంతకాలం తాను జీవించే ఉంటానన్నారు.

## తాము మళ్లీ అధికారంలోకి వస్తే అద్దె ఇళ్లలో ఉండేవారికి ఉచిత విద్యుత్, నీరు: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, జనవరి 18:** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార ఆమ్ ఆద్మీ ఢిల్లీ ప్రజలకు వరుస సంక్షేమ పథకాలను ప్రకటి స్తోంది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తాజాగా మరో హామీని ప్రకటించారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే దేశ రాజధానిలోని అద్దె ఇళ్లల్లో నివసించే వారికి ఉచిత విద్యుత్, నీరు అందిస్తామని పేర్కొన్నారు. పూర్వాంచల్‌కు చెందిన అనేక మంది కౌలు దారులకు సైతం ఉచిత విద్యుత్, నీటి సౌక ర్యాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తాము ఉచిత పాఠశాలలు, ఆసుపత్రుల నుంచి ప్రయో జనం పొందుతున్నామని, కానీ ఉచిత విద్యుత్, నీరు వంటి పథకాలకు దూరంగా ఉంటున్నామని అద్దె ఇళ్లల్లో నివసించేవారు పేర్కొంటున్నారని కేజ్రీవాల్ అన్నారు. అందుకే వారి సమస్యను పరిష్కరించి వారికి ప్రయోజనం కలిగించేలా చర్యలు తీసుకోవడానికి తమ పార్టీ కృషి చేస్తోం దని తెలిపారు. ఉచితాలకు దూరంగా ఉండే బిజెపి సైతం సంకల్ప పత్రా పార్ట్ 1 పేరుతో విడుదల చేసిన పార్టీ మేనిఫెస్టో గర్భిణులకు రూ.21వేల ఆర్థిక సాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై రూ.500లకే ఎల్పీజి సిలిండర్లు, మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ.2500 ఆర్థికసాయం వంటి హామీలను ప్రకటించింది. నేడు ఢిల్లీలో విలేకరులతో జరిగిన సమావేశంలో అన్‌బ్రేకబుల్ అనే డాక్యుమెంటరీని ఆప్ ప్రదర్శించడంపై వివా దం చెలరేగింది. ఈ డాక్యుమెంటరీ ప్రదర్శిం చడానికి ఆప్ నేతలు తమ అనుమతి తీసుకో లేదని పేర్కొంటూ పోలీసులు ప్రసారాన్ని నిలిపి వేశారు. దీనిపై కేజ్రీవాల్ స్పందిస్తూ ఎన్నికలను ఉద్దేశించి ఈ డాక్యుమెంటరీ ప్రసారం చేయ లేదని స్క్రీనింగ్ ప్రదేశంలో ఎన్నికల జెండా, ప్రచారం వంటివేమీ నిర్వహించలేద న్నారు. బిజెపి చేస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన, చట్ట వ్యతిరేక చర్యలను బహిర్గతం చేస్తున్నామనే భయంతో ఆ పార్టీ ఈ విధమైన చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు.

## ఫ్యాన్‌కు ఉరివేసుకుని మరో విద్యార్థి ఆత్మహత్య

### నాలుగురోజుల్లో జెఇఇ పరీక్ష

**జైపూర్, జనవరి 18:** జెఇఇ పరీక్షలకు శిక్షణ పొందుతున్న రాజస్థాన్‌లోని బుండి ప్రాంత విద్యార్థి ఒకరు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ధృవీకరించారు. జవహర్‌నగర్‌పోలీస్ స్టేషన్‌పరిధిలోని కోటా ప్రాంతంలో తన తాత ఇంట్లోనే ఈ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరోవైపు జెఇఇ పరీక్షలకు కేవలం నాలుగు రోజులే ఉంది. మృతుడిని మనన్‌శర్మగా గుర్తిం చారు. 12వ తరగతి చదువుతూనే జెఇఇకి శిక్షణ కోసం కోటకు వచ్చి తన తాతగారింట్లో ఉంటు న్నాడు. ఉదయంపూట మనన్‌కు ఫోన్‌చేస్తే స్పం దించలేదని, ఆ తర్వాత ఆతడి సోదరుడు పక్కనే గదిలో నిద్రిస్తుండగా ఆతడికి ఫోన్‌చేసారు. ఆతడు లేచి మనన్ ఉంటున్న గదిలోకి వెళ్లి చూడగా ఇంట్లో ఉరివేసుకుని వేలాడుతున్న మనన్‌ను చూసినట్లు పోలీసులు తెలిపారు. ఎఎస్‌ఐ జవహర్‌సింగ్ మాట్లాడుతూ 17 ఏళ్ల ఇంటర్‌విద్యార్థి బుండిజిల్లాలోని ఇందర్ ఘర్ ప్రాంతానికి చెందినవాడన్నారు. మనన్ కుటుం బం ఆతడికి పోస్టుమార్టం చేయడానికి నిరా కరించారు. అయితే ఆతని మేనమామ మహా వీర్‌జైన్ మాత్రం తల్లితండ్రుల అంగీకారంతో కళ్లను దానం చేసారు. మూడేళ్లనుంచి కోటలోనే చదువుతున్నాడని, అత్యంత తెలివైన వాడని మేనమామ జైన్ చెప్పారు. తల్లితండ్రులకు మనన్ ఒక్కడే కుమారుడని, మనన్ తండ్రి మనిష్‌జైన్ వ్యాపారి అని పోలీసులు తెలిపారు. మనన్ ఆత్మహత్యకు గలకారణాలు మాత్రం తెలి యరాలేదు. ఈనెలలోనే రాజస్థాన్‌లోని కోటకు సంబంధించినంతవరకూ నాలుగో ఆత్మహత్యగా పోలీసులు చెపుతున్నారు. ఈనెల 8వతేదీ విజ్ఞాన్‌నగర్ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో 19ఏళ్ల అభిషేక్‌లోధా మధ్యప్రదేశ్‌లోని గుణనుంచి వచ్చి కోచింగ్‌కు వెళుతున్నాడు. ఫ్యాన్‌కు ఉరివేసుకని చనిపోయాడు. ఈనెల ఏడో తేదీ నీరజ్‌జాట్ అనే విద్యార్థి హర్యానాలోని మహేందర్‌ఘర్ నుంచి వచ్చి చదువుకుంటున్నాడు. ఆతడు కూడా హాస్టల్‌రూంలో ఫ్యాన్‌కు ఉరివేసుకని చనిపో యాడు. రెండేళ్లుగా ఆతడు కోటలోనే ఉంటూ చదువుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.


# ఆర్జీకర్ కేసులో సంజయ్‌రాయ్ దోషి

### మీకు శిక్ష పడాల్సిందే: న్యాయమూర్తి
### సోమవారం శిక్షలు నిర్ధారిస్తాం
### కన్నీటిపర్యంతం అయిన బాధితురాలి తండ్రి



**కోల్‌కత్తా, జనవరి 18:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలి హత్యాచారంకేసులో తీర్పు వెలువడింది. కేసులో మొత్తం 160 పేజీలతో కూడిన తీర్పుకాపీని కూడా న్యాయమూర్తి రూపొందించారు. జడ్జి తీర్పు చదువుతుంటే దోషి సంజయ్ మరోవైపు బాధితురాలి తండ్రి,బంధువుల కన్నీటి రోద నలతో కోర్టుహాలు మారుమోగింది. నిందితుడు సివిక్ పోలీస్ వలంటీర్ సంజయ్‌రాయ్‌ను దోషిగా న్యాయమూర్తి నిర్ధారించారు. ఆయన సీటులో ఆసీనులవుతూనే సంజయ్‌వైపు చూసి మీకు శిక్ష పడాల్సిందేనని వ్యాఖ్యలుచేసారు. అయితే తాను ఈపనిచేయలేదని, ఈ కేసులో నన్ను ఇరికించారని, తప్పుచేసినవాళ్లను ఎం దుకు వదిలేస్తున్నారని, ఏతప్పుచేయని నన్ను ఎందుకు శిక్షిస్తున్నారని గట్టిగా రోదించాడు. ఆ సమయంలోనే జడ్జి అనిర్‌బన్ దాస్ జోక్యం చేసుకుని నువ్వేమైనా మాట్లాడదలుచుకుంటే సోమ వారం శిక్ష ఖరారుచేసే సమయంలో అవకాశం ఇస్తామని అన్నారు. దీనితోసంజయ్ మౌనం వహించాడు. కోల్‌కత్తాలోని రాధా గోవిందకర్ ఆసుపత్రిలోని సెమినార్ హాలులో గత ఏడాది ఆగస్టు ఏడోతేదీ ఒక పిజి వైద్య విద్యార్థిని అర్ధనగ్నంగా విగతజీవిగా కనిపిం చింది. వైద్యసిబ్బంది దేశవ్యాప్తనిరసనలకు దారితీసింది. మూడురోజుల తర్వాత సంజయ్ రాయ్ అనే సివిక్ పోలీస్ వాలంటీర్‌ను పోలీ సులు అరెస్టుచేసారు.తర్వాత ఈకేసు సిబిఐకి బదలాయించడంతో సిబిఐ సంజయ్‌రాయ్ మా త్రమే దోషి అని తేల్చి అభియోగపత్రాన్ని దాఖ లుచేసింది. అయితే సాక్ష్యాలు తారుమారు చేసేం దుకు ప్రయత్నించారన్న అభియోగాలు కళా శాలప్రిన్సిపల్ సందీప్‌ఘోష్, కళాశాల ఆవ రణ లోని తాలా పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ అభి జిత్ మోండల్‌ను కూడా సిబిఐ అరెస్టు చేసింది. అయితేవారికి తర్వాత న్యాయస్థానంలో బెయిల్ లభించింది. బిఎన్‌ఎస్ సెక్షన్ 64,66,103(1) కింద అత్యాచారం హత్య నేరాలకింద సంజయ్ రాయ్‌ను దోషిగా ప్రకటించింది.దీనితో మరణశిక్ష లేదా జీవితఖైదుకానీ పడే అవకాశాలున్నాయి.

## మోహన్ భగవత్ వ్యాఖ్యలను ఖండించిన రాహుల్ గాంధీ



**పాట్నా, జనవరి 18:** దేశ స్వాతంత్ర్యం విష యంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహు ల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన సంవిధాన్ సురక్ష సమ్మేళన్ కార్య క్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తు న్నాయి. మైనారిటీ, దళితులు రాజకీయా ల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ, వారికి ఎలాంటి అధికారాలు ఉండటం లేదు. ఆర్‌ఎస్ ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపు తున్నాయి. దేశ సంపద కొందరు పారి శ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లా డుతుంది అని రాహుల్ పేర్కొన్నారు. దేశవ్యా ప్తంగా కులగణన ఖచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని రాహుల్ అన్నారు. కాగా ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మో హన్ భగవత్ స్వాతంత్ర్యం విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్టాపన రోజునే భారత్ నిజమైన స్వాతం త్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామ మందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించ డానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను మేలు కొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠా పన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటు చేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మోహన్ భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమ ర్శించారు.

## అమెరికన్లకు 'ట్రంప్ సుంకాలు, పన్నుల దెబ్బ' అనివార్యం

### కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ



**ఒట్టావా, జనవరి 18:** భరించలేని స్థాయిలో టారి ఫ్‌లు విధిస్తానని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదరిస్తున్న నేపథ్యంలో కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ స్పందించారు. ట్రంప్ సుంకాలు పెంచితే అమెరికన్లకు కూడా 'ట్రంప్ సుంకాలు, పన్నుల దెబ్బ' తప్పదంటూ హెచ్చరించారు. ఈ మేరకు విలేకరుల సమా వేశంలో ఆమె వ్యాఖ్యానించారు. అమెరికా, కెనడాల మధ్య దశాబ్దాల కాలంలో ఇదే అతిపెద్ద వాణిజ్య యుద్ధమని మెలానీ పేర్కొన్నారు. ఏ వాణిజ్యంలోనైనా కఠినమైన ప్రతిస్పందన తప్పకుండా ఉంటుందని ఆమె ప్రతిజ్ఞ చేశారు. ట్రంప్ తన హెచ్చరికలు అమలుచేస్తే ఎదుర్కొనేందుకు కెనడా సిద్ధంగా ఉందన్నారు. ఆ చర్య తమ వినియోగదారులు, కెనడా ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఇటీవల కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. వలసలు, డ్రగ్స్ అక్రమరవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయలేకపోతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు చురకలంటించారు. ట్రంప్ హెచ్చరికలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కెనడా ఇప్పటికే స్పష్టం చేసింది. మరోవైపు ట్రూడో తన ప్రధాని పదవితోపాటు లిబరల్ పార్టీ నాయకత్వం బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ఇటీవల ప్రకటించారు. తన వారసుడిని పార్టీ ఎంపిక చేసే వరకు ప్రధాని పదవిలో కొనసాగుతానని స్పష్టీకరించారు.

## ఒహాయో నుంచి గవర్నర్ రేసులో వివేక్ రామస్వామి!



**వాషింగ్టన్, జనవరి 18:** భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి తన సొంత రాష్ట్రం ఒహాయో నుంచి గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేస్తారని అమెరికాకు చెందిన పలు వార్తా సం స్థలు వెల్లడిస్తున్నాయి. ఈ పోటీ గురించి రామ స్వామి త్వరలో ప్రకటన విడుదల చేయనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం డొనాల్డ్ ట్రంప్ రూపొందించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డిఒజిఇ)కు వివేక్, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్ సంయుక్త సారథులుగా వ్యవహరిస్తున్న విషయం తెలి సిందే. వృథా ఖర్చులను తగ్గించడం, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా డోజ్ పని చేస్తోంది. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొనే 2026 జూలై 4వ తేదీలోపు డోజ్ లక్ష్యాన్ని పూర్తి చేసి, గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి వివేక్ సమా యత్తమవుతున్నట్లు సమాచారం. ఒహైయో గవర్నర్ ఎన్నికలు నవంబరు 2026లో జర గనున్నాయి. ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా అవ కాశం కోసం రామస్వామి తీవ్రంగా ప్రయత్నించి విఫలమయ్యారు.తర్వాత రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. 38 యేళ్ల ఈ బయోటెక్ పారిశ్రా మికవేత్త నిస్సంకోచంగా మాట్లాడతారనే పేరుంది. ట్రంప్ తరఫున ఇంటర్వ్యూల్లో వాదనలు వినిపించారు. రామస్వామి పనితీరును గమనించి డొనాల్డ్.. పెన్సిల్వేనియాలో జరిగిన సభలో ఆయనను తన కార్యవర్గంలోకి తీసు కొంటానని ప్రకటించారు. మొదట ఆయనకు విదేశాంగశాఖ బాధ్యతలు అప్పగించనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ట్రంప్ ప్రచార బృం దంలో కీలక భూమిక వహించిన మార్కో రూబి యోకు ఆశాఖ దక్కే అవకాశం ఉన్నట్లు సంబం ధిత వర్గాలు వెల్లడించాయి.

వివేక్ రామస్వామి ఒహారియోలో 1985 ఆగస్టు 9న జన్మించారు. ఆయన వయస్సు 37 సం వత్సరాలు. కేరళకు చెందిన ఆయన తల్లిదం డ్రులు అమెరికాకు వలస వచ్చారు. ఆయన సోషల్ మీడియాలో తనను తాను క్యాపిటలిస్ట్, సిటిజెన్‌గా అభివర్ణించుకుంటారు. హార్వర్డ్ నుంచి బయోలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశా రు. యేల్ లా స్కూల్‌లో ఉన్నతవిద్యను పూర్తి చేశారు. విద్యాభ్యాసం తర్వాత సొంతంగా బయోటెక్ సంస్థ(రాయివంట్ సైన్సెస్)ను స్థాపించారు.

# మృత్యువు నుంచి త్రుటిలో తప్పించుకున్నాం

## బంగ్లాదేశ్ మాజీ పిఎం షేక్ హసీనా



**ఢాకా, జనవరి 18:** అనూహ్యంగా పదవిని కోల్పో యిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో షేక్ హసీనా కీలక విష యాలు వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పుడు తనపై జరిగిన హత్యాయత్నాల గురించి ఆమె తెలిపారు. గతేడాది ఆగస్టులో అవామీ లీగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మంగా మారడంతో దాదాపు 600 మందికిపైగా మరణించారు. దాంతో ప్రధానిగా ఉన్న షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే తనపై హత్యాయత్నం జరిగిందని హసీనా పేర్కొన్నారు. ఆ సమ యంలో తాను, తన సోదరి రెహానా 20-25 నిమిషాల వ్యవధిలో చావు నుంచి తప్పిం చుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత భారత్‌కు చేరుకున్నామన్నారు. అవామీ లీగ్ పార్టీ ఫేస్‌బుక్ ఖాతాలో ఆడియో సందేశంలో ఆమె ఈ మేరకు వ్యాఖ్యానించారు.

గతంలోనూ పలుసార్లు తనపై జరిగిన హత్యా యత్నాల గురించి హసీనా వెల్లడించారు. '2000 యేడాదిలో కోటలీపర బాంబు దాడి నుంచి బయటపడ్డాను. 2004 ఆగస్టులోనూ ప్రాణాపాయస్థితిలోంచి బయటపడ్డా. మరోసారి 2024 ఆగస్టు 5న చావు నుంచి తప్పించు కోగలిగాను. లేకపోతే ఈపాటికే ప్రాణాలు కోల్పోయిఉండేదాన్ని'అని హసీనా పేర్కొ న్నారు. 'నేను ప్రాణాలతో ఉన్నప్పటికీ.. నా దేశంలో, నా ఇంట్లో ఉండే అవకాశం లేకుండా పోయింది' అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు.

2000 యేడాదిలో గోపాల్‌గంజ్ జిల్లాలోని కోటలీపరలో ఎన్నికల ర్యాలీకి వెళ్లిన హసీనాపై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. 'హర్కతుల్ జీహాద్ బంగ్లాదేశ్'కు చెందిన ఉగ్రవాదులు బాం బులు పెట్టి ఆమెను హతమార్చాలని చూశారు. పక్కా సమాచారంతో బాంబు నిర్వీర్య బృందాలు వాటిని తొలగించడంతో దాడి నుంచి హసీనా బయటపడ్డారు. 2004 ఆగస్టులో ఉగ్రవాద వ్యతిరేక ర్యాలీలో దాడి జరిగింది. ఇందులో 24 మంది మృతి చెందగా, 500 మంది గాయ పడ్డారు. ఈదాడిలో హసీనాకు సైతం గాయాల య్యాయి.

పదహారేళ్లుగా కొనసాగుతున్న షేక్ హసీనా ప్రభుత్వం గతేడాది ఆగస్టులో జరిగిన ఉద్యమం కారణంగా పడిపోయింది. దీంతో పదవీచ్యుతు రాలైన ఆమె స్వదేశాన్ని వీడి భారత్‌కు వచ్చి ఓ రహస్య ప్రాంతంలో నివసిస్తున్నారు. ఆ తర్వాత స్వదేశంలో ఆమెపై అనేక కేసులు నమోద య్యాయి.అరెస్టు వారెంట్లు కూడా జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే హసీనాను తమకు అప్పగించాలంటూ గత డిసెంబరులో బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం భారత ప్రభుత్వానికి ఒక దౌత్య సందేశం పంపింది. అయితే, 'ఈ వ్యవ హారంపై తాము వ్యాఖ్యానించాల్సిందేమీ లేదు' అని భారత విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అప్పట్లో ప్రకటించారు. ఈ క్రమంలోనే ఆమె పాస్‌పోర్టును బంగ్లా ప్రభుత్వం రద్దు చేసింది.

# జెఇఇ మెయిన్ ఫేజ్-1 అడ్మిట్‌కార్డులు విడుదల

### 22 నుంచి 30 వరకు ఫేజ్-1 పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** దేశంలోని ట్రిపుల్ ఐటీ, ఎన్ఐటీల్లో బిటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ)-2025 మెయిన్ ఫేజ్-1 పరీక్షలకు సంబంధించిన అడ్మిట్‌కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) జారీ చేసింది. ఈ నెల 22, 23, 24 తేదీల్లో జరిగే పేపర్-1 పరీక్షలకు సంబంధించిన అడ్మిట్‌కార్డులను రిలీజ్ చేసినట్టు ఎన్‌టీఏ శనివారం ప్రకటించింది. అయితే ఫేజ్-1 పరీక్షలు ఈ నెల 22, 23, 24 తేదీలోపాటు 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను త్వరలోనే జారీ చేయనున్నట్టు ఎన్‌టీఏ ప్రకటించింది.

## ముగిసిన టెట్-2.. పేపర్-1 పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత కోసం నిర్వహించే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)2024-2కి సంబంధించిన పేపర్-1 పరీక్షలు శనివారంతో ముగిశాయి. రేపటి(సోమవారం)తో పేపర్-2 పరీక్షలు కూడా ముగియనున్నాయి. దీంతో ఈ నెల 2 నుంచి ఆన్‌లైన్ విధానంలో ప్రారంభమైన టెట్-2 పరీక్షలు మొత్తం ముగియనున్నాయి. 23 జిల్లాలకి సంబంధించిన టెట్ పేపర్-1 పరీక్షలు శుక్రవారంతో ముగియగా.. శనివారం మిగిలిన 10 జిల్లాల అభ్యర్థులకు పేపర్-1 పరీక్షను నిర్వహించారు.ఇక మిగిలిఉన్న పేపర్-2 పరీక్షలు నేడు(ఆదివారం) రేపు (సోమవారం)తో ముగియనున్నాయి. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాల్లో 92 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఈ నెల 20 వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. మొత్తం 10 రోజులపాటు 20 సెషన్‌లలో పరీక్షలను పూర్తి చేయనున్నారు.

## నాగోబా జాతర కోసం మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో నిర్వహించనున్న నాగోబా జాతరకు, నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో చేపట్టనున్న వసంత పంచమి ఉత్సవాలకు రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖను దేవాదాయ శాఖ ఆహ్వానించింది. ఈ మేరకు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, బాసర ఆలయ ఇంఛార్జి కార్య నిర్వహణాధికారి ఎన్.నవీన్ కుమార్, సహాయ కార్యనిర్వ హణాధి కారి ఆర్.సుదర్శన్, వేదపండితులు మంత్రి సురేఖను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నాగోబా జాతర, వసంత పంచమి ఉత్సవ ఆహ్వానపత్రికను మంత్రికి అందించి, వేడుకలకు ఆహ్వానించారు. 28 నుంచి 31 వరకు నాగోబా జాతరను, ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు వసంత పంచమి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ మంత్రి సురేఖకి తెలిపారు.

# సినిమా వేషం ముసుగులో మహిళపై లైంగిక దాడి

### బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

**హైదరాబాద్ (పంజగుట్ట), జనవరి 18, ప్రభాతవార్త:** సినిమా ఛాన్స్ ఇప్పిస్తానని నమ్మించి ఓ మహిళపై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రకు చెందిన ఓ మహిళ భర్తతో విడిపోయి మణికొండలో పని కోసం వచ్చింది. 15 రోజుల క్రితం అమీర్‌పేటలోని ఓ హాస్టల్‌లో చేరింది. సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్‌గా ప్రయత్నించేందుకు కృష్ణానగర్‌లో తెలిసిన వారితో వాకబు చేసింది. ఈ క్రమంలో డైరక్షన్ విభాగంలో పనిచేస్తున్న కాటేకొండ రాజుతో పరిచయం ఏర్పడింది. మూడురోజుల క్రితం ఆడిషన్స్ ఉన్నాయంటూ కృష్ణానగర్‌లోని ఓ హోటల్‌కు ఆమెను రాజు పిలిపించాడు. మొదటగా ఫొటో షూట్‌చేసి మరుసటిరోజు రావాలని చెప్పాడు. మరుసటి రోజు వెళ్లగా మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు లైంగిక దాడికి పాల్పడ్డాడు. వెంటనే బాధిత మహిళ జూబ్లీహిల్స్ పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# మండలి ఎన్నికల్లో అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇవ్వాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, జనవరి 18,ప్రభాతవార్త:** మార్చ్‌లో జరగబోయే శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వాల్సిందేనని, టిక్కెట్లు ఇవ్వకపోతే ఆ రాజకీయ పార్టీలకు పతనం తప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇతర బీసీ సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. అధికారం లేనప్పుడు అధికారంలోకి రావడానికి గెలుపు గుర్రాల పేరుతో అగ్రకులాలకే టికెట్ లు ఇచ్చిన రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు కూడా అగ్రకులాలకి టికెట్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్నది రాహుల్ కాంగ్రెస్? రెడ్డి కాంగ్రెసా అనేది తెలియడం లేదని రాహుల్ కాంగ్రెస్ అయితే బీసీలకు టికెట్ ఇవ్వాలని, రెడ్డి కాంగ్రెస్ అయితే రెడ్లకే టికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూదాని సదానందం, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కడారి వెంకటేష్ గౌడ్, బీసీ మహిళా సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు సిద్ధాంతం శ్యామల, బీసీ నాయకులు గుంటి మహేష్, ఇంద్రం రజక తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ ఇచ్చి అన్నను చంపిన తమ్ముడు

**శివ్వంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** సొంత అన్నకు తమ్ముడు కరెంట్ షాక్‌పెట్టి ప్రాణాలు తీసిన ఘటన శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తూప్రాన్ సిఐ రంగకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నను తండాకు చెందిన తేజావత్ చందర్‌కు శంకర్ (28), గోపాల్ (22) కుమారులు. చిన్నకొడుకు గోపాల్ ఇటీవలే ఓ దొంగతనం కేసులో జైలు కెళ్లి వచ్చాడు. అన్నదమ్ముల మధ్య గతంలో జరిగిన గొడవలను మనసులో పెట్టుకొని తమ్ముడు గోపాల్ అన్న శంకర్‌ను చంపాలని ప్లాన్ వేసుకున్నాడని అన్నారు. శనివారం రాత్రి ఇంటిలో అన్నదమ్ములు ఒకే గదిలో పడుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు తమ్ముడు గోపాల్ లేచి అన్న శంకర్ కాలికి, చేతులకు విద్యుత్ వైర్లుకట్టి స్విచ్ బోర్డులో పెట్టడంతో షాక్ తగిలి నిద్రలోనే శంకర్ మృతి చెందాడు. అయితే శంకర్ వేసిన అరుపులు కేకలకు పక్కగదిలో ఉన్న తండ్రి చందర్ వచ్చేసరికి గది తలుపులు పెట్టి ఉన్నాయి. తండ్రి పిలవగానే తలుపులు తీసిన గోపాల్ తండ్రిని నెట్టేసి పరారయ్యారు. తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి తండ్రి చందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తూప్రాన్ సీఐ రంగకృష్ణ తెలిపారు.



శంకర్ (ఫైల్)

# ప్రతి పైసా నిరుపేదలకే ఖర్చు చేస్తోన్న సర్కారు



రంగనాయకసాగర్ నుంచి నీటిని విడుదల చేస్తున్న మంత్రి కొండా సురేఖ

### జిల్లా ప్రజల ఆదరణ చాలా బాగుంది

### మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ నుంచి నీటిని విడుదల చేసిన మంత్రి కొండా సురేఖ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి / సిద్దిపేట అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త :** హేమా హేమీల జిల్లాకు ఇంచార్జి మంత్రిగా సిఎం నియమించిన సమయంలో కంగారు పడ్డానని.. కానీ జిల్లా ప్రజల నుంచి వస్తున్నా ఆదరణ చాలా బాగుందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సిద్దిపేట జిల్లా అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లిలో శనివారం సీసీ రోడ్డుతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకవచ్చిన ప్రజలకు కృతజ్ఞతగా అభివృద్ధి కార్యక్రమాలు అన్ని నియోజకవర్గాలలో పార్టీలకు అతీతంగా చేపట్టడం జరుగుతుంద న్నారు. ఇందిరమ్మ స్ఫూర్తిగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. సర్కారు ప్రతి పైసాను నిరుపేదలకు అందిం చడంలో భాగంగానే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. త్వరలోనే రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందించడం జరుగుతుందన్నారు. సర్కారు ఏర్పడిన యేడాదిలోపే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. రూ. కోటి 10 లక్షలతో ఎన్సాన్‌పల్లిలో అభివృద్ధి పనులు చేపట్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓ సదానందం, పార్టీ నాయకులు ఎం.డి.ఇమామ్(అత్తు), బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మీ, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ నుంచి నీటిని విడుదల : మంత్రి కొండా సురేఖ**

తొగుట మండల పరిధిలోని మల్లన్నసాగర్ నుంచి శనివారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ నీటిని విడుదల చేశారు. 500 క్యూసెక్‌ల నీటిని విడుదల చేసి 72 చెరువు, కుంటలు నింపి సాగు, తాగు నీటికి ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. ఇప్పటికే మల్లన్నసాగర్‌లో 18 టిఎంసిలు నీరు నిల్వ ఉందన్నారు. అలాగే చిన్నకోడూరు మండల పరిధిలోని రంగనాయకసాగర్ నుంచి నీటిని విడుదల చేశారు. రంగనాయకసాగర్‌లో 2.4.4 టిఎంసిల నీరు నిల్వ ఉందని 100 క్యూసెక్ల నీటిని విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. దీంతో 164 చెరువులు, కుంటలు నిండుతాయన్నారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మీసం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

### ఉద్యోగ సంఘాలతో కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలి

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు టిఎన్‌జిఒ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యోగ సంఘాలతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని టీఎన్‌టీజీవో డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కను టీఎన్‌జీవో కేంద్రం సంఘం అధ్యక్షులు మారం జగదేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ శనివారం సచివాలయంలో కలిసి వినతిపత్రం సమ ర్పించారు. మంత్రిని కలిసిన వారిలో టీఎన్‌జీవో అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, నగర శాఖ అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి పంతులు హరికృష్ణ, తెలంగాణ నాల్గో తరగతి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, ఖాదర్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే కేబినెట్ సభ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగ సంఘాల నేతలతో పూర్తిస్థాయిలో చర్చించి ఆర్థిక ఆర్థికేతర సమస్యలన్నింటినీ కూడా ప్రాధాన్యతా క్రమంలో వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ఒక్కటొక్కటిగా మంజూరు చేస్తున్నామని తెలిపారు. పెండింగ్ సమస్యలను ఫిబ్రవరి మొదటి వారంలో కేబినెట్ సబ్ కమిటి సమావేశం ఏర్పాటు చేసుకుని పరిష్కరిస్తామన్నారు. ఉద్యోగులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సి న అవసరం లేదని హామీ ఇస్తున్నట్టు తెలియజేశారని టీఎన్‌జీవో నాయకులు తెలిపారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేక కెటిఆర్ ఆరోపణలు

### మండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణను సంక్షేమం అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరుగలెత్తిస్తున్నారని, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నా ఓర్వలేక షాబాద్‌లో కెటిఆర్ ఆరోపణలు చేస్తున్నారని శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి మనోహర్‌రెడ్డిలు విమ ర్శించారు. శనివారం గాంధీభవనలో విలేఖరులతో పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడతూ ఏడాది కాలంలో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తుండు26 జనవరి తరవాత మిగిలిన హామీలు నెరవేరతవి అని ధీమా వ్యక్తంచేశారు.జానమ్మ అనే మహిళ రుణమాఫీకి అర్హురాలు కాదు అందుకే ఆమెకు చేయలేదు.భర్త జోజి రెడ్డికి ఋణమాఫీ అయింది. ఆమె కొడుకుల పేరు మీద భూమి ఉందివాళ్ళకు ఋణమాపి అయింది.షాబాద్‌లో రైతులకు అన్యాయం చేసింది మీరు అని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాలు అన్ని జిల్లాలలో రివ్యూ మీటింగ్ పెట్టి లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది అని ఆయన తెలిపారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పరిగిలో జరిగిన అభివృద్ధికికేటీఆర్ చర్చకు వస్తారా అని సవాల్‌వేశారు. పరిగిగిలో ఏ మండలానికి ఎన్నికోట్లు ఇచ్చామో గ్రామలవారిగా చర్చకు సిద్ధమా అని ఆయన అన్నారు.21వేల కోట్ల రైతు రుణమాఫీ చేసింది నిజం కాదా?పరిగి నియోజకవర్గానికి 294 కోట్ల రైతు రుణమాఫీ అయింది వాస్తవం కాదా?అని ఆయన ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాను సర్వనాశనం చేసింది మీరు కదా కేటీఆర్ నిలదీశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ మాట్లాడుతూ షాబాద్ లో కేటిఆర్ మాట్లాడిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు.

## ఎవరెన్ని కుట్రలు చేసినా ఢిల్లీ పీఠం బిజెపిదే

### కాంగ్రెస్‌కు మళ్లీ గుణపాఠం ఖాయం : ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** ఎవరెన్ని కుట్రలు చేసినా ఢిల్లీ పీఠం మాదేనని, కాంగ్రెస్‌కు మరోసారి గుణపాఠం ఖాయం అని బిజెపి ఎంపి డికె అరుణ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో డికె అరుణ మాట్లాడారు. ఆప్ అట్టర్ ఫ్లాప్ ఢిల్లీలో పరిపాలన గాడి తప్పిందన్నారు. ప్రజల అవసరాలు తీర్చడం, నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ఆప్ ఫెయిల్ అయ్యిందని అన్నా రు. అందుకే అక్కడి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ఢిల్లీలో బిజెపి విజయం ఖాయం అన్నారు. ఢిల్లీలో కేజ్రివాల్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. అవినీతి ఆరోపణలతో అరవింద్ కేజ్రివాల్ జైలుకు వెళ్లారని, అలాంటి వాళ్లను ప్రజలు విశ్వసించని అన్నారు. తెలంగాణలో పథకాలు అమలుపై సిఎం రేవంత్ మళ్ళీ పాత పాటే పడుతు న్నారని అన్నారు. ముంబై, హర్యానాలో చెప్పినట్లే ఇక్కడ అవే అబద్దాలు ఆడుతున్నాడని, ఢిల్లీ ప్రజలు రేవంత్ అబద్ధాలను విశ్వసించడం లేదని అన్నారు.

# వాగ్దానాలకు కట్టుబడిన ప్రజాప్రభుత్వం



స్టేషన్ ధారూర్‌లో సిసి రోడ్డు ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

### పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ధారూరు, జనవరి 18, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కుక్కిందా, ధారూర్ వ్యవసాయ మార్కెట్, స్టేషన్ ధారూర్, దోర్నాల, నాగారం, తరిగోపుల గ్రామాలలో నూతనంగా వేసిన సీసీ రోడ్డులను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. డిఎంఎఫ్.టి.లు సంయుక్తంగా 25.50రూ. లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం (పల్లె దవాఖాన) భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు లక్షల రుణమాఫీని చేశామని, కొందరు రైతులకు సాంకేతిక లోపం వల్ల ఇతర కారణాలవల్ల కాలేదని, రుణమాఫీ కానీ వారికి రుణమాఫీని వర్తింప చేస్తామని ఆయన తెలిపారు. ఈనెల 26 నుండి రైతు భరోసా పథకం కింద 12 వేల రూపాయలను రైతు ఖాతాల్లో జమ చేస్తామని ఆయన చెప్పారు. భూమిలేని నిరుపేదలకు ఏడాదికి 12,000 చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని అన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 12,000 ఇండ్లు మంజూరయ్యాయని, ఇండ్లు లేని వారికి అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కోట్పల్లి ప్రాజెక్టుకు 120 కోట్లు మంజూరు అయ్యాయని, ఈ నిధుల ద్వారా చెరువు, కాలువలు, చెక్ డ్యాములు మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ధరణి వల్ల రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కోవడం జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూమాత ద్వారా అన్ని సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

**కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కు లను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 36 మంది లబ్దిదారులకు, 36 లక్షల 4 వేల 176 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిం చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.

# బీదర్, అఫ్జల్‌గంజ్ ఘటనల్లో నిందితుని గుర్తింపు

### ఆటోడ్రైవర్ ద్వారా కీలక సమాచారం సేకరించిన పోలీసులు

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** కర్ణాటకలోని బీదర్‌లో ఎటిఎంలో నగదు నింపే ఉద్యోగిని కాల్చి చంపి 93 లక్షల నగదు దోపిడితో పాటు నగరంలోని అఫ్జ ల్‌గంజ్‌లో ట్రావెల్స్ ఉద్యోగిపై కాల్పులకు పాల్పడి రెప్పపాటులో పారిపోయిన ఇద్దరు నేరగాళ్ల విషయంలో పోలీసులు పురోగతి సాధించారు మోటార్ సైకిల్‌పై బీదర్‌లో దోపిడికి పాల్పడి అక్కడి నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు బైక్‌పై వచ్చిన వీరు అనంతరం బస్సులో హైదరాబాద్‌కు రావడం తెలిసిందే. దీని తరువాత అఫ్జల్‌గంజ్‌లో రోషన్ ట్రావెల్స్ బస్సులో ఛత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్ వెళ్లే క్రమంలో బస్సులో ప్రయాణిస్తూ లగేజి తనిఖీ చేసిన ఉద్యోగి జహంగీర్‌పై కాల్పులు జరిపి రెప్పపాటులో పారిపోవడం విదితమే. అఫ్జల్‌గంజ్ నుంచి ఆటోలో సికింద్రాబాద్‌లోని అల్ఫా హోటల్ వరకు ప్రయాణించిన నిందితులు అక్కడి నుంచి రైలులో బిహార్ లేదా ఛత్తీ స్‌ఘడ్‌కు పారిపోయి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. కాగా బీదర్‌లో దోపిడి, అఫ్జల్‌గంజ్‌లో కాల్పులకు పాల్పడింది ఒకే ముఠాగా గుర్తించిన పోలీసులు ఇందులో ఒకడి పేరును మనీష్‌గా నిర్ధారణకు వచ్చారు. ఈ రెండు ఘటనలకు ముందు ఇదే ముఠా ఛత్తీస్‌ఘడ్‌లోనూ ఎటిఎంలో నగదు నింపే ఉద్యోగులను బెదిరించి 70 లక్ష ల రూపాయలను దోచుకున్నట్లు తేలింది. బీదర్, అఫ్జల్‌గంజ్ ఘటనల్లో ఒకడిని కరుడుగట్టిన నేరగాడు మనీష్‌గా గుర్తించారు. ఇతను బిహార్‌లోని కరుడుగట్టిన దొంగల ముఠా అమిత్ కుమార్ బ్యాచ్‌లో సభ్యుడుగా భావిస్తున్నారు. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి వుంది. కాగా మనీష్‌పైనా బిహార్‌తో పాటు ఛత్తీస్‌ఘడ్‌లో అనేక కేసులున్న ట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి.

దోపిడిలు, దొంగతనా లు, కిడ్నాపులతో పాటు నేరాలకు పాల్పడే సమయంలో అడ్డువచ్చిన వారిని కాల్చి చంపేసే మనస్తత్వ ం కలిగిన వ్యక్తిగా మనీష్‌కు పేరుంది. కాగా మనీష్‌తో పాటు అతని సహచరుడు అఫ్జల్‌గంజ్ నుంచి సికింద్రాబాద్‌కు ఆటోలో వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఇతనికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. సికింద్రాబాద్‌లోని అల్ఫా హోటల్ వద్ద ఆటో నుంచి దిగిపోయిన వీరు అక్కడి నుంచి రైలులో బిహార్ లేదా రాయ్‌పూ ర్‌కు పారిపోయి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరు నేరగాళ్లు ప్రయాణించిన ఆటో డ్రైవర్‌ను గుర్తించిన పోలీసులు అతడిని విచారించి కొంత స మాచారం రాబట్టారు.

ఆటోలో ప్రయాణించిన సమయంలో ఇద్దరు దొంగలు ఓమైనా మాట్లాడుకున్నారా...? అని ఆరా తీశారు. అయితే ఆటో డ్రైవర్ వెల్లడించిన సమా చారాన్ని పోలీసులు రహస్యంగా వుంచుతున్నారు. కాగా బీదర్, అఫ్జల్‌గంజ్‌లో కాల్పులు జరిపి ఒక చోట దోపిడికి పాల్పడ్డ ఇద్దరు నిందితుల కోసం తెలంగాణతో పాటు కర్నాటక, బిహార్, ఛత్తీస్‌ఘడ్‌ల లో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. వీరి కోసం తెలంగాణ నుంచి పది బృందాలు, కర్నాటక నుంచి మరో పది బృందా లు, ఛత్తీస్‌ఘడ్ నుంచి ఇంకో పది బృందాలు గాలిస్తున్నాయి. ఈ బృందాలకు బిహార్ పోలీసులు సహకరిస్తున్నారు.



# టోలిచౌక్‌లో మలబార్ గోల్డ్ డైమండ్స్ కొత్త షోరూమ్ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 18:** బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ డైమండ్స్, హైదరాబాద్, టోలిచౌకి ప్రాంతంలో కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా మలబార్ బ్రాండ్ విస్తరణ కొనసాగింపులో భాగంగా, హైదరాబాద్ నగరంలో ఇది 15వ షోరూమ్. 10,800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆకర్షణీయంగా ముస్తాబు అయింది. ఈ కొత్త షోరూమ్, హైదరాబాద్, టోలిచౌకి ప్రజలకు అసమానమైన ఆభరణాల షాపింగ్ అనుభూతిని అందిస్తుంది.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, షేక్‌పేట్ కార్పొరేటర్ మొహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్,ఇతర పుర ప్రముఖులు, కస్టమర్లు, శ్రేయోభిలాషులు.. మలబార్ మేనేజ్‌మెంట్ బృందం సమక్షంలో, ఈ కొత్త షోరూము రిబ్బన్ కటింగ్ వేడుక శనివారం జరిగింది. కొత్త షోరూమ్ ప్రారంభం సందర్భంగా, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ 'హైదరాబాద్‌లో మా 15వ షోరూమ్‌ను ప్రారంభించడం పట్ల మేము ఎంతో సంతోషిస్తున్నాము, టోలిచౌకి ప్రాంతంలోని కస్టమర్లకు అద్భుతమైన మా సేకరణలను సందర్శించే అవకాశాన్ని అందిస్తున్నాము. ఈ కొత్త షోరూమ్ ప్రారంభంతో, మా కస్టమర్లకు సాంప్రదాయ ఆభరణాల నుండి సమకాలీన శైలి ఆభరణాల వరకు, అత్యుత్తమ నైపుణ్యంతో కూడిన డిజైన్లను విస్తృత శ్రేణిలో అందిస్తున్నందుకు మేము గర్విస్తున్నాము' అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, 2025 జనవరి 18 నుండి జనవరి 31 వరకు, మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రత్యేక వెండి ఆఫర్‌ను అందిస్తోంది. ప్రతి కొనుగోలుతో పాటు, కస్టమర్లు ఒక వెండి నాణెం ఉచితంగా పొందవచ్చు. మలబార్‌కు చెందిన ప్రత్యేక బ్రాండ్‌లు 'మైన్' డైమండ్ జ్యువెలరీ, 'ఎరా' అన్‌కట్ డైమండ్ జ్యువెలరీ, 'డివైన్' హెరిటేజ్ జ్యువెలరీ, 'ఎథ్నిక్స్' హ్యాండ్‌క్రాఫ్టెడ్ జ్యువెలరీ, 'ప్రీసియా' విలువైన రత్నాభరణాలు'విరాజ్' రాయల్ పోల్కీ జ్యువెలరీ మొదలగునవి టోలిచౌకి షోరూమ్‌లో లభిస్తాయి. బంగారం, వజ్రాలు, పోల్కీ, విలువైన రత్నాలు, వెండి, ప్లాటినం ఆభరణాలు, విభిన్న అభిరుచులు కలవారికి వివిధ సందర్భాలకు సరిపోయే ఆభరణాలు ఈ షోరూమ్ సేకరణల్లో ఉన్నాయి.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను విజయవంతం చేయాలి: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 18 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం నుంచి నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం ప్రారంభించబోతుందని, సొంత భూమిలేని ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 12 వేల ఆర్థిక చేయుత అందించబోతున్నాం అని మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో డిఆర్‌డిఓలతో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలుపై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ కార్యదర్శి లోకేష్ కుమార్, డైరెక్టర్ సృజన, అన్ని జిల్లాల డిఆర్‌డివోలు పాల్గొన్నారు. ఉపాది హామీ కూలీలకు యేటా రూ.12వేలు ఇచ్చే కార్యక్రమంలో దేశంలో ఎక్కడ లేదన్నారు. కూలీల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ చేస్తున్నాం అన్నారు. కుటుంబంలో ఉండే ఉపాధి హామీ మహిళాకూలీ బ్యాంకు ఖాతాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని జమచేస్తామని మంత్రి అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను విజయవంతం చేయాలన్నారు. మానవీయ దృక్పథంతో, సామాజిక స్పృహతో అధికారులు వ్యవహరించాలన్నారు.

**మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలకు ఖండన**

ఉద్యోగుల వేతనాలపై మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలను ఖండిస్తున్నానని పంచాయితీ రాజ్, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో పంచాయితీ కార్మికులు, ఉద్యోగులు వేతనాలు అందక రోడ్లు ఎక్కుతున్న దుస్థితి ఏర్పడిందని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ట్వీట్ చేశారు. దీనిపై సీతక్క స్పందించారు.

# నకిలీ కరెన్సీ ఆశ చూపి ప్రజలను మోసగిస్తున్న విదేశీయుడి అరెస్టు



పోలీసులు అరెస్టు చేసిన జాక్వెస్ దేవాలోయిస్‌కిట్

**హైదరాబాద్ (హాయత్‌నగర్), జనవరి 18, ప్రభాతవార్త:** అసలు కరెన్సీ ఇస్తే అంతకు రెండితలు నకిలీ కరెన్సీ ఇస్తానంటూ ప్రజలను మోసం చేయడానికి యత్నిస్తున్న విదేశీయుడిని హయత్‌నగర్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... కామెరున్ దేశానికి చెందిన జాక్వెస్ డివాలోయిస్ కిట్ (42) జులై 2017లో రెండునెలల టూరిస్ట్ వీసా మీద ఇండియాకు వచ్చాడు. అతను స్వదేశానికి వెళ్లకుండా స్నేహితుడి పాస్‌పోర్టుతో బెంగుళూరులో ఉంటున్నాడు. జీవనం కోసం నకిలీ కరెన్సీ వ్యాపారం చేయసాగాడు. ఒరిజినల్ కరెన్సీని నకిలీదిగా చూపుతూ తనకు ఒరిజినల్ కరెన్సీ ఇస్తే అంతకు రెండింతలు నకిలీ కరెన్సీ ఇస్తానంటూ చెప్పి వారు ఒరిజినల్ కరెన్సీ ఇవ్వగానే అవితీసుకుని అక్కడి నుంచి పరారయ్యేవాడు. మరో వ్యక్తితో కలిసి హయత్‌నగర్‌లోని చిత్ర ఓయో లాడ్జిలో దందాను కొనసాగిస్తున్నట్లు సమాచారం అందుకున్న హయత్‌నగర్ పోలీసులు అతన్ని లాడ్జిలో పట్టుకున్నారు. మరో వ్యక్తి పరారయ్యాడు. నిందితుడి నుంచి జీన్ అనే పేరున ఉన్న పాస్‌పోర్టును, మొబైల్‌ఫోన్, 4 ఐదు వందల రూపాయల ఒరిజినల్ నోట్లను స్వాధీనం చేసుకున్నారు.



శనివారం సింగపూర్‌లో తెలుగు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి తదితరులు

# డేటా సెంటర్ల రాజధాని

>> ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే హైదరాబాద్ డేటా సెంటర్లకు రాజధానిగా అవతరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల నిర్ణయం తీసుకున్నందుకు ఎస్టీటీ గ్లోబల్ కంపెనీ ప్రతినిధులను అభినందించారు. తెలంగాణతో కలిసి పని చేయటం గౌరవంగా ఉందని ఎస్టీటీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ప్రెసిడెంట్, గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలు సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహకంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం అందించే సహకారంతో ఆర్థిక వృద్ధితో పాటు ఉపాధి కల్పన, స్థిరమైన డిజిటల్ భవిష్యత్తు నిర్మించాలనే ఉమ్మడి లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్రపంచానికి హైదరాబాద్ డేట్ హబ్‌గా మారుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత రంగంలో వస్తున్న వినూత్న మార్పుల్లో హైదరాబాద్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. కొత్త క్యాంపస్ ఏర్పాటుతో కంపెనీ కార్యకలాపాలను విస్తరించనుంది. ఈ కంపెనీ పదేండ్లలో మన దేశంలో ఒక గిగావాట్ సామర్థ్యానికి విస్తరించాలనే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణలో పెట్టుబడులు పెడుతోంది. దశాబ్దంలో ఈ కంపెనీ దాదాపు 3.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతుందని అంచనా.

## సెమీ కండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులు

### తెలంగాణ రాష్ట్రం మరో ముందడుగు

### సింగపూర్‌లో పరిశ్రమల ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి18:** సెమీ కండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ రాష్ట్రం మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూలమైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. సింగపూర్ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి దోహదపడనుంది. సెమీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు సహాయపడనుంది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది. శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చువా తదితర ప్రతినిధులతో రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ చర్చల్లో తెలంగాణలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను మంత్రి తెలియజేశారు. సెమీ కండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకు రావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు సహకరిస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు అభిప్రాయపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో సింగపూర్ భాగస్వామ్యం కీలక పాత్ర పోసిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రితో సిఎం రేవంత్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి18:** సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం శనివారం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణలకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ,నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్‌ఫు హైయిన్ సానుకూలంగా స్పందిం చారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

## బస్ స్టేషన్ల నిర్మాణం

>> అనుమతులు ఇచ్చింది. ములుగు జిల్లా ఏటూరునాగారంలో కొత్త బస్‌డిపో నిర్మాణం కోసం రూ. 6.28 కోట్లు కేటాయించారు. ములుగులో కొత్త బస్‌స్టేషన్ నిర్మాణం కోసం రూ. 5.11 కోట్లు కేటాయిస్తూ అనుమతులు ఇచ్చారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కొత్త బస్‌స్టేషన్ కోసం రూ. 3.75 కోట్లు కేటాయించారు. అలాగే ఖమ్మం జిల్లా మధిరలో ఆధునిక బస్‌స్టేషన్ నిర్మాణం కోసం రూ.10 కోట్లు కేటాయించగా.. ములుగు జిల్లా మంగపేటలో కొత్త బస్‌స్టేషన్ నిర్మాణానికి రూ. 51 లక్షలు కేటాయిస్తూ అనుమతించారు. పెద్దపల్లి జిల్లా మంథని బస్‌స్టేషన్ విస్తరణ కోసం రూ.95లక్షలు.. సూర్యాపేట జిల్లా కోదాడ్ వద్ద ఆధునిక బస్‌స్టేషన్ నిర్మాణం కోసం రూ. 17.95 కోట్లు కేటాయిస్తూ అనుమతులు ఇస్తూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో బస్‌స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే సరస్వతి పుష్కరాల దృష్ట్యా బస్‌స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# ఈటలకే బిజెపి పగ్గాలు?

>> 6 గ్యారెంటీలు సక్సెస్ ఫుల్ గా అమలుచేస్తామని ఢిల్లీలో రేవంత్ రెడ్డి చెబుతున్నారు. కానీ ఆయన మాటలు అక్కడ ఎవరు నమ్మరు. ఉచితాలకు వ్యతిరేకమని బిజెపి ఎన్నడూ చెప్పలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆధారంగా హామీలు ఇవ్వాలని, లేని పక్షంలో రాష్ట్రం దివాలా తీస్తుందని చెప్పాం. తెలంగాణలో ఏడు నెలలుగా వీధి దీపాల ఏర్పాటుకు నిధుల కొరత ఉంది. బీర్, బ్రాందీ అమ్మగా వచ్చిన నిధులను సైతం కాంగ్రెస్ డైవర్ట్ చేసిందంటే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. విభజన చట్టం ప్రకారమే ఏపీకి నిధులు ఇస్తున్నాం. స్టీల్ ప్లాంట్ కు రూ.11,445 కోట్లు ఇచ్చామన్నారు.

హైడ్రా కొత్తదేమి కాదని, పేరు మారిస్తే అది కొత్త చట్టమా? అన్నారు. చెరువులను కబ్జా చేస్తే చర్యలు తప్పవనేది ముందు నుంచే ఉంది. మెట్రో ఫస్ట్ ఫేస్‌లో రూ. 1250 కోట్లు కేంద్రం ఇచ్చింది. అది పూర్తి చేయకుండా అఫ్జల్‌గంజ్‌లో బిఆర్ఎస్ అడ్డుకుంది. అప్పుడు మజ్లీస్ కూడా మెట్రోను వ్యతిరేకించింది. ఎలా కడతారో చూస్తానని అక్బరుద్దీన్ అన్నారు. అలాంటి వాళ్లే ఇప్పుడు స్టాండ్ మార్చుకుని కట్టాలని కోరుతున్నారు. కట్టడానికి ముందుకొస్తే ఇప్పుడు కూడా కేంద్రం నిధులు కేటాయిస్తుంది. బిఆర్ఎస్ ఆర్ఆర్ఆర్ లైన్ అలైన్మెంట్ లో, కాంగ్రెస్ ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్‌లో చాలా మార్పులు ఉన్నాయన్నారు. అసద్‌ను ముస్లింలే వ్యతిరేకిస్తున్నారు. ఆయన పరిస్థితి పిట్టల దొరలాగా మారింది. మోడీని ఓడిస్తా అన్నాడు, 3 సార్లు ప్రధాని అయ్యారు, రామజన్మభూమి నిర్మిస్తే అంతు చూస్తామన్నారు, కట్టి చూపించాం అన్నారు.

మూసీ సుందరీకరణ జరగాల్సిందే.. కానీ పేదల ఇండ్లు కూల్చకుండా చేపట్టాలనేది మా డిమాండ్. మూసీ సుందరీకరణకు కేంద్ర సహకారం ఉంటుంది. ప్రయాగ్ రాజ్‌కు ఫిబ్రవరి 26 వరకు 13 వేల ట్రైన్లు నడుపుతున్నాం.. ఫ్లైట్ రేట్లు ఎక్కువగా ఉన్నాయంటే అది మేము పెంచింది కాదు. కాంగ్రెస్ మాకు ప్రధాన రాజకీయ శత్రువు. బిఆర్ఎస్, బిజెపి ఒక్కటే అని ఎవడో ఏదో అన్న కామెంట్స్‌ను మమ్మల్ని అడగొద్దు అన్నారు. టెక్స్‌టైల్ పార్క్‌కు ల్యాండ్ కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటే పూర్తి చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. ట్రైబల్ యూనివర్సిటీకి సంబంధించిన 211 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా హ్యాండ్ ఓవర్ చేయలేదని అన్నారు. మేము కూడా రాష్ట్ర అభివృద్ధి కోసమే కదా పనిచేస్తున్నాం దాన్ని మీడియా గ్రహించాలని కోరుతున్నాం. 3 ఎమ్మెల్సీ స్థానాల్లో గెలవబోతున్నాం మంచి అభ్యర్థులు బిజెపి తరఫున పోటీచేస్తున్నారు. కరీంనగర్ స్థానం నుంచి పోటీ చేస్తున్న మల్క కొమురయ్య కార్పొరేట్ వ్యక్తి కాదు విద్య సంస్థలు పెట్టి పేదలకు విద్య అందిస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడి పోస్టుకు 2 క్రియాశీల సభ్యత్వాలు మస్ట్. అధ్యక్ష పదవికి ఈటలకు అవకాశం ఉంటుందా? ఉండదా? ఈటల మా పార్టీ నుంచి 4 ఎన్నికల్లో పోటీ చేశారు. హుజూరాబాద్ బైపోల్, గజ్వేల్, హుజూరాబాద్ అసెంబ్లీ, మల్కాజిగిరి ఎంపి ఎన్నికల్లో పోటీ చేశారు. కాబట్టి ఆయన అర్హుడే. కెటిఆర్ 10 స్థానాల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయంటూ చేసిన వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సెటైర్లు విసిరారు, ఆయన సుప్రీంకోర్టు జస్టిస్ అయ్యారంటూ ఎద్దేవా చేశారు.

# 31,809 మె.వా విద్యుదుత్పత్తి

>> వ్యవసాయ పంపు సెట్లకు, గృహాలకు రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కాగా గత ప్రభుత్వం అప్పులు చేసి ఆర్థిక విధ్వంసం చేసి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెల 15వ తేదీ తర్వాత జీతాలు ఇచ్చే స్థితిలోకి నెట్టివేస్తే తాము ఒకటవ తేదీన జీతాలు ఇచ్చే స్థితికి తీసుకొచ్చామన్నారు. ఆరోగ్యశ్రీ 5 లక్షల రూపాయల నుంచి పది లక్షలకు పెంచి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలో భాగంగా తమ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే 2 లక్షల రూపాయల రైతుల రుణమాఫీ కొరకు రూ.22 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర తమదన్నారు. ఎన్నికల ముందు రైతు బంధు డబ్బులు ఇవ్వకుండా గత ప్రభుత్వం ఎగ్గొడితే, తాము అధికారంలోకి రాగానే రైతుల ఖాతాల్లో ఒకే రోజు రూ.7,624 కోట్ల రూపాయలను జమ చేశామని పేర్కొన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నింటికీ రూ.8,400 కోట్లను రైతు భరోసా కింద ఈనెల 26 నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నామని వెల్లడించార. అలాగే భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఈనెల 26 తర్వాత మొదటి విడత డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500చొప్పున బోనస్ ఇస్తున్నామన్నారు. పది సంవత్సరాల్లో డైట్ చార్జీలు పెంచకుండా గాలికి వదిలేస్తే, తాము 40 శాతం డైట్ చార్జీలు పెంచడంతో పాటు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్లు వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి వారికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదని తెలిపారు. ఈ రాష్ట్రానికి లక్ష కోట్లు పెట్టుబడులు తీసుకురావడానికి సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లారన్నారు. గత దావోస్ పర్యటనలో రూ.46 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చారని పేర్కొన్నారు. విలాసాలకు అనవసర ఖర్చులకు ప్రజాధనాన్ని ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టమని స్పష్టం చేశారు. సంపద సృష్టించి సృష్టించిన సంపదను ప్రతి ఒక్కరికి పంచడమే తమ లక్ష్యమన్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్లో ఉన్న డి.ఏ విడుదల చేస్తూ ఈ వేదిక నుంచి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.



శనివారం ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలకు పెద్ద సంఖ్యలో వచ్చిన సాధుసంత్‌లు

## ఎస్ నెక్స్‌జెన్, గ్రీన్ కో ఎండిని ప్రశ్నించిన ఎసిబి

>> మొదట ఎందుకు స్పాన్సర్‌గా అంగీకరించారు...? మొదటి రేస్ తరువాత ఎందుకు వైదొలగారు...? నష్టం వచ్చినందువల్లే వైదొలగినట్లు చెబితే, ఎంత నష్టం వచ్చిం ది...? అసలు ఎంతమేర స్పాన్సర్‌షిప్ చేసేందుకు ఒప్పుకున్నారు...? అనే కోణంలో ఎసిబి అధికారుల విచారణ సాగింది. దీంతో పాటు ఫార్ములా ఈ కార్ రేసు స్పా న్సర్ నుంచి వైదొలగేందుకు మరేదైనా కారణాలు వున్నాయా...? రాజకీయ ఒత్తిళ్లు వున్నాయా...? అనే కోణంలోనూ ఎసిబి అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో పాటు బిఆర్ఎస్‌కు గ్రీన్ కో నుంచి అందిన 41 కోట్ల రూపాయల ఎన్నికల బాండ్లు ఎందుకు ఇచ్చారు...? బిఆర్ఎస్ నుంచి గ్రీన్ కో ఏమైనా లబ్ధి పొందిందా... ? పొందితే ఏ రూపంలో పొందింది...? అనే కోణంలోనూ ఎసిబి అధికారులు విచారించారు. హెచ్ఎండిఏ నుంచి విడుదలైన 55 కోట్ల రూపాయలు గ్రీన్‌కో కంపెనీకి అందినట్లు వస్తున్న వార్తల్లో నిజం ఎంత అనేదానిపైనా విచారణ సాగింది. గ్రీన్‌కోను ఎప్పుడు ప్రారంభించారు...? ఈ కంపెనీ ఏ రంగంలో పనులు చేస్తుంటుంది...? ఈ సంస్థకు ఎస్ నెక్స్‌జెన్ అనుబంధ సంస్థగా ఎప్పుడు ఏర్పాటయ్యింది...? అనే కోణంలోనూ విచారించారు. ఎస్ నెక్స్‌జెన్ నిర్వహించే కార్యకలాపాలు ఏమిటీ...? అనే అంశాలపైనా ఎసిబి అధికారులు విచారించారు. కాగా ఎసిబి అధికారుల ప్రశ్నలకు గ్రీన్ కో ఎండి చలమల శెట్టి సహా ఇతర డైరక్టర్లు సమాధానాలు చెప్పలేక ఇబ్బ ందులకు గురైనట్లు తెలిసింది. అయితే ఎసిబి అధికారులు గట్టిగా నిలదీసి మరీ సమాధానాలు రాబట్టినట్లు తెలిసింది. వీరిని మరోదఫా విచారించే వీలుందని సమాచారం.

## బిసి కులాల పేర్ల మార్పు, పర్యాయ పదాల చేర్పునకు ముగిసిన గడువు

### నిర్ణయం తీసుకోనున్న తెలంగాణ బిసి కమిషన్

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 8 కులాలకు సంబంధించి పేర్లలో మార్పు, పర్యాయ పదాలు జోడింపుపై అభ్యంతరాలను స్వీకరించడం కోసం తెలంగాణ బీసీ కమిషన్ ఇచ్చిన గడువు ముగిసింది. 8 కులాల పేర్లలో మార్పు, పర్యాయ పదాల జోడింపు కోసం ఈ నెల 3న కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. విజ్ఞప్తుల స్వీకరణకు 15 రోజుల సమయం కేటాయించగా.. గడువు కాస్త శనివారంతో ముగిసిందని తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ జి నిరంజన్ తెలిపారు. ఆయా కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని తమ అభ్యంతరాలను, విజ్ఞప్తులను అఫిడవిట్ రూపంలో ఖైరతాబాద్ లోని కమిషన్ కార్యాలయంలో సమర్పించడం జరిగింది. సుమారు 500లకు పైగా అభ్యంతరాలను, విజ్ఞప్తులను అఫిడవిట్ రూపంలో కమిషన్ స్వీకరించినట్టు తెలిపారు. కమిషన్‌కు వచ్చినటువంటి అఫిడవిట్‌లను కూలంకషంగా పరిశీలించిన కమిషన్.. తెలంగాణ కులాల సంస్కృతికి భంగం కలగకుండా.. సమాజంలో తిట్టు పదాలుగా ఉన్నటువంటి కొన్ని కులాల పేర్ల మార్పు విషయంలో నిర్ణయం తీసుకోవాలని కమిషన్ భావిస్తోంది. భవిష్యత్‌లో ఆయా కులాలకు సంబంధించిన విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు ఎలాంటి న్యూనత భావానికి గురికాకుండా ఉండేలా కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని ఛైర్మన్ నిరంజన్ తెలిపారు. బూంజువ కులం విషయంలో జిల్లాల పరిమితులను ఎత్తివేయాలని..అలాగే గొర్రెలు,మేకల పెంపకంకుల వృత్తిగాగల ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ధన్ఘర్ అనే కులం వారిని బీసీ జాబితాలో చేర్చాలని ఆయా కులాల వారు కోరారని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 19-01-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
పంచమి ఉ.7.31
ఉత్తర సా.5.29
వర్జ్యం : రా.2.56-4.44
దు.సా.4.29-5.14
శుభసమయం: ఉ.7.00-8.00
మ.6.15-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మీ శత్రువర్గం మీపై చేయు దుష్ప్రచారాలను సమర్థవంతంగా త్రిప్పికొట్టగలుగుతారు.

**వృషభం:** ఐదిలీ యత్నాలను ముమ్మరం చేస్తారు. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి.

**మిథునం:** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. కుటుంబసమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం :** గృహ నిర్మాణాలోచనలు కలిసి వస్తాయి. ఆకస్మిక ప్రయాణాలు చేసి తద్వారా లాభపడతారు.

**సింహం:** విద్యార్థినీ, విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వాహనయోగం పొందుతారు.

**కన్య :** ఇన్నాళ్లుగా మీ మనస్సులో దాగివున్న భయము, భ్రాంతి నిష్కారణమైనవేనని తేలిపోతుంది.

**తుల :** మనస్సు తేలిక పడుతుంది. మీ అలవాట్లలో మార్పులను సూచిస్తోంది. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృశ్చికం:** అడిగిన వారికి కాదనకుండా మీ పరిధులను అనుసరించి తగు సహాయ హకారాలను అందిస్తారు.

**ధనుస్సు:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగిన వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది.

**మకరం:** సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి నూతన అవకాశాలు కలిసి వస్తాయి. కీలక నిర్ణయాలు తీసుకొంటారు.

**కుంభం:**సంతాన విద్యా విషయంలో ప్రత్యేకశ్రద్ధను కనబరుస్తారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**మీనం :** మదుపు చేసిన ధనాన్ని కొత్తపెట్టుబడులకు గాను పెట్టుబడిగా పెట్టే అవకాశాలున్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత దామోదర్ మృతి!

>> లక్ష్యంగా భీమారంపాడు నుండి సుమారు వందల మంది భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో పూజారికాంకేర్ అటవీప్రాంతంలో మావోయిస్టుల డెన్ తారసపడటంతో ఇరువురి మధ్య పన్నెండు గంటలపాటు హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో పన్నెండు మంది మావోయిస్టులు మృతిచెందినట్లు బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజ్.పి దంతెవాడ డిఐజి కమలోచన్ కశ్యప్ బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు. కాగా ఎదురుకాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత రాష్ట్ర కమిటీ సభ్యుడు దామోదర్ దాదా ఆలియాస్ బడే చొక్కరావు మృతిచెందాడని ఆయనతో పాటు మరో ఐదుగురు హుంగి దేవే జోగా నరసింహారావు వీరమరణం పొందారని తెలిపారు. గ్రామాలపై మిస్సైల్ దాడులు చేస్తు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అనేక మందిని బంధీలుగా తీసుకెళ్ళి పోలీస్ స్టేషన్ లో ఉంచుతున్నారని ఆరోపించారు. మావోయిస్టు అగ్రనేత దామోదర్ ఆలియాస్ బడే చొక్కరావు మృతిచెందనట్లు దక్షణ బస్తర్ డివిజన్ కమిటీ పేరుతో లేఖ విడుదల ఖావడం కలకలం రేపుపుంది. పూజారికాంకేర్ అటవి ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో 12 చనిపోయారని చత్తీస్‌గఢ్ పోలీసులు వెల్లడించిన మరుసటి రోజు గంగానది పేరుతో లేఖ విడుదలైంది అందులో దామోదర్ తోపాటు మరో ఐదుగురు చనిపోయిట్లు వెల్లడించిన ఐదుగురు పేర్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు మృతిచెందితే ఇరవై నాలుగు గంటలు గడిచిన తెలంగాణా మావోయిస్టు పార్టీ ఎటువంటి ప్రకటన విడుదల చేయకపోవడం గమనార్హం. దామోదర్ భద్రతా వలయంలో తెలంగాణా కేడర్ చెందిన అనేక మంది సభ్యులు ఉండగా ఒక్క దామోదర్ పేరే రావడం అనేక అనుమానాలకు తావిస్తుంది. మావోయిస్టు ప్రకటన విడుదల చేస్తే దామోదర్ మృతిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కాగా దామోదర్ ఉద్యమ ప్రస్థానం 1998లో మైదలైంది. నాటి నుండి అనేక హోదాల్లో పనిచేసి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పార్టీ మిలటరీ చీఫ్ గా ప్రస్తుతం పనిచేస్తున్నాడు. స్వస్థలం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి దామోదర్ అన్న కూతురు బడే నాగజ్యోతి ములుగు అసెంబ్లీ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి ప్రస్తుత మంత్రి సీతక్క చేతిలో ఓడిపోయారు. కాగా దామోదర్ కుటుంబ సభ్యులకు ఎటువంటి సమాచారం లేదని తెలిసింది. పార్టీ రాష్ట్ర కమిటీ స్పందిస్తే దామోదర్ మృతిపై స్పష్టత వస్తుంది.

## బొగ్గుపై స్వచ్ఛంద సహాయం రూ.25కు పెంపు

### కోల్‌మైన్ పిఎఫ్‌ఒ తీర్మానం

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సామాజిక భద్రత కోసం టన్ను బొగ్గుపై స్వచ్ఛంద సహాయం రూపంలో వసూలు చేస్తున్న రూ.10 చందాను రూ.25కు పెంచాలని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫవో) తీర్మానించింది. హైదరాబాద్‌లో జరిగిన సీఎంపీఎఫవో 183వ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కేవలం థర్మల్ కేంద్రాలకు వినియోగించే బొగ్గు నుంచే చందాను వసూలు చేస్తున్నారు. ఇకపై వంటకు వాడే బొగ్గుపై కూడా టన్నుకు రూ.25 చందాను వసూలు చేయాలని నిర్ణయించారు. సగటున 100 టన్నుల బొగ్గు వెలికి తీస్తే, అందులో కుకింగ్ కోల్ వాటా 1520 టన్నులుగా ఉంటుందని గుర్తించారు. దాంతో కుకింగ్ కోల్‌పై చందా వసూలుకు నిర్ణయం తీసుకున్నారు. పింఛన్ నిధి ఏ మాత్రం ఆశాజనకంగా లేదని, దీన్ని పెంచుకోకపోతే బొగ్గు గని కార్మికులకు రానున్న రోజుల్లో పింఛన్ కూడా ఇవ్వలేని పరిస్థితి రావచ్చొనే అభిప్రాయానికి వచ్చింది. పింఛన్‌దారుల సంక్షేమం దృష్ట్యా పింఛన్ నిధి సుస్థిరతకు కృషి చేయాలనే నిర్ణయంలో భాగంగా నిధి పెంపునకు ట్రస్టీలు అంగీకారం తెలిపింది. పింఛన్ నిధి పెరిగితేనే కార్మికుల సంక్షేమానికి మరింత వీలు కలుగుతుందని పేర్కొంది.

# విజయవాడలో అమిత్‌షా

### హామీలన్నీ అమలు.. ఎన్డీయె సర్కారుకు ఢోకాలేదు..

### ఏపి సిఎం చంద్రబాబు నివాసంలో విందుకు హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

### నేడు గన్నవరంలో ఎన్డీఆర్ఎఫ్ వేడుకలకు హాజరు



శనివారం రాత్రి విజయవాడ వచ్చిన అమిత్‌షాతో భేటీ అయిన సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్డీఏ కూటమి అభ్యున్నతి బాటలో సంఘటితంగా ముందుకు సాగుతుందని కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. కేంద్రంలోను,రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటం బహుళ ప్రయోజనాలున్నాయని వ్యాఖ్యానించారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలోవిజయవాడ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనను టీడీపీ,జనసేన,బిజెపికి చెందిన 14మంది కీలక రాష్ట్ర నాయకులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో నేరుగా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేరుకున్నారు. ఆయనకు అక్కడ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. ఆ వెంటనే అమిత్‌షా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో మాట్లాడారు. ఈ సందర్భంలోనే సీఎం చంద్రబాబు. పవన్ కల్యాణ్‌లు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించేందుకు ముందస్తు కార్యచరణ ప్రారంభమైనట్లు సీఎం చంద్రబాబు అమిత్‌షాకు వివరించారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ద్వారా భారీగా రుణాల మంజూరుకు కేంద్రం అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. పోలవరం కోసం ప్రత్యేక నిధుల కేటాయించడమేకాకుండా, నేటి నుంచి నూతన డయాఫ్రమ్‌వాల్ నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ. 11 వేల 440లతో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం తమకు అధికారికంగా ఈ ప్యాకేజీని ప్రకటించడం పట్లచంద్రబాబు,పవన్ కల్యాణ్‌లు అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్ని అనుసంధానించేందుకు కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటును పనులను ముమ్మరం చేసి,వెంటనే పూర్తి చేయాలని, పారిశ్రామిక కారిడార్లు వేగవంతంగా ఏర్పాటు చేసేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. దక్షిణాదిలో తలసరి ఆదాయం ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యల్పమనే విషయాన్ని గమనంలోకి తీసుకొని రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి కల్పనకు అనువైన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించాలని సీఎం విన్నవించారు. విజన్ 2047లో పేదరికం నిర్మూలన కీలకంశగా తీసుకున్న పలు నిర్ణయాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి అమిత్‌షాకు వివరించారు. గత ఐదేళ్లలో విపరీతంగా పెరిగిన అప్పుల భారంతో రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు చేయి దాటిన విషయాన్ని వివరించానని పేర్కొన్నారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో గ్రామీణాభివృద్ధి కేంద్ర సహకారాన్ని పవన్ కల్యాణ్ అమిత్‌షాను కోరారు.

# శివుని ఆజ్ఞతోనే వస్తున్న ‘కన్నప్ప’

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ‘కన్నప్ప’ చిత్రం భారీ ఎత్తున రూపొందుతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, టీజర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌ను శుక్రవారం నాడు బెంగళూరులో ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. డైనమిక్ హీరో విష్ణు మంచు మాట్లాడుతూ, కన్నప్ప ప్రమోషన్స్‌ను కన్నడ నేల నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉంది. కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ మొదటి సారిగా కన్నప్ప చిత్రాన్ని చేశారు. ఆ తరువాత శివ రాజ్ కుమార్ కూడా చేశారు. తెలుగులో స్వర్గీయ శ్రీ కృష్ణంరాజు బాపు రమణ దర్శకత్వంలో కన్నప్ప చేశారు. మళ్లీ ఇప్పుడు మేం కన్నప్ప కథను చెప్పబోతోన్నాం. ఈ తరానికి కన్నప్ప ఎవరు? ఆయన కథ ఏంటి? ఆయన చేసిన గొప్ప కార్యాలు ఏంటి? అని క్లియర్‌గా చూపించాలనే ఈ కన్నప్ప సినిమాను చేస్తున్నాం. ముఖేష్ కుమార్ సింగ్ బుల్లి తెరపై ఓ లెజెండ్. మహాభారతం సీరియల్‌ను అద్భుతంగా తెరకెక్కించారు. ఇండియా నుంచి టీంను న్యూజిలాండ్‌కు తీసుకెళ్లాం. ఇతర దేశాల నుంచి కూడా టెక్నీషియన్లను తీసుకొచ్చాం. శరత్ కుమార్ సెట్‌కి ఆన్ టైంకి వచ్చేవారు. ప్రభు దేవా అన్న అడిగిన వెంటనే మా ప్రాజెక్ట్ కోసం వచ్చారు. అసలు ఈ కథను అనుకున్నప్పుడు రాక్ లైన్ వెంకటేష్‌కే ఫోన్ చేసి చెప్పాను. అద్భుతంగా ఉంటుంది చేయ్ అని ధైర్యాన్ని ఇచ్చారు. శివుని ఆజ్ఞతోనే ఈ చిత్రం ప్రారంభమైందని అనిపిస్తుంది. నాకు ఈ కన్నప్ప ఎంతో ప్రత్యేకం. ఆర్ఆర్ అవ్వక ముందే రాక్ లైన్ వెంకటేష్ ఈ మూవీని చూశారు. అద్భుతంగా వచ్చిందని భరోసానిచ్చారు. ఇక ఆ శివుని ఆశీస్సులతో మేం ఏప్రిల్ 25న 2025 రాబోతోన్నామని అన్నారు.



# ‘డాకు మహారాజ్’ అఖండ విజయంపై బాలయ్య థాంక్స్


గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించినచిత్రం డాకు మహారాజ్. బ్లాక్‌బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో ‘డాకు మహారాజ్’ను నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలు పోషించారు. డాకు మహారాజ్ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. మొదటి షో నుంచే ప్రేక్షకుల నుంచి విశేష స్పందనను సొంతం చేసుకున్న ఈ సినిమా భారీ వసూళ్లతో బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టిస్తోంది. కేవలం ఐదురోజుల్లోనే రూ.114 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, బాలకృష్ణ కెరీర్‌లోనే అతి పెద్ద విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో విజయోత్సవ సభను నిర్వహించిన చిత్ర బృందం, డాకు మహారాజ్ సినిమాకి ఇంతటి విజయాన్ని అందించిన అభిమానులకు, ప్రేక్షకులను కృతజ్ఞతలు తెలిపింది. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, నేను దైవాన్ని నమ్ముతాను. అలాగే నా తల్లిదండ్రుల ఆశీర్వాదం, కళామతల్లి ఆశీర్వాదం. ఇవన్నీ కలగలిపితే ఒక డాకు మహారాజ్.



వరుసగా ఇది నాకు నాలుగో విజయం. కోవిడ్ సమయంలో సాహసించి అఖండ సినిమాను విడుదల చేశాము. ఆ సినిమా అఖండ విజయం సాధించడమే కాకుండా, ప్రేక్షకులు థియేటర్లకు వస్తారనే ధైర్యాన్ని ఇతర సినిమాలకు కలిగించింది. ఆ వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి. ప్రతి సినిమాని ఒక ఛాలెంజ్ గా తీసుకొని చేస్తాను. ప్రేక్షకులకు ఎటువంటి సినిమా అందించాలనేది నటీనటులు, దర్శకనిర్మాతలు ఆలోచించుకోవాల్సిన విషయం. ‘డాకు మహారాజ్’ కథ అనేది నీటి గురించి. నీటి సమస్య గురించి ప్రజలకు అవగాహన కలిగించిన సినిమా డాకు మహారాజ్. ఒక తెలుగు ఇంజనీర్ రాజస్థాన్ వెళ్లి, అక్కడి ప్రజల కోసం డాకుగా మారడం ఈ సినిమాలో చూశారు. మా సినిమాని ఆదరించి, అఖండమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి నటుడు నుంచి అందమైన హావభావాలను రాబట్టుకోగలిగాడు దర్శకుడు బాబీ. నన్ను ఎంతగానో ప్రేమించి, నాలో ఉన్న నట విశ్వరూపాన్ని ఆవిష్కరించేలా చేశాడు. మంచి సన్నివేశాలతో, క్లుప్తంగా, అందంగా సినిమాని రూపొందించాడు. థమన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అభిమానులు తన ఇంటిపేరు మార్చేశారు. ఎస్.ఎస్.థమన్ కాదు, నందమూరి థమన్ అంటున్నారు.

# షూటింగ్స్‌తో బిజీగా ఉన్న నిధి అగర్వాల్

యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రస్తుతం టాలీవుడ్‌లో రెండు భారీ చిత్రాల్లో నటిస్తూ మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్‌గా మారింది. ఆమె రెబెల్ స్టార్‌ప్రభాస్‌తో రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు సినిమాల షూటింగ్‌లతో బిజీగా ఉంది నిధి. హరి హర వీరమల్లు చిత్రీకరణ విజయవాడలో జరుగుతోంది. ఉదయం 6 గంటల నుంచే షూటింగ్ ప్రారంభమవుతోంది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హరి హర వీరమల్లు షూటింగ్‌లో పాల్గొంటున్న నిధి అగర్వాల్ విజయవాడ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి ఇక్కడ సాయంత్రం రాజా సాబ్ చిత్రీకరణలో జాయిన్ అవుతోంది. ఇలా ఒక రోజులో ఈ రెండు సినిమాల షూటింగ్స్ చేస్తూ తీరిక లేకుండా ఉంది నిధి అగర్వాల్. హరి హర వీరమల్లు సినిమా ఒప్పందంలో భాగంగా తనకు ఈ మధ్యలో వచ్చిన మూవీస్ కు సైన్ చేయలేక వదిలేస్తోంది నిధి అగర్వాల్. అయితే హరి హర వీరమల్లు సినిమా తనకు కోల్పోయిన మూవీస్ కంటే ఎక్కువగా గుర్తింపు, విజయాన్ని తీసుకొస్తుందని ఆమె నమ్ముతోంది. నిధి అగర్వాల్ మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్‌కు డిస్కషన్స్ జరుపుతోంది.



## మిర్నా మీనన్ నయా లుక్



# ‘లైలా’ టీజర్

మాస్ కా దాస్ విశ్వక్సేన్, రామ్ నారాయణ్, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ లైలా ఇచిపాడ్ టీజర్ రిలీజ్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూత్ ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ లైలా. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ మూవీ ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. సోను మోడల్, లైలాగా విశ్వక్సేన్ రెండు డిఫరెంట్ లుక్స్ బజ్ క్రియేట్ చేశాయి. మొదటి సింగిల్ కూడా అద్భుతమైన స్పందనను వచ్చింది. ఈ రోజు మేకర్స్ లైలా ఇచిపాడ్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ విశ్వక్సేన్ పాత్ర ద్వ్యయాలిటీని ఎక్సయిటింగ్‌గా ప్రజెంట్ చేస్తోంది. ఇందులో అతను సోను మోడల్, లైలా కనిపించారు, ఇద్దరు డిఫరెంట్ పెర్సనాలిటీస్‌గా ప్రేక్షకులను నవ్వించి ఆశ్చర్యపరుస్తారు. సోను మోడల్ క్యారెక్టర్‌కు సిటీలో ఒక బ్యూటీ పార్లర్ వుంది, ఆ ప్రాంతంలోని మహిళలతో అతను మాట్లాడటం అక్కడ మగవాళ్ళకి నచ్చదు. సోను చరిస్మా అతన్ని మరిన్ని ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుందనే సమయంలో విధి ఊహించని మలుపు తీసుకుంటుంది. ఇది అతను లైలాగా మారడానికి దారితీస్తుంది. విశ్వక్‌సేన్ రెండు పాత్రల అద్భుతంగా పోషించారు. సోను క్యారెక్టర్‌లో ఎనర్జీ అదిరింది. లైలాగా కట్టిపడేశారు. దర్శకుడు రామ్ నారాయణ్ ఫ్రెష్ స్టోరీ టెల్లింగ్ ప్రత్యేకంగా నిలిచింది. రిచర్డ్ ప్రసాద్ ఛాయాగ్రహణం స్టైలిష్ షాట్‌లతో టీజర్ విజువల్ ఎట్రాక్షన్‌ని పెంచుతుంది. లియోన్ జేమ్స్ నేపథ్య సంగీతం ఎనర్జీని పెంచుతుంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మాణ విలువలు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తున్నాయి. స్క్రీన్‌ప్లేను వాసుదేవ మూర్తి రూపొందించగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్ పనిచేస్తున్నారు. టీజర్ ఎక్సయిట్మెంట్‌ని క్రియేట్ చేయడంతో పాటు, క్యూరియాసిటీ పెంచింది. ఆకాంక్ష శర్మ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం రొమాన్స్, యాక్షన్, కామెడీ పర్ఫెక్ట్ బ్లెండ్‌గా వుంటుంది. నటీనటులు: విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, సాంకేతిక సిబ్బంది:



బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి దర్శకత్వం: రామ్ నారాయణ్, రైటర్: వాసుదేవ మూర్తి, సంగీతం: లియోన్ జేమ్స్ సినిమాటోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్ ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి.

# 24న ‘ఐడెంటిటీ’ రిలీజ్


అఖిల్ పాల్, అనాస్ ఖాన్ రచన దర్శకత్వంలో రాజు మల్లియాత్, రాయ్ సిజె నిర్మాతలుగా టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రలు పోషిస్తూ వినయ్ రాయ్, మందిర బేడి తదితరులు కీలకపాత్ర పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఐడెంటిటీ. మలయాళంలో విడుదలైన ఈ చిత్రం రెండు వారాలలో 50 కోట్లకుపైగా వసూలు చేసి 2025లో తొలి హిట్ సినిమాగా నిలిచింది. అయితే ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అత్యంత చెరువుగా మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల సమర్పణలో శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు గారు కలిసి ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది. జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా అఖిల్ జార్జ్ సినిమాటో



గ్రఫీ చేశారు. ఈ చిత్రానికి చామన్ చక్కో ఎడిటింగ్ చేశారు. ఆద్యంతం అనేక మలుపులు తిరుగుతూ ప్రేక్షకులకు ఉత్కంఠభరితంగా ప్రేక్షకులు కల్లప్పగించి చూసే విధంగా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఐడెంటిటీ ఈ నెల 24వ తేదిన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. తారాగణం: టోవినో థామస్, త్రిష, వినయ్ రాయ్, మందిరా బేడి తదితరులు. సాంకేతిక బృందం: రచన దర్శకత్వం: అఖిల్ పాల్, అనాస్ ఖాన్, నిర్మాతలు: రాజు మల్లియాత్, రాయ్ సిజె, సినిమాటోగ్రఫీ: అఖిల్ జార్జ్, ఎడిటర్: చామన్ చక్కో, సంగీతం: జేక్స్ బెజోయ్, సమర్పణ: మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల, తెలుగు థియేట్రికల్, డిస్ట్రిబ్యూషన్ రైట్స్: శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు, పిఆర్ఓ: మధు విఆర్.

# 24న ‘తల్లి మనసు’ విడుదల

రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం తల్లి మనసు. పూర్వాశ్రమంలో పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వశాఖలో పనిచేసి, అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలి సారి నిర్మాతగా మారి, నిర్మించిన చిత్రమిది. ఇటీవలనే సెన్సార్ కార్యక్రమాలు సైతం పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 24న థియేటర్లలో విడుదల చేస్తున్నామని హైదరాబాద్‌లోని ఫిలిం ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో.. నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియజేశారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, దర్శకుడిగా 50 చిత్రాలు తీశాను. అయితే సొంత చిత్ర నిర్మాణం మునుపు ఎన్నడూ చేయలేదు. మా పెద్ద అబ్బాయి అనంత కిషోర్ నిర్మాతగా ఓ మంచి చిత్రం తీయాలన్న అభిరుచి మేరకు ఈ సినిమాను సొంతగా నిర్మించాం. తల్లికి ఎన్ని నిర్వచనాలు ఇచ్చినా సరిపోవు. అలాంటి తల్లి సబ్జెక్టును తీసుకుని, పాత్రలకు తగ్గ నటీనటులనే ఎంచుకుని ఈ సినిమాను తీశాం. చూస్తున్న ప్రేక్షకులు కథలో, పాత్రలలో పూర్తిగా నిమగ్నమయ్యేవిధంగా సినిమా వచ్చింది. ఇలాంటి మంచి చిత్రాలను ఆదరిస్తే మరిన్ని మంచి చిత్రాలు వస్తాయి అని అన్నారు. ప్రధాన పాత్రధారిణి రచిత మహాలక్ష్మి మాట్లాడుతూ, ఇందులో నేను చేసిన తల్లి పాత్రకు కొందరు ప్రముఖ హీరోయిన్లను నిర్మాత, దర్శకులు సంప్రదించినపుడు కొడుకు పాత్ర ఉన్నందువల్ల తాము చేయమని చెప్పారట. ఈ నేపథ్యంలో ఆ అవకాశం నాకు లభించడం అదృష్టం. ఎందుకంటే మంచి నటనను ప్రదర్శించే అవకాశంతో పాటు నా కెరీర్ అంతా గుర్తుండిపోయే పాత్ర అని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, ఓ తల్లి ఎలాంటి సంఘర్షణలకు గురయ్యిందన్న అంశాన్ని ప్రేక్షకులకు హత్తుకునేలా వైవిధ్యముగా చెప్పాం. భావోద్వేగం, సెంటిమెంట్, ఎంటర్‌టైన్మెంట్ వంటి అంశాల మేళవింపుతో చిత్రం ఉంటుంది. నిర్మాత అభిరుచి లేకపోతే ఇంత మంచి చిత్రం రాదు అని చెప్పారు. ఈ ప్రెస్ మీట్లో ఇంకా హీరోలు కమల్ కామరాజు, సాత్విక్ వర్మ, నటులు దేవీ ప్రసాద్, జబర్దస్త్ ఫణి, రచయిత నివాస్, డీవోపీ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొని, ప్రేక్షకులు తప్పనిసరిగా చూసి తీరాల్సిన చిత్రమిదని, ఇలాంటి చిత్రానికి పనిచేసిన అనుభూతి ఎప్పటికీ మిగిలిపోతుందని అభివర్ణించారు. ఈ చిత్రంలోని ఇతర ముఖ్యపాత్రలలో, రఘు బాబు, శుభలేఖ సుధాకర్, సాహిత్య, వైష్ణవి,దేవిప్రసాద్, ఆదర్శ్ బాల కృష్ణ, శాంత కుమార్, గౌతం రాజు దేవిశ్రీ.



# ‘శివ శంభో’ పోస్టర్ లాంచ్

అనంత ఆర్ట్స్ పతాకంపై నర్సింగ్ దర్శకత్వంలో రాజ గోపాల్, దోరవేటి సుగుణ నిర్మిస్తున్న తనికెళ్ల భరణి సుమన్ ముఖ్య పాత్రలో నటించిన చిత్రం శివ శంభో. ఈ సినిమా పోస్టర్ విడుదల ప్రముఖ గాయకుడు మరియు రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న చేతుల మీదుగా చిత్ర బృందం సమక్షంలో విడుదల చేశారు. ఈ చిత్రంతో పరిచయం అవుతున్న హీరో కృష్ణ ఇస్లావత్, హీరోయిన్ కేశవర్ధిని, బేబీ రిషిత తదితరులు ఇందులో ముఖ్య భూమికలు పోషించారు. గోరటి వెంకన్న మాట్లాడుతూ, ఈ సందర్భంగా తెలుగు సాహిత్యం సంస్కృతితో పాటు అన్ని హంగులతో ఈ సినిమా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ఆడియో ఫంక్షన్‌కి తప్పకుండా వస్తా అంటూ చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. మంచి కాన్సెప్ట్‌తో నిర్మించిన ఈ చిత్రం ఘనవిజయం సాధిస్తుందని వెంకన్న పేర్కొన్నారు. దర్శకుడు నర్సింగ్‌ను ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు. మహా శివరాత్రికి సినిమా విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నర్సింగ్ ప్రకటించారు. సినిమా మాటలు, పాటల రచయిత దోరవేటి మాట్లాడుతూ, ఈనాటి సమాజానికి డబ్బుకు, సుఖాలకు, సౌకర్యాలకు కొరత లేదని, మనశ్శాంతి లేక కొట్టుకుంటున్నారని, పరమ శివుని నమ్ముకుంటేనే శాంతి దొరుకుతుందనే సందేశంతో రూపొందిన ఈ చిత్రం అందరికీ నచ్చుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు నర్సింగ్, రచయిత దోరవేటితో పాటు నటీనటులు: వేణు, బేబీ రిషిత, ఎన్. రమేశ్ యాదవ్, అమరేంద్ర మరియు కో ప్రొడ్యూసర్ శ్రీశైలం రెడ్డి, మేనేజర్ చిట్టి బాబు, టెక్నీషియన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. బ్యానర్ :అనంత ఆర్ట్స్ నిర్మాత: రాజా గోపాల్ మరియు దోరవేటి సుగుణ, శ్రీశైలం రెడ్డి, డైరెక్టర్: నర్సింగ్ రావు హీరో హీరోయిన్: కృష్ణ ఇస్లావత్, కేశవర్ధిని బేబీ రిషిత, పాటలు మాటలు, సంగీతం: దోరవేటి, ముఖ్యపాత్రలో: తనికెళ్ళ భరణి, సుమన్, టార్జాన్, విజయ్ రంగరాజన్, చిల్లర వేణు, రామస్వామి, రజాక్, మల్లేశ్, రవిరెడ్డి, రమేష్ యాదవ్, శ్రీకర్, విగ్నేష్, ఆర్టిస్ట్: సాయి మాధవ్ పిఆర్ఒ గోపి జర్నలిస్ట్.



# ఫిబ్రవరి 21న ‘జాబిలమ్మ నీకు అంత కోపమా’

సినీ ఇండస్ట్రీలో విలక్షణ కథానాయకుడిగా ధనుష్‌కి ఓ ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. హీరోగానే కాకుండా నిర్మాతగా, దర్శకుడిగానూ ఆయన ప్రత్యేకతను చాటుకుంటుంటారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం ‘జాబిలమ్మ నీకు అంత కోపమా’. పా పాండి, రాయన్ చిత్రాల తర్వాత ధనుష్ డైరెక్షన్‌లో తెరకెక్కుతోన్న సినిమా ఇది. ధనుష్ దర్శకత్వంలో ఆర్.కె.ప్రొడక్షన్స్‌తో కలిసి ధనుష్ సొంత నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. 2018లో విడుదలైన మారి2 తర్వాత ధనుష్ నిర్మిస్తోన్న సినిమా ఇది. రొమాంటిక్ కామెడీ కథను ధనుష్ రాయటం విశేషం. తమిళంతో పాటు తెలుగులో ఈ సినిమా ఫిబ్రవరి 21న విడుదలవుతుంది. ఈ సినిమా తెలుగు వెర్షన్‌ను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి విడుదల చేస్తోంది. ధనుష్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన రాయన్ సినిమాను కూడా ఇదే బ్యానర్ తెలుగులో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఇప్పుడు ‘జాబిలమ్మ నీకు అంత కోపమా’ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రంలో పవీష్, అనిఖ సురేంద్రన్, ప్రియా ప్రకాష్ వారియర్, మాథ్యూ థామస్, వెంకటేష్ మీనన్, రబియా ఖతూన్, రమ్యా రంగనాథన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ‘జాబిలమ్మ నీకు అంత కోపమా’ సినిమాకు సెన్సేషనల్ మ్యూజిక్



డైరెక్టర్ జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతాన్ని అందించగా లియోన్ బ్రిట్టో సినిమాటోగ్రాఫర్‌గా, జి.కె.ప్రసన్న ఎడిటర్‌గా వర్క్ చేశారు.

# 'వాక్' డ్యాన్స్‌తో షాక్ అవ్వాల్సిందే !



గిర్రున తిరుగుతూ... శరీరాన్ని విల్లులా వంచేస్తూ చేసే వాక్ డ్యాన్స్ వీక్షకుల్ని ఇట్టే ఆకర్షి స్తుంది. ప్రాక్టీస్ సమయం లోనే కాదు, డ్యాన్స్ చేస్తున్నప్పుడు గాయాలవుతుం టాయి. కానీ వాటిని పెద్దగా పట్టించుకోరు. 'ద కలకత్తా వాక్ ప్యాక్' డ్యాన్సర్ల బృందంలో ప్రధాన డ్యాన్సర్.. మెఖోలా బోస్, ఈమెకు సంగీతం అంటే ప్రాణం. ఓ రాక్ బ్యాండ్‌లో.. డ్రమ్మర్గా ఉండేది. మాటల సందర్భంలో మెఖోలా డ్యాన్స్ చేయలేదని ఓ స్నేహితురాలు అందంట. ఆ టైమ్‌లో పంతం మీద ఒక డ్యాన్స్ గ్రూప్ కోసం ఆడిషన్‌కి వెళ్తే ఎంపికైంది మెఖోలా. నిజానికి నాకు వెస్టర్న్ డ్యాన్స్‌లో ప్రవేశం లేదు. ఆడిషన్ తర్వాత కామోషన్ డ్యాన్స్ బృందంలో చేరాను. అప్పుడు హిప్హాప్లో ప్రవేశం వచ్చింది. తర్వాత ఆ బృందానికి కొరియోగ్రాఫర్ అయ్యా అంటుంది మెఖోలా, వివిధ ప్రయోగాలు చేస్తూ... వాకింగ్ డ్యాన్స్‌పై ఆకర్షితురాలైంది. క్రమంగా ఈ డ్యాన్స్‌పైన ఇష్టం ఉన్న అమ్మాయిలంతా 'ద కలకత్తా వాక్ ప్యాక్స్' నిరూపిస్తుంది. 1970లో లాస్ ఏంజెలెస్‌లో ఈ తరహా డ్యాన్స్, దీనికే వోగ్, పాంకింగ్ కల్చర్‌గానూ చెబుతారు. జపనీస్ డ్యాన్సర్ మిజుకి ఫ్లెమింగో పాటను చూసి మాస్టర్ స్టైలిస్ట్‌గా మారింది మెఖోలా. గ్రూపులో మాస్టర్ స్టైలిస్ట్‌కు మిగిలిన వారికంటే ప్రత్యేక నైపుణ్యం ఉండాలి. ఆ సమయంలో మిజుకి పాట నాకు దిశానిర్దేశం చేసింది. వాకింగ్ భావోద్వేగాలను పలికించే డ్యాన్స్. నేను ఎమోషనల్ పర్సన్. దాంతో ఎంతో సులభంగా దీన్లో ఇమిడిపోయానంటుంది మెఖోలా.. వాకింగ్ డ్యాన్స్‌లో లెజెండ్‌గా పేరున్న టైరాన్ ప్రాక్టర్‌కు ఫేస్‌బుక్‌లో ఈ బృందం తమ డ్యాన్స్ వీడియో పంపగా... ఆయన మెచ్చుకున్నారట. వాకింగ్ కోసం డిస్కో డ్యాన్స్ పాటలనే ఉపయోగిస్తుంది. వీటితో పాటు బెంగాలీ, హిందీ సినిమా పాటలకూ డ్యాన్స్ కోల్కతా బృందం. ఈ గ్రూప్ ప్రతి ఆదివారం క్లాసులు నిర్వహిస్తుంది. సరదాగా గడపడానికి, ఫిట్నెస్ పెంచుకోవడానికి, దీన్లో చేరుంటూ ఆహ్వానిస్తారు. ప్రముఖ దర్శకురాలు సోనీ తారాపోర్వాలా వీరి కథను ఆధారంగా తీసుకుని 'వాక్ గర్ల్స్' వెబ్ సిరీస్‌ని ప్రదర్శించారు. దీన్లో ప్రధానమైన ఇషానీ పాత్రని మెఖోలానే పోషించింది □

# ఆమె వేల చెట్లకు అమ్మ అయింది..

**'రోజుకో మొక్క నాటాలి' ఆవిడ పెట్టుకున్న నియమమిది. దాన్ని ఒకటీ రెండేళ్లు కాదు.... నాలుగు దశాబ్దాలుగా పాటిస్తున్నారామె. అలా వేల చెట్లకు అమ్మ అవ్వడమే కాదు... ఏకంగా అడవే రూపొందించడానికి కారణమయ్యారు. వయసు దాదాపు 90 ఏళ్లు... అయినా దాన్నో క్రతువులా కొనసాగుతున్నాయి... దేవకి అమ్మ.**



'మళ్లీ కాస్త ఎత్తు పెరిగావు. ఇంకొన్ని రోజుల్లో నన్ను దాటిస్తావ్', మొగ్గలొచ్చేస్తున్నాయ్... చూడాలి ఎంతందమైనా పూలు తెస్తావో... ఒక్కో మొక్కనీ ఆత్మీయంగా తడమడం, వాటితో కబుర్లు చెప్పడం దేవకి అమ్మ రోజు ప్రారంభమయ్యేది ఇలాగే ఈ వయసులోనూ ఓపిక లేకపోయినా, అనారోగ్యంగా ఉన్నా... అయిదు నిమిషాలైనా వాటి మధ్య గడపందే తోచదామెకు. వాటిని తన పిల్లలుగా భావిస్తున్నారామె. ఈ ప్రేమ ఆవిడకు మొదలైంది తన తాతగారి నుంచేనట. దేవకిది కేరళలోని ముత్తుకుళం. తాత నుంచి మొక్కల సంరక్షణ గురించి తెలుసుకున్నా, దాన్ని ఉపయోగించే అవకాశం మాత్రం అత్తగారింట్లో వచ్చింది. అక్కడ పొలం బాధ్యతంతా ఆడవాళ్లదే. అత్తగారితో కలిసి ఉత్సాహంగా వెళ్లేవారు. అయితే ఓసారి వాహన ప్రమాదంలో దేవకి కాలు విరిగింది. నడవడానికి మూడేళ్ళు పట్టింది. మొక్కలకు దూరమయ్యానన్న ఆవిడ బాధకి భర్త గోపాలకృష్ణ పిళ్లై ఓ పరిష్కారం చూపారు. చిన్న మొక్కలు, విత్తనాలు తెచ్చి ఆమెకు ఇచ్చేవారు. ఇంట్లో వాటిని నాటడం మొదలు పెట్టారు దేవకి.



**అవే బహుమతులు...** మొక్కలు నాటడం, వాటి సంరక్షణ... తెలియని ఆనందాన్నిచ్చేవి. దీనికితోడు భర్త ఎక్కడికెళ్లొచ్చినా ఆ ప్రాంతంలో దొరికే మొక్కల విత్తనాలు తీసుకొచ్చేవారు. మిగతా వాటికన్నా అవే ఆవిడను సంతోషపరిచేవట అందుకే ఇంట్లోవాళ్లంతా అరుదైన మొక్కలు, నాటు విత్తనాలనే బహుమతులుగా ఇచ్చేవారు. రోజుకో మొక్క చొప్పున వేల మొక్కల్ని నాటారామె. 1980లో అలా మొదలైన క్రతువు ఇప్పటికీ కొనసాగుతోంది. ఇంటి చుట్టూ ఉన్న ఐదు ఎకరాలను ఇందుకు కేటాయించారు. ఇప్పుడు ఏకంగా పచ్చని అడవిగా తయారైంది. పండ్లు, పూలు, కూరగాయలు కాదు టేకు, పైన్, లక్ష్మీ మ్రదారు, చైనీస్ ఆరెంజ్ సహా ఎన్నో అరుదైన మొక్కలను పెంచుతున్నారు. మొక్కలంటేనే పక్షులు చేరతాయి. వాటి వల్ల వచ్చే సమస్య మామూలుగా ఉంటుందా? వాటిని ఏనాడూ వెళ్లగొట్టడం, వలలు ఏర్పాటు చేయడం ఏర్పాటు చేయలేదట దేవకి. దీంతో నెమళ్లు, చిలుకలే కాదు ఎన్నో కొత్త జాతులు అక్కడ చేరాయట. వర్షాన్ని ఒడిసిపట్టి, నీటి ఎద్దడి రాకుండా ఏర్పాట్లు చేశారామె. ఒకరకంగా ఇదో బయో డైవర్సిటీ రీజియన్‌గా మారింది. విద్యార్థులు, రిసెర్చర్లు, టూరిస్టులు ఆ ప్రదేశాన్ని చూడటానికి, దానిపై పరిశోధనలు చేయడానికి వస్తుంటారు. వారి సందే హాలను దగ్గరుండి తీరుస్తారామె..

**రాష్ట్ర, జాతీయ పురస్కారాలుం..** చాలామంది కాలుష్యం పెరగడం, భూమి చుట్టూ పొర క్షీ ణించడం లాంటివేవో మాట్లాడుతుంటారు. నాకు తెలిసిందల్లా ఒక్కటే మానవాళి మనుగడకు మొక్కలు కావాలి. వాటిని సంరక్షి ంచాల్సిన బాధ్యత మనది. అందుకు నా వంతు ప్రయ త్నమిది. ఈ పనిలో నేనే కాదు నా పిల్లలు, మనవలు, మనవరాళ్లతోపాటు నాలుగో తారాన్నీ ఆటగాళ్లను చేశానని ఆనందంగా చెబుతాడు. ఈమె సేవకు గుర్తింపుగా రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నారీశక్తి, ఇందిరా ప్రియదర్శిని వృక్షమిత్ర, హరివృక్ష సహా ఎన్నో

# మేకప్ ఎంతసేపు !



**ప్రత్యేకంగా కనిపించాలి అనుకున్నప్పుడల్లా... మనం చూసేది మేకప్పైనే! కొన్ని ఉద్యోగాలకైతే ఇది తప్పనిసరి కూడా. అప్పటికి మెరిసినా అది చర్మానికి చేటు చేస్తుందన్నది వాస్తవం. అలా జరగొద్దంటే ఎంత సమయంలో దాన్ని తొలగించాలో తెలుసా?**

రోజూ గంటలకొద్దీ పట్టే పూర్తి మేకప్ వేయకపోయినా కొద్దో గొప్పో టచప్ ఇచ్చే అమ్మాయిలూ ఎక్కువ కాలం ఉండేవి, వాటర్ ప్రూఫ్ప అంటూ బోలెడు వాడేస్తుంటారు కూడా. కానీ నిర్ణీత సమయంలో వాటిని తొలగించాలి. లేదంటే చర్మసమస్యలు చుట్టుముడతాయి. ఉద్యోగినులనే తీసుకోండి... ఉదయం వేసుకున్న సమయం దగ్గర్నుంచి తిరిగి ఇంటికి చేరుకోవడం వరకు లెక్కేసుకోవాలి. పనివేళలు 8గంటలు వేసుకున్నా, ఇంటినుంచి బయల్దేరడం, తిరిగి చేరుకోవడానికి ఇంకో రెండు గంటలు. 10 గంటల వరకూ ఉండొచ్చు అని చెప్పినా... ఎనిమిది గంటలు దాటితే మాత్రం మేకప్ తొలగిస్తే మేలు. అంతకు మించితే చర్మ సమస్యలు మొదలవుతాయి. ఇదికూడా నాణ్యమైన ఉత్పత్తులు వాడే వారికే వర్తిస్తుంది. వేసుకునేప్పుడు ఎంత జాగ్రత్తగా వేసు కుంటారో... తొలగించెప్పుడూ అంతే శ్రద్ధ పెట్టాలి. లేదంటే ఉత్పత్తుల తాలూకూ అవశేషాలు చర్మరంధ్రాల్లో మిగిలిపోయి దద్దుర్లు, చర్మం పొడిబారడం, వృద్ధాప్య ఛాయలకు దారితీయడం వంటి అనేక సమస్యలకు కారణమవుతుంది. నిర్ణీత సమయంలోనే కాదు.. సరిగా తొలగించడం పైనా దృష్టి పెట్టాలి. ఇతర ఆల్కహాల్ లేని నాణ్యమైన మేకప్ రిమూవర్ని వాడండి. మేకప్కి ముందూ తొలగించాకా... మాయిశ్చరైజర్ తప్పక రాయాలి. అలాగే నాన్ కమడోజెనిక్ ప్రొడక్ట్స్ ఎంచుకుంటే చర్మంలో సహజనూనెలు తొలగకుండా ఉంటాయి. □

## చెలి చిట్కా

★ అదృష్టవంతుడిని చెరిపేవారు లేరు. భ్రష్టుణ్ణి బాగుపరిచే వారు లేరు.

★ సూపర్‌ఫాస్ట్ రైలు అయినా సిగ్నల్‌కు లోకువే.

★ పిండికొద్దీ రొట్టె డబ్బుకొద్దీ బెర్త్. □

# డబ్బా కడిగారా?



తినుబండారాలు ఆర్డర్ చేసుకోవడం ఇప్పుడెంత సహజమో కదా! వండటానికి సమయం లేకో... పిల్లలు అడిగారనో... బయట తినాలనిపించో చాలాసార్లు తెప్పించుకుంటూనే ఉంటాం. ఆడపాదడపా అలా చేయడం పర్లేదు కానీ, ఇంతకీ ఆహారం వచ్చిన ఆ డబ్బాలను ఏం చేస్తున్నారు? ఏం చేస్తాం... ఒక్కసారి ఉపయోగించి పడేసేవి కదా! పడేస్తున్నా' మంటారా? అది మంచిదే కానీ ఇంతకీ వాటిని కడిగారా? పడేసేవాటిని ప్రత్యేకంగా కడగడమెందుకు అన్న సందేహమా! దాదాపుగా ఇప్పుడు ఈ యూజ్ అండ్ త్రో రకాలను రీసైకిల్ చేసేలానే తెస్తున్నారు. అయితే మనం ఆ డబ్బాల్లో మిగిల్చిన చట్నీ, కూరలు, వాటికి అంటిన నూనెలు కుళ్లి వాసన రావడమే కాదు... రీసైక్లింగ్‌కి పనికిరావట. అంటే తిరిగి ఉపయోగించగలిగిన వాటినీ వృథా చేస్తున్నట్టేగా! ఇదంతా భూమ్మీద పేరుకుపోయి పర్యావరణానికి హాని, ఇదంతా జరగొద్దంటే... ఈసారి నుంచి ఆ డబ్బాని కాస్త ఓపిక చేసుకుని కడగండి. తరువాతే చెత్తబుట్టలో పడేయండి. పర్యావరణానికి కారణం... మనకి మనం మేలు చేసుకున్న వాళ్లమవుతాం... సరేనా. □

# చికెన్‌తో కొత్త రుచులు.

ఇంట్లో చికెన్ ఉంటే.. దాంతో పులుసు పెట్టాలా లేదా వేపుడు చేయాలా అని ఆలోచిస్తాం లేదా గబగబా బిర్యానీ వండేస్తాం. కానీ చికెన్‌తో అవే కాదు మరికొన్ని రుచులూ చేసుకోవచ్చు.

## అచారీ చికెన్



**కావలసినవి :** చికెన్ : అరకేజీ, ఎండుమిర్చి: నాలుగు, ధనియాలు: రెండు టేబుల్‌స్పూన్లు, ఆవాలు: పావు టేబుల్‌స్పూను, జీలకర్ర : టేబుల్‌స్పూను, మెంతులు: పావు చెంచా, సోంపు : ఒకటిన్నర చెంచా, ఉల్లిముక్కలు-కప్పు, టొమాటో ముక్కలు: ముప్పావుకప్పు, నూనె : రెండు టేబుల్‌స్పూన్లు, అల్లంవెల్లుల్లి: టేబుల్‌స్పూను, పసుపు: పావుచెంచా, కారం: ఒకటిన్నర చెంచా, చక్కెర: ఒకటిన్నర చెంచా, పెరుగు: అరకప్పు, ఆవకాయ గుజ్జు: టేబుల్‌స్పూను, కొత్తిమీర తరుగు: పావుకప్పు, అల్లం తరుగు-చెంచా.

**తయారీ విధానం :** ఎండుమిర్చి ధనియాలు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, సోంపు నూనె లేకుండా వేయించి తీసుకోవాలి. చల్లారాక మిక్సీలో పొడి చేసుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి నూనె వేసి, వేడయ్యాక ఉల్లిముక్కలు అల్లంవెల్లుల్లి ముద్ద, ముందుగా చేసుకున్న పొడి వేయాలి. రెండు నిమిషాలయ్యాక టొమాటో గుజ్జు, కారం, పసుపు, తగినంత ఉప్పు, చక్కెర వేసి బాగా కలిపాలి. అన్నీ వేగాక గిలకొట్టిన పెరుగు, దాని తరువాత చికెన్ ముక్కలు, అరకప్పు వేణ్ణీళ్లు పోయాలి. చికెన్ పూర్తిగా ఉడికాక ఆవకాయ గుజున, కొత్తిమీర తరుగు అలనం తరుగు వేసి బాగా కలిపి దింపేయాలి.

## చెట్టినాడ్ పెప్పర్ చికెన్..



**కావలసినవి :** చికెన్: అరకేజీ, జీలకర్ర: చెంచా, ధనియాలు: రెండు చెంచాలు, ఎండుమిర్చి: అయిదు, మిరియాలు: మూడుచెంచాలు, దాల్చినచెక్క: చిన్న ముక్క, యాలకులు: నాలుగు, సోంపు: చెంచా, ఎండుకొబ్బరిపొడి:పావుకప్పు. అల్లం: చిన్నముక్క, వెల్లుల్లి రెబ్బలు: పది, నూనె: అరకప్పు, బిర్యానీ ఆకులు: రెండు, ఆవాలు: చెంచా, ఉల్లిపాయ ముక్కలు : రెండు కప్పులు, పచ్చిమిర్చి తరుగు : చెంచాకరివేపాకు రెబ్బలు : రెండు, టొమాటోగుజ్జు: ఒకటిన్నర కప్పు, ఉప్పు : తగినంత, కారం: రెండు చెంచాలు, పసుపు: చెంచా, చింతపండుగుజ్జు: రెండు చెంచాలు, కొత్తిమీర తరుగు : రెండు చెంచాలు.

**తయారీ విధానం :** జీలకర్ర, ధనియాలు, ఎండుమిర్చి, మిరియాలు, దాల్చినచెక్క, యాలకులు, సోంపు, ఎండుకొబ్బరి, అల్లం, వెల్లుల్లి రెబ్బలు వేయించి, చల్లారాక అన్నీ మిక్సీలో గ్రైండ్ చేయాలి. అదే బాణలిలో బిర్యానీ ఆకులు, ఆవాలు వేసి వేగాక ఉల్లిముక్కలు, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు వేసి వేయించాలి. చికెన్ ముక్కలు వేసి కాసేపు వేయించి రుబ్బిన మసాలా టొమాటో గుజ్జు, ఉడికించి దించేముందు కొత్తిమీర చల్లాలి.

## చికెన్ రోస్ట్



**కావలసినవి :** చికెన్: కెజి, పసుపు-పావుచెంచ్చా, కారం: పావు చెంచా, ధనియాలపొడి: పావుచెంచా, వెల్లుల్లి ఎంబ్బలు అయిదు, పచ్చిమర్చి : అయిదు, ఉప్పు: తగినంత, ఉల్లిపాయలు: మూడు, టొమాటో : ఒకటి (పేస్టులా చేసుకోవాలి) కరివేపాకు రెబ్బలు : మూడు, గరంమసాలా: పావుచెంచా, మిరియాలపొడి పావుచెంచా, నిమ్మకాయ: ఒకటి, నూనె : వేయించేందుకు సరిపడా.

**తయారీ విధానం :** చికెన్ కడిగి చిన్న ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. తగినంత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రానినన చికెన్ ముక్కలపైన వేసి బాగా కలపాలి. గంటతరువాత స్టౌమీద బాణలి పెట్టి టేబుల్ స్పూను నూనె వేసి ఉల్లిపాయ ముక్కలు వేయించుకుని తీసుకోవాలి. అదే బాణలిలో కప్పు నూనె వేసి చికెన్ ముక్కల్ని వేయించి తీసుకోవాలి. మో బాణలిఓ రెండు టేబుల్‌స్పూన్ నూనె వేసి మిగిలిన పచ్చిమిర్చి, కరివేపాకు వేయించాలి. నిమిషం తరువాత టొమాటో గుజ్జువేసి, ముందుగా వేయించుకున్న చికెన్ ముక్కల్ని వేయాలి. చికెన్ ముక్కలకు టొమాటో గుజ్జు పట్టాక ఉల్లిపాయ ముక్కలు గరంమసాలా, మిరియాలపొడి మిలిగిన నిమ్మరసం చేసి బాగా కలిపి రెండు నిమిషాలయ్యాక దింపేయాలి.

## చిల్లీ చైనీస్ చికెన్



**కావలసినవి :** చికెన్: అరకేజీ, మొక్కజొన్నపిండి: రెండు టేబుల్‌స్పూన్లు, సోయాసాస్ : నాలుగు టేబుల్‌స్పూన్లు, గుడ్డు : ఒకటి, ఉల్లిపాయలు, రెండు, నూనె : కప్పు, ఎండుమిర్చి:ఆరు, వెల్లుల్లి తరుగు: రెండు టేబుల్‌స్పూన్లు, అల్లం తరుగు: చెంచా, టొమాటో కెచప్: రెండు టేబుల్‌స్పూన్లు, క్యాప్సికం : రెండు, ఉప్పు: తగినంత.

**తయారీవిధానం :** చికెన్‌ని చినన ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఓ గిన్నెలో చికెన్ ముక్కలు, మొక్కజొన్నపిండి, సోయాసాస్, గుడ్డు సొన వేసి అనినంటినీకలిపి పెట్టుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి రెండు టేబుల్‌స్పూన్ల నూనె వేసి ఎండుమిర్చి ఉల్లిపాయ ముక్కలు అల్లం-వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి. అవి వేగాక టొమాటో కెచప్. తగినత ఉప్పు వేసి ఓసారి కలిపి దింపేయాలి. మరోబాణలిని పొయ్యిమీద పెట్టి మిగిలిన నూనె వేసి చికెన్ ముక్కల్ని వేయించి టొమాటోసాస్‌లో వేయాఇ. తరువాత అన్నింటినీ కలిపి స్టౌమీద పెట్టి క్యాప్సికం ముక్కలు, కప్పు వేసి నీళ్లుపోసి స్టౌని సిమ్‌లో పెట్టాలి. మిశ్రమం కాస్త చిక్కబడ్డాక దింపేయాలి. □

# దేవుడు నమ్మదగిన వాడు..



'కొత్త సంవత్సరం' వచ్చేసింది. అంతేకాదు.. అప్పుడే మూడో వారంలోకీ వచ్చేశాం. కాలం వేగంగా పరుగులు తీస్తున్నది. ఎంత వేగంగా అంటే..మనం కాలంతోపాటు పరుగులు తీయలేనంతగా వేగంగా..సరే విశ్వాసులుగా చాలామంది కొత్తసంత్సరంలో నూతన వాగ్దానాలు తీసుకుని వుంటారు. 'దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి గనకు మనద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయనవలన నిశ్చయములై యున్నవి' (1 కొరింథీ 1:20). వాగ్దానం అంటే దేవుడు మనకు ఇస్తున్న అభయం. భవిష్యత్తులో మనకు ఏమీ సంభవించనైయున్నాయో మనకు తెలియదు. అంతేకాదు మనం ఎన్నో కష్టాలు అనుభవిస్తూ, సంవత్సరం చివరి రోజున అంటే డిసెంబరు 31వ తేదీ రాత్రి చర్చిలో గడిపేందుకు వస్తాం. ఏడాదంతా జరిగిన నష్టాలు, ఇబ్బందులు, బాధలు అన్నింటిని మర్చిపోయి.. కొత్తసంవత్సరంలోనైనా మేలు జరుగుతుందనే ఆశతో, భావనతో దేవుడి వాగ్దానాలను తీసుకుంటాం. ఆ నమ్మకంతోనే రాత్రంతా నిద్ర మేలుకుని, దేవుడిని ఆలయంలో గడుపుతాం. మనం ఆశించినట్లుగానే దేవుడు మనకు వాగ్దానం ఇస్తాడు. అయితే ఆ వాగ్దానాలను మనం విశ్వసించాలి. మనం వాగ్దానం తీసుకునే ముందు ఉన్న ఉత్సాహం, తీసుకున్న తర్వాత ఉండదు. ఒకవేళ వాగ్దానం తీసుకున్నా, సంవత్సరం అంతా ఆ వాగ్దానాన్ని దేవుడి సన్నిధిలో ప్రార్థనలో వేడుకునేవారు కొందరే. ఏ వాగ్దానం అయినా ప్రార్థనా పూర్వకంగా తీసుకుని, దాన్ని నమ్మాలి. దేవుడు తప్పకుండా ఆ వాగ్దానం నెరవేరుస్తాడని విశ్వసించాలి. దాని గురించి వేడుకోవాలి. అసలు వాగ్దానం దేవుడు ఎందుకు ఇస్తాడు? మన భవిష్యత్తుపై ఒక ఆశను చిగుర్చేందుకు ఇస్తాడు. ఒకవేళ అనారోగ్యంతో బాధపడుతుంటే, ఆరోగ్యాన్ని ఇస్తాను, లేదా స్వస్థపరుస్తాను అనే వాగ్దానం ఇవ్వవచ్చు. లేదా ముందుగానే మనకు ఏ జబ్బులు లేకపోయినా, ఒక హెచ్చరికగా ఇస్తాడు. అంటే భవిష్యత్తులో మనకు ఏవైనా జబ్బులు వస్తే, వాటిని స్వస్థపరుస్తాను అనే వాగ్దానం దేవుడు ఇస్తాడు. అంటే మనం భయపడనక్కర్లేదు. దేవుడు నమ్మదగిన వాడు కాబట్టి, ఆ వాగ్దానాన్ని పరిపూర్ణంగా నమ్మాలి. దేవుడిని విశ్వసించినప్పుడు మాత్రమే మనకు భవిష్యత్తుపై చింతన, భయం వుండదు. కాబట్టి ఏ వాగ్దానం వచ్చినా, అది దేవుడి నుంచి వచ్చినదని గుర్తించి, నమ్మి, విశ్వాసంలో ముందుకు సాగిపోదాం. దేవుడు అట్టి కృపను మనకు అనుగ్రహించునుగాక..

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# కుంగుబాటువల్లే అధిక నొప్పి !



పీరియడ్స్ సమయంలో భరించలేని నొప్పికి డిప్రెసనే కారణం అంటోంది ఓ రాజు అధ్యయనం. రుతుక్రమ సమయంలో నొప్పి, కుంగుబాటు... ప్రపంచవ్యాప్తంగా మహిళలపైన తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

కానీ వాటి మధ్య సంబంధం ఏంటో అర్థం కాకుండా ఉండేది. ఆ విషయాన్ని తెలుసుకునేందుకు యూకే, చైనాకు చెందిన శాస్త్రవేత్తల బృందం ప్రయత్నించింది. డిప్రెషన్కు కారణమయ్యే కొన్ని రకాల జన్యువులే రుతుక్రమంలో నొప్పికి కారణమవుతున్నాయా అనే కోణంలో పరిశోధన చేపట్టింది. అందుకోసం ఐరోపా, తూర్పు ఆసియాకు చెందిన ఆరు లక్షల మంది నుంచి జన్యు డేటా సేకరించారు. తర్వాత బయోఇన్ఫర్మేటిక్స్ సాయంతో డిప్రెషన్, రుతుక్రమ నొప్పికి దారితీసే నాడీకణ వ్యవస్థల్ని అన్వేషించారు. ఈ అధ్యయనంలో డిప్రెషన్కి కారణ మవు తున్న జన్యువుల్లో కొన్ని పీరియడ్స్ సమయంలో నొప్పినీ కలిగిస్తున్నట్లు గుర్తించారు. భావోద్వేగాల్లో మార్పు వచ్చినప్పుడు పొత్తుకడుపులో నొప్పి 50 శాతం పెరుగుతున్నట్లు చెబుతున్నారు. నిద్రలేమితో బాధపడే వారిలో వీటిమధ్య సంబంధం ఇంకాస్త ఎక్కువనీ తెలిపారు. తద్వారా మానసిక ఆరోగ్యం, రుతుక్రమ సమయంలో నొప్పి మధ్య సంబంధం ఉన్నట్టు తేల్చారు. □

# ఛాంపియన్స్ ట్రోఫీ, వన్డేలకు
# భారత్ జట్టు ఖరారు



## సిరాజ్, శాంసన్ ఔట్
## శుభ్‌మన్‌కు వైస్ కెప్టెన్

**న్యూఢిల్లీ:** వచ్చే నెలలో జరిగే ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025తో పాటు, త్వరలో ఇంగ్లండ్‌తో జరగనున్న మూడు వన్డేలకు భారత్ జట్టు ఖరారైంది. 15 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో కెప్టెన్‌గా రోహిత్ శర్మ నేతృత్వం వహించనున్నాడు. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) తమ జట్టును ప్రకటించింది. ఈ మెగా టోర్నీలో భాగమయ్యే ఆటగాళ్ల పేర్లను శనివారం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ జట్టు వివరాలను మీడియాకు తెలిపాడు. వన్డేలకు శుభమన్ గిల్ వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఈ 15 మంది బృందంలో మహ్మద్ సిరాజ్, సంజూ శాంసన్‌లకు చోటు దక్క లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లో స్థానం కల్పించిన బుమ్రా, ఇంగ్లండ్‌తో జరిగే వన్డేలకు మాత్రం ఆడటం లేదు. ఫిబ్రవరిలో అతని ఫిట్‌నెస్‌ను అంచనా వేయనున్నారు. ఒక వేళ బుమ్రా ఫిట్ అయితే ఆ టోర్నీలో అతడు ఆడతాడు. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్ కోసం బుమ్రా స్థానంలో హర్షిత్ రాణాకు చోటు కల్పించారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో పాల్గొనబోయే భారత జట్టులో రోహిత్ శర్మ (కెప్టెన్), శుబ్మన్ గిల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా (ఫిట్నెస్ ఆధారంగా) మహ్మద్ షమీ, అర్ష్దీప్ సింగ్ ఉన్నారు. కాగా ఫిబ్రవ్రబరి 19 నుంచి పాకిస్తాన్ వేదికగా చాంపియన్స్ ట్రో ఫీ ఆరంభం కానుంది. అయితే, భద్రతా ద్ర కారణాల దృష్ట్యా టీమిండియా అక్కడికి వెళ్లకుండా తటస్థ వేదికైన దుబాయ్‌లో తమ మ్యాచ్‌లను ఆడుతుంది. ఇక ఆతిథ్య జట్టు హోదాలో పాకిస్తాన్ ఈ ఐసిసి ఈవెంటుకు నేరుగా అర్హత సాధించగా, భారత్‌తో జరిగిన వన్డే ప్రపంచ కప్-2023లో అదరగొట్టిన ఏడు జట్లు తమ ప్రదర్శన ఆధారంగా చోటు దక్కించుకున్నాయి. వరల్డ్ కప్ ఛాంపియన్ ఆస్ట్రేలియా, రన్నరప్ టీమిండియాలతో పాటు, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ్ ఈ మెగా టోర్నీకి క్వాలిఫై అయ్యాయి. వన్డే ఫార్మాట్లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ 8 జట్లను 2 గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎ లో భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా, గ్రూప్‌బి లో ఆస్ట్రేలియా, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ ఉన్నాయి. ఈ టోర్నమెంట్లో భారత్ తమ తొలి మ్యాచ్ బంగ్లాదేశ్‌తో తలపడనుంది. దుబాయ్ వేదికగా ఫిబ్రవరి 20న ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇక చిరకాల ప్రత్యర్థులైన టీమిండియా, పాకిస్థాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరుగనుంది. కాగా చాంపియన్స్ ట్రో ఫీ కంటే ముందు టీమిండియా స్వదేశంలో ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడనుంది. ఈ నెల 22 నుంచి ఇరు జట్ల మధ్య తొలి టీ20తో మెగా సమరం మొదలు కానుంది.





### ఖో ఖో ప్రపంచ కప్‌లో..
## సెమీస్‌లో భారత్ జట్లు
### దూసుకెళుతున్న మహిళ, పురుష టీమ్‌లు

**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న తొలి ఖో ఖో ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత మహిళల, పురుషుల జట్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రెండు జట్లు సెమీఫైనల్‌కు దూసుకెళ్లాయి. దేశీయ క్రీడలో దుమ్మురేపుతున్న భారత్ జట్లు క్వార్టర్స్‌లో అదే ఆధిపత్యం కనబర్చాయి. ఖో ఖో ప్రపంచ కప్ టోర్నీలో జరుగుతున్న ఆటల్లో భాగంగా జరిగిన మహిళల క్వార్టర్ ఫైనల్లో భారత్ జట్టు 109-16 పాయింట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను మట్టి కరిపించింది. వరుసగా ఐదో మ్యాచ్‌లో 100 పాయింట్లకు పైగా స్కోరు చేసిన భారత్ అమ్మాయిలు ఆట ఆరంభం నుంచే చెలరేగిపోయారు. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా వరుస పాయింట్లతో ఉక్కిరి బిక్కిరి చేశారు. కెప్టెన్ ప్రియాంక ఇంగ్లె, నస్రిన్ షేక్, ప్రియాంక, రేష్మ రాథోడ్‌లు తమ సత్తా చాటారు. ఇతర క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఉగాండా 71-26 పాయింట్ల తేడాతో న్యూజిలాండ్‌పై, దక్షిణాఫ్రికా 51-46 పాయింట్ల తేడాతో కెన్యాపై, నేపాల్ 103-8 పాయింట్ల తేడాతో ఇరాన్‌పై గెలిచి సెమీస్‌లోకి అడుగుపెట్టాయి. ఇక పురుషుల క్వార్టర్ ఫైనల్లో భారత్ 100-40 పాయింట్ల తేడాతో శ్రీలంకను చిత్తుచేసింది. రామ్‌జీ కశ్యప్, ప్రతీక్, ఆదిత్య విజృంభించ డంతో తొలి రౌండ్లోనే 58 పాయింట్లు సాధించిన భారత్ చివరి వరకు అదేజోరు కొనసాగించింది. రెండో రౌండ్‌లో తీవ్రంగా పోరాడిన శ్రీలంక ఓటమి అంతరాన్ని తగ్గించగలిగింది. ఇతర మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా 58-38తో ఇంగ్లండ్‌పైన, నేపాల్ 67-18తో కెన్యాపై గెలిచి సెమీస్‌కు చేరుకున్నాయి.

### వరల్డ్ టూర్ బ్యాడ్మింటన్ టోర్నీలో..
## ఇంటిదారి పట్టిన సింధు, కిరణ్
### సెమీస్‌కు సాత్విక్, చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ సింగిల్స్ విభాగాల్లో భారత ఆశలు మోస్తున్న పివి సింధు, కిరణ్ జార్జి పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్‌లో పివి సింధు నిష్క్రమించగా, పురుషుల డబుల్స్‌లో రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ ఇండియా ఓపెన్ బీడబ్ల్యూఎఫ్ సూపర్ 750 ఈవెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకుని త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించింది. పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్‌చిరాగ్ ద్వయం తమజోరును కొనసాగిస్తూ సెమీస్‌కు దూసుకెళ్లగా సింధు, జార్జి ఓటములు పాలై నిరాశపరిచారు. ఏకంగా 21 మందితో ఈ టోర్నీ బరిలోకి దిగిన భారత్ తరఫున ఇక మిగిలింది సాత్విక్ జోడీనే కావడం గమనార్హం. ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్స్ పోరులో సాత్విక్, చిరాగ్ ద్వయం 21-10, 21-17తో జిన్ యంగ్‌కంగ్ మిన్ హ్యూక్ (దక్షిణ కొరియా) జంటను చిత్తుచేసింది. ఇక సింధు 9-21, 21-19, 17-21తో జార్జియానా మరిస్క (ఇండోనేషియా) చేతిలో పోరాడిఓడింది. పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జి 13-21, 19-21తో వెంగ్ హాంగ్ యంగ్ (చైనా)కు తలవంచాడు. సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి గత ఏడాది కొరియాకు చెందిన యోంగ్ జిన్ మరియు కాంగ్ మిన్ హ్యూక్‌లపై సమగ్ర 21-10, 21-17 తేడాతో విజయం సాధించి, రన్నరప్‌గా నిలిచారు. తదుపరి ఏడో సీడ్‌లు తమ వరుసగా రెండో ఫైనల్‌లో స్థానం కోసం ఇండోనేషియాకు చెందిన స్లైఫీ గో మరియు నూర్ ఇజ్జుద్దీన్‌లతో తలపడతారు.

### ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్‌లో..
## బాలాజీ జోడీ ఓటమి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్‌లో ఎన్ శ్రీరాం బాలాజీ, మిగుల్ ఏంజెల్ రియాస్ వరేలా జోడి.. రెండో రౌండ్‌లో ఓడిపోయింది. భారత ఆటగాడు బాలాజీ, మెక్సికో ప్లేయర్ వరేలా.. ఇద్దరూ గట్టి పోటీ ఇచ్చినా.. 67 (7), 64, 36 స్కోరుతో పోర్చుగీస్ జోడి నునో బోర్జెస్, ఫ్రాన్సిస్కో కాబ్రల్ చేతిలో పరాజయం చవిచూశారు. సుమారు రెండు గంటల 9 నిమిషాల పాటు మ్యాచ్ రసవత్తరంగా సాగింది. తొలి సెట్ 56 నిమిషాలపాటు హోరాహోరీగా సాగింది. ట్రైబేకర్‌లో బోర్జెస్, కాబ్రల్ జోడి వత్తిడిలో పైచేయిసాధించింది. ఆ తర్వాత రెండో సెట్‌లో ఇండో మెక్సిన్ జోడి తీవ్రంగా పోరాడింది. కీలకమై మూడవ సెట్‌లో బోర్జెస్‌కాబ్రల్ జోడి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. అంతకు ముందు జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత ఆటగాడు ఎన్ శ్రీరామ్ బాలాజీ మరియు అతని మెక్సికన్ భాగస్వామి మిగ్యుల్ ఏంజెల్ రెయెస్‌వరేలా రాబిన్ హాస్ మరియు అలెగ్జాండర్ నెడోవిసోవ్‌లపై వరుస సెట్లలో విజయం సాధించి రెండో రౌండ్‌లోకి ప్రవేశించారు. బాలాజీ మరియు రెయెస్ వరేలా తమ ప్రత్యర్థుల 16తో పోలిస్తే 23 మంది విజేతలను అధిగమించి అత్యుత్తమ నిలకడ ప్రదర్శించారు.

## దేశవాళీ క్రికెట్‌కై స్టార్ ఆటగాళ్ల క్యూ



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ పేలవ ప్రదర్శన చేసిన విషయం తెలిసిందే. తొలి మ్యాచ్‌లో గెలిచినప్పటికీ ఆ తర్వాత వరుసగా మ్యాచ్‌లు ఓడిపోయి సిరీస్‌ను 31తో కోల్పోయింది. దీంతో ఈ సిరీస్ తర్వాత భారత జట్టును ప్రక్షాళన చేస్తారనే వార్తలువచ్చాయి. ఇందులో భాగంగా ఇటీవల కాలంలో భారత జట్టు టెస్టుల్లో పేలవ ప్రదర్శన చేస్తున్న నేపథ్యంలో బిసిసిఐ కీలక నిర్ణయం తీసుకుంది. సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజాలకు ఉద్వాసన తప్పదని ప్రచారం జరిగింది. అయితే ఈ సిరీస్‌పై బిసిసిఐ సమీక్ష సమావేశం నిర్వహించింది.

ఇందులో ఆటగాళ్లపై చర్యలు తీసుకోనప్పటికీ డొమెస్టిక్ క్రికెట్‌లో ఆడాలని సూచించింది. జాతీయ జట్టు ఎంపికకు పరిగణలోకి తీసుకోవాలంటే ఇకపై ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్‌లో తప్పనిసరిగా ఆడాలి. ఆటగాళ్లు బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్ట్ పొందాలంటే కూడా దేశవాళీ క్రికెట్‌లో తప్పనిసరిగా ఆడాలి. కాగా ప్రపంచ కప్ 2024 తర్వాత విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు ఆ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశారు. ఇక త్వరలో ఇంగ్లాండ్‌తో జరగనున్న టి20 సిరీస్‌కు రిషభ్ పంత్‌ను ఎంపిక చేయలేదు. అతడికి విశ్రాంతి ఇచ్చారు. దీంతో ఈ ముగ్గురు రంజీ ట్రోఫీలో ఆడాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.


# వాణిజ్యం

## ప్రపంచంలో తొలి 'సిఎన్‌జి' స్కూటర్

**ముంబై, జనవరి 19:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్ ప్రపంచంలోనే తొలి సిఎన్‌జి స్కూటర్‌ను తీసుకురానుంది. దీని కోసం సన్నాహాలు మొదలు పెట్టింది. భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో టీవీఎస్ తన ఫస్ట్ సిఎన్‌జి స్కూటర్‌ను ఆవి ష్కరించింది. జుపిటర్ 125 సిఎన్‌జి పేరుతో దీన్ని పరిచయం చేసింది. సందర్శన సందర్భంగా స్కూటర్‌లోని కొన్ని ఫీచర్లను రివీల్ చేసింది. టీవీఎస్ జుపిటర్ 125 సిఎన్‌జిలో 124.8సీసీ, సింగిల్ సిలిండర్, ఎయిర్‌కూల్డ్ బై ఫ్యూయల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 7.2 హార్స్, ఉత్పత్తి చేస్తుంది. సీవీటీ ఆటోమేటెడ్ గేర్బాక్స్ ఈ స్కూటర్ను తీసుకురానుంది. టాప్‌స్పీడ్ గంటకు 80.5కి రెండు ఇంధన కిలోల సరఫరాతో ఈ స్కూటర్2 లీటర్ల పెట్రోల్ ట్యాంక్, 1.4ల సామర్థ్యం గల సీఎన్‌జీ సిలిండర్ ఉంటాయి. స్కూటర్ ముందు భాగంలో ఫ్యూయల్ ఫిల్లర్ క్యాప్ ఉంటుంది. ఇక సిఎన్‌జి నాజిల్ సీటు వద్ద ఉంటుంది. సిఎన్‌జి పెట్రోల్ కంబైండ్ రేంజ్ 226 కిటకిట ఇస్తుందని టీవీఎస్ గుర్తిం చింది. ఇంటికి మాక్స్ బాడీతో జూపిటర్ 125 సిఎన్‌జిని తీసుకురానున్నారు. ఎస్‌ఈడీ హెడ్‌లైట్, మొబైల్ ఛార్జింగ్ పోర్ట్, ఆల్‌ఇన్‌వన్ లాక్, సైడ్ స్టాండ్ ఇండికేటర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఎకోథ్రస్ట్ ఫ్యూయల్ ఇంజెక్షన్, ఇంటెలిగో టెక్నాలజీతో వస్తోంది. టీవీఎస్ జూపిటర్‌తో పాటు ఇథనాల్లో నడిచే రైడర్ 125ను ఆవి ష్కరించింది.

## టెల్కోలకు రూ.లక్ష కోట్ల ఊరట!

**ముంబై, జనవరి 19:** టెలికాం కంపెనీలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ఏజీఆర్ (స్థూల సర్దుబాటు ఆదాయం) బకాయిల్లో పెద్ద మొత్తంలో మాఫీ చేయాలని చూస్తోంది. టెలికాం కంపెనీలకు దాదాపు రూ.లక్ష కోట్ల మేరఊరట లభించే అవకాశం ఉంది. గతంలో దక్కించుకున్న స్పెక్ట్రమ్‌కుగానూ బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించాలన్న నిబంధనను ఇటీవల తొల గించిన ప్రభుత్వం, మరోవిడత ఊరటకు సిద్ధమైనట్లు కథనాలు వెలువడ్డాయి. తాజా నిర్ణయంతో ముఖ్యంగా వొడాఫోన్ ఐడియా, ఎయిర్‌టెల్ వంటి సంస్థలకు మేలు చేకూర్చే అవకాశం ఉందని విశ్లేషకులు నిర్ధారించారు. ఏజీఆర్ విషయంలో ప్రభుత్వ నిర్వహణను సుప్రీంకోర్టు సమర్థిస్తూ తీర్పు వెలువరించడంతో ఆయా కంపెనీలపై దాదాపు రూ.1.47కోట్ల మేర భారం పడిపోయింది. ఇందులో దాదాపు 75 శాతం మేర వడ్డీ, పెనాల్టీ, పెనాల్టీ మీద వడ్డీని పొందుతున్నారు. వొడాఫోన్ ఐడియానే అత్యధికంగా చెల్లించాల్సి ఉండగా.. ఎయిర్‌టెల్, టాటా టెలీ సర్వీసెస్ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. 2025 మార్చి నాటికి వొడాఫోన్ ఐడియా బకాయిలు రూ.80వేల కోట్లకు, ఎయిర్‌టెల్ బకాయిలు రూ.42వేల కోట్లకు పెరిగే అవకాశం ఉందని టెలికాం వర్గాలు చెబుతున్నాయి. టెలికాం కంపెనీల ప్రతినిధులతో



టెలికాం విభాగం పలుమార్లు సమావేశమైంది. ఈసందర్భంగా ఆర్థికంగా తాము ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఆయా కంపెనీలు ప్రభుత్వం దృష్టికి తెచ్చాయి. ఈ నేపథ్యంలో వడ్డీపై 50శాతం, పెనాల్టీలు, పెనాల్టీలపై విధించిన వడ్డీని 100 శాతం మేర మాఫీకి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిపాయి. ఈ ప్రతిపాదన యధాతథంగా కార్యరూపం దాల్చితే దాదాపు రూ.లక్ష కోట్ల మేర టెలికాం కంపెనీలకు ఊరట లభించనుంది. ముఖ్యంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన వొడాఫోన్ ఐడియాకు భారీఊరట లభించనుంది. ఈ నిర్ణయం వల్ల ఆ కంపెనీ బకాయిలు దాదాపు రూ.52 వేల కోట్ల మేర తగ్గనున్నాయి. ఎయిర్‌టెల్‌కు రూ.38వేల కోట్లు, టాటా టెలీసర్వీసెస్‌కు రూ.14 వేలకోట్ల మేర ఊరట లభించనుంది.

## క్రిప్టోకు కలిసొచ్చే కాలం

**వాషింగ్టన్, జనవరి 19:** గత నెలలో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. అయితే జనవరి 20న అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ తరుణంలో అమెరికా క్రిప్టోకరెన్సీకి జాతీయ ప్రాధాన్య త ఇచ్చే ఆర్డర్‌ను జారీ చేయాలని యోచిస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. ఈ చర్య పాలసీ మార్పును సూచిస్తుందని అలాగే ప్రభుత్వ నిర్ణయాలను రూపొందించడంలో క్రిప్టో పరిశ్రమకు మరింత ప్రముఖ పాత్రను అందించాలని భావిస్తున్నారు. నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఆర్డర్ క్రిప్టోకరెన్సీకి జాతీయ హోదా సూచిస్తుంది, పరిశ్రమతో సహకరించడానికి ప్రభుత్వ ఏజెన్సీలను ప్రోత్సహిస్తుంది. దీనికితోడు క్రిప్టోకరెన్సీ సలహా మండలిని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. బిట్‌కాయిన్ 101,021.39 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాప్‌తో 2 లక్షల కోట్ల వద్ద ట్రేడవు తోంది. డోనాల్డ్ ట్రంప్ ఇనాగురాల్ కమిటీకి కాయిన్‌బేస్, రిపుల్ వంటి ప్రముఖ సంస్థల నుండి విరాళాలతో సహా క్రిప్టోకరెన్సీ పరిశ్రమ నుండి గొప్ప సపోర్ట్ అందుకున్నారు. అతని రెండవ పదవీకాలం ప్రారంభానికి కొద్ది రోజుల ముందు వైట్ హౌస్‌లో పరిశ్రమ అడ్మినిస్ట్రేషన్‌తో సంబం ధాలను జరుపుకుంటూ వాషింగ్టన్‌లో క్రిప్టో బాల్ ప్రారంభం చేసుకునేందుకు సిద్ధమైంది. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పరి పాలనలో ఎన్నో నియంత్రణ సవాళ్లను ఎదుర్కొన్న క్రిప్టో రంగానికి ఈ చొరవ భారీ మార్పును సూచిస్తుంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్‌తో సహా ఫెడరల్ ఏజెన్సీలు ఇటీవలి సంవత్సరాలలో క్రిప్టో కంపెనీలకు వ్యతిరేకంగా 100 కంటే పైగా అమలు చర్యలను ప్రారంభించాయి. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు డిజిటల్ ఆస్తులపై వాటి విధానాలను సమీక్షించాల్సిన ఆదేశాలు ఉండవచ్చు. క్రిప్టోకరెన్సీ సంస్థలకు సంబంధించిన వాజ్యం గురించి కూడా చర్చ జరుగుతోంది అని సంబంధిత వర్గాలు బ్లూమ్‌బెర్గ్‌కి తెలిపాయి. అయితే బినాన్స్ హోల్డింగ్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలను నిలిపివేయవచ్చు, ఈ చర్యను పరిశ్రమ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించింది. పరిశీలనలో ఉన్న మరో కీలక అంశం జాతీయ బిట్‌కాయిన్ స్టాక్‌పైల్‌ను సృష్టించడం అని నివేదిక పేర్కొంది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.